సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గురువారం | 31 జూలై 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 280
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ సప్తమి తె.3.53 వరకు, చిత్త రా.12.51 వరకు వర్జ్యం ఉ.7.19 నుంచి 9.04 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.53 నుంచి 10.45 వరకు తిరిగి మ.3.06 నుంచి 3.58 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై అనిశ్చితి
- ఆగస్టు 1 భారత్-అమెరికా ఒప్పందానికి డెడ్ లైన్
- అయినప్పటికీ సానుకూల ధోరణిలో భారత బెంచ్ మార్క్ సూచీలు

## భారత సైన్యం ఆపరేషన్ శివశక్తి



6లో

- నియంత్రణ రేఖ వెంబడి భద్రతాదళాలు-ఉగ్రవాదుల మధ్య భీకర కాల్పులు
- ఇద్దరు ఉగ్రవాదులు హతం
- ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం

# విరుచుకుపడ్డ రాకాసి అలలు

- రష్యాతో సహా పలు దేశాలపై విరుచుకుపడ్డ సునామి
- కామ్చాట్కా దీప్వకల్పంలో సంభవించిన భారీ భూకంపం
- పసిఫిక్ మహా సముద్ర తీరమంతా అలజడులు
- రష్యా, అమెరికా, జపాన్‌కు సునామీ హెచ్చరికలు
- హడలెత్తిరోడ్లపై జనం పరుగులు

రష్యాలోని కామ్చాట్కా దీప్వకల్పంలో సంభవించిన భారీ భూకంపం ప్రపంచ దేశాలను భయాందోళనకు గురి చేసింది రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 8.8గా నమోదై అత్యంత ప్రమాదకరమైన భూకంపం హడలెత్తించింది. కమ్చట్కా ద్వీపకల్పంలో 8.8 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం సంభవించింది. ఈ భూకంపం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8:25 గంటల సంయంలో సంభవించిందని జపాన్ వాతావరణ శాఖ తెలిపింది. అయితే ముందు 8.0 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు పేర్కొంది. కానీ 8.8 తీవ్రతో ఈ భూకంపం సంభవించినట్లు అని యూఎస్ జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) పేర్కొంది.

ఇక ఈ భూకంపం కేంద్రాన్ని జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో గుర్తించినట్లు పేర్కొంది. దీని కారణంగా రష్యా, జపాన్ తీర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సునామీ అలలు రావొచ్చని యూఎస్‌జీఎస్ వెల్లడించింది.



6లో

## వర్మ ప్రవర్తన నమ్మశక్యంగా లేదు
జస్టిస్ వర్మపై సుప్రీంకోర్టు అసహనం



6లో

## సామాజిక సేవ అంటే ఆర్థిక సాయమే కాదు

- సరైన మార్గదర్శనం ద్వారా కూడా మార్పు తేవొచ్చు
- సమాజంలో ఒంటరిగా అభివృద్ధి చెందలేం
- సమష్టిగా అడుగు ముందుకేస్తేనే సానుకూల ఫలితం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ..
# కీలక అంశాలపై చర్చ

- నేటి నుండి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర
- ఆగస్టు 4 వరకు కొనసాగే అవకాశం
- ఆగస్టు 5, 6, 7 తేదీలలో సీఎంతో సహా మంత్రుల ఢిల్లీ టూర్
- ఢిల్లీ టూర్ అనంతరం సైతం జిల్లాల్లో పాదయాత్ర

తెలంగాణ సీఎం రేవంతడ్డితో టీ కాంగ్రెస్ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంతడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు.



3లో

లిక్కర్ కేసులో
## రూ.11 కోట్లు సీజ్

- ఏపీ లిక్కర్ కేస్ హైదరాబాద్‌లో హైడ్రామా
- వైయస్సార్ ప్రభుత్వ హయాంలో లిక్కర్ కుంభకోణం
- తీగ లాగితే డొంక కదిలిన చందంగా బయటపడ్డ భారీ నగదు
- హైదరాబాద్ శివారులో పట్టుబడిన 11 కోట్లు
- ఏ4గా ఉన్న పురుషోత్తంను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బుధవారం ఉదయం హైదరాబాద్ శివారు ప్రాంతంలో పట్టుబడిన రూ. 11 కోట్లను సిట్ అధికారులు సీజ్ చేశారు. ఈ మేరకు విజయవాడ ఏసీబీ కోర్టు లో మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు బ్యాంకు, ట్రెజరీలో డిపాజిట్ చేస్తామని వెల్లడించారు.



7లో

వ్యవసాయంపై అవగాహన
## పెంచుకోండి

- ఎరువుల పంపిణీ ఎలా జరుగుతుందో తెలియని రామచంద్రరావు బీజేపీ అధ్యక్షుడు ఎలా అయ్యారు
- రావాల్సిందాని కన్నా తక్కువగా ఎరువులు రావడం వల్లే రాష్ట్రంలో ఇబ్బందులు
- మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్రలకు ఎరువుల సరఫరా ఎక్కడ నుండి వస్తుంది ఎవరు చేస్తారు అని అవగాహన కూడా లేకుండా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.



2లో

## అంతా ఇంతే!




గొర్రెల స్కామ్‌లో తోడేళ్లే ఎక్కువగా ఉన్నాయి సార్

## మోడీ జీ మాట్లాడరెందుకు



- ట్రంప్ వ్యాఖ్యలను ఖండించకపోవడంపై విపక్షాలు ఆగ్రహం
- లోక్‌సభలో మోడీ సమాధానంపై విపక్షాల విసుర్లు
- మోడీని ట్రంప్ పాములా చుట్టుకొన్నారన్న జైరాం రమేష్
- యుద్ధ విరమణపై ప్రధాని చాలా విషయాలను దాస్తున్నారన్నది స్పష్టం : జైరాం రమేష్

వివరాలు-6లో

జోగులాంబ టెంపుల్‌ను
## అభివృద్ధి చేయాలి

- రూ. 382.5 కోట్లతో ఆలయం సమూల అభివృద్ధి
- మంత్రి కొండా సురేఖ ఆదేశం
- జోగులాంబ మాస్టర్ ప్లాన్‌పై ఎండోమెంట్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం

అలంపూర్ జోగులాంబ టెంపుల్ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జోగులాంబ ఆలయ మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంటు ఉన్నతాధికారులతో మంత్రి సురేఖ, సమీక్షా సమావేశం నిర్వహించారు.



2లో

మానవ అక్రమ రవాణాను
## నిరోధించాలి



అందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలి : మంత్రి సీతక్క

మానవ అక్రమ రవాణాను నిరోధించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు.

వివరాలు-2లో

జాతీయస్థాయిలో బీసీ ఉద్యమాన్ని
## బలోపేతం చేయాలి



- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌లు దక్కే వరకు బీసీలు ఒక్కటిగా పోరాడాలి
- ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ జయప్రదం చేయండి
- మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం, కొండా సురేఖ, వాకాటి శ్రీహరిల వెల్లడి

వివరాలు-3లో

నింగిలోకి
## జీఎస్ఎల్‌వీ-ఎఫ్16



- షార్ నుంచి నైసార్ ప్రయోగం సక్సెస్

తిరుపతి జిల్లాలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్- షార్ నుంచి జీఎస్ఎల్‌వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. నాసా, ఇస్రో సింథటిక్ ఎపెర్చర్ రాడార్ ఉపగ్రహాన్ని ఇది మోసుకెళ్లింది. జీఎస్ఎల్‌వీ బయలుదేరిన 18.59 నిమిషాలకు 747 కిలోమీటర్ల ఎత్తులో 2,392 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం విడిపోనున్నట్లు ఇస్రో ఇదివరకు తెలిపింది.

వివరాలు-6లో



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టుకొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. దినోత్సవ వేడుకలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గౌరవం మరియు వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయంపై అవగాహన పెంచుకోండి

- ఎరువుల పంపిణీ ఎలా జరుగుతుందో తెలియని రామచంద్రరావు బీజేపీ అధ్యక్షుడు ఎలా అయ్యారు
- రాష్ట్రానికి తగినంత ఎరువులు ఇవ్వాలని సీఎం రేవంత్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞప్తి
- రావాల్సిందాని కన్నా తక్కువగా ఎరువులు రావడం వల్లే రాష్ట్రంలో ఇబ్బందులు
- మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రలకు ఎరువుల సరఫరా ఎక్కడ నుండి వస్తుంది ఎవరు చేస్తారు అని అవగాహన కూడా లేకుండా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఎరువులు రాష్ట్రాల్లో తయారు అయినప్పటికీ అవి రాష్ట్రాల అవసరాల మేరకు తగిన సరఫరా పూర్తిగా కేంద్రం పరిధిలో ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా ఎరువులు డిమాండ్ కి తగిన విధంగా సప్లై లేకపోవడం వల్లే రాష్ట్రంలో రైతులకు కొంత మేర ఎరువుల ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ కు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. ఇప్పటి వరకు 12.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని బీజేపీ అధ్యక్షుడు రామచంద్రావు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఇప్పటి వరకు తెలంగాణ కి వచ్చిన యూరియా వివరాలు చూసినట్లయితే .ఏప్రిల్ 2025 లో 1.70 ఎల్ ఎమ్ టీ యూ రియా సరఫరా ప్రణాళిక వేయగా 1.21 ఎల్ఎంటి మాత్రమే సరఫరా చేయబడింది (29%లోటు).మే 2025 లో 1.60 ఎల్ఎంటి యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 0.88 ఎల్ ఎం టి మాత్రమే సరఫరా చేయబడింది (45% లోటు).జూన్ 2025 లో 1.70 ఎల్ఎంటి యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 0.98 ఎల్ఎంటి మాత్రమే సరఫరా చేయండి (42 % లోటు) .జూలై 1.60 ఎల్ఎంటి యూరియా సరఫరా ప్రణాళిక వేయగా 1.28 ఎల్ఎంటి యూరియా సరఫరా మాత్రమే జరిగింది (20% లోటు)ఈ సంవత్సరంలో మొత్తం ఏప్రిల్ నుండి జూలై వరకు 6.60లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రణాళిక చేయబడగా 4.35 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేయబడింది ఇంకా 2.25 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది.నెలవారి సరఫరా లోటు పై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈనెల 8 వ తేదీన కేంద్ర రసాయన ఎరువుల శాఖ మంత్రి గారిని కలసి తెలంగాణ ఎరువుల సరఫరా లోటు పై విజ్ఞప్తి చేశారు. మా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రోజువారి యూరియా అమ్మకాలు సగటున 10 వేల - 13 వేల మెట్రిక్



టన్నుల వరకు ఉన్నాయి..ఇప్పటి వరకు తెలంగాణకు వచ్చిన యూరియా 4.35 లక్షల మెట్రిక్ టన్నులు అయితే బీజేపీ అధ్యక్షులు 12.02 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. రైతుల విషయంలో రాజకీయాలు మాని కేంద్ర ప్రభుత్వంతో కేంద్ర మంత్రులు ,రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సంప్రదింపులు జరిపి రైతగానికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.ప్రజా పాలన ప్రభుత్వంలో తెలంగాణ రైతాంగానికి ఇబ్బందులు లేకుండా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎరువుల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

### జోగులాంబ టెంపుల్‌ను

# సమగ్రంగా అభివృద్ధి చేయాలి

- రూ. 382.5 కోట్లతో ఆలయం సమూల అభివృద్ధి
- మంత్రి కొండా సురేఖ ఆదేశం
- జోగులాంబ మాస్టర్ ప్లాన్‌పై ఎండోమెంటు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అలంపూర్ జోగులాంబ టెంపుల్ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జోగులాంబ ఆలయ మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంటు ఉన్నతాధికారులతో మంత్రి సురేఖ, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎండోమెంటు డిపార్టుమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ వెంకటరావు, తెలంగాణ ధార్మిక్ అడ్వజర్ గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... జోగులాంబ ఆలయాల అభివృాఎద్ధి విషయంలో తమ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు వివరించారు. కృష్ణ - తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో జోగులాంబ శక్తి పీఠం ఉందని... ఈ టెంపుల్ ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో భక్తులు, సందర్శకులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలోనే వచ్చినా... ఆ మేరకు నిర్మాణ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టెంపుల్ను మూడు విడతల్లో అభివృద్ధి చేస్తున్నామని, మొత్తం రూ. 382.5 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నట్టు వివరించారు.

# బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల కౌంటర్..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కౌంటర్ ఇచ్చారు. పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలని ఎద్దేవా చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న రాజీనామ సవాళ్లు రాజకీయల కోసం కాకుండా ఎరువుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి వాడాలని హితవు పలికారు. తమ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ కోసం కేటాయించిన ఎరువులు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. కానీ రాష్ట్ర బీజేపీ నాయకులు మాత్రం అరిగిపోయిన గ్రామ ఫోన్ లాగా పదే.. పదే.. 2024-25 యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతుందని విమర్శించారు. కేంద్రం సప్లై చేసిన యూరియా రాష్ట్రంలో పక్కదారి పట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ కు తరలివెళ్లిందని నిరూపిస్తే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజీనామా చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరతకు సంబంధించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విమర్శలు పూర్తిగా అసత్యమని అన్నారు.





# మానవ అక్రమ రవాణాను నిరోధించాలి

## అందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలి : మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మానవ అక్రమ రవాణాను నిరోధించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు.

రెడ్ హిల్స్ లోని ఫ్యాప్సీ భవనంలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజ్వల ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క తెలంగాణ స్టేట్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ పంచాక్షరి, అడిషనల్ డీ.జి. మహేష్ భగవత్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు.

మానవ అక్రమ రవాణాను అడ్డుకుంటున్న ప్రజల ఫౌండేషన్ చైర్మన్ సునీత కృఎష్ణన్ కు అభినందనలు సునీత కృష్ణ న్ 32 వేల మంది అమ్మాయిలు మహిళలని వ్యభిచార కుపం నుంచి విముక్తి కల్పించారు.ఆమె బాటలో అమ్మాయిలు మహిళల కోసం పనిచేస్తున్న ఆరుగురు ప్రముఖులను ఈరోజు సన్మానించుకున్నాము.మానవ అక్రమ రవాణా వెనుక పెద్ద ముఠా ఉంటుంది.ఆ ముఠా గురించి మాట్లాడాలంటే సామాన్యులు భయపడతారు.

అలాంటిది ప్రాణాలకు తెగించి మానవ అక్రమ ముఠా పై పోరాటం చేస్తున్న ప్రజల అందరికీ స్ఫూర్తిదాయకం మహిళల శరీరాలతో వ్యాపారం చేసి దుర్మార్గులు సమాజంలో ఉన్నారు.వీళ్ళతో వ్యాపారం చేసి ఆస్తులు కూడ పెట్టే వారికి తల్లి అక్కా చెల్లెలు లేరా? ఇంట్లో మహిళలను పెట్టుకుని, ఇతర మహిళలతో వ్యాపారాలు చేయడం సిగ్గుచేటు మహిళా భద్రత కోసం మా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది.

మహిళల్లో ఉండే పేదరికం నిర్మూలించేందుకు ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టాం వేల కోట్ల మేర బ్యాంకులో నుంచి రుణ సదుపాయం కల్పించాము వారి వడ్డీలను కూడా బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లిస్తుంది.మహిళా సంఘ సభ్యురాళ్లకి 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా అమలు చేస్తున్నాం.

మహిళా స్వయం సహాయక సంఘం అంటే కేవలం ఆర్థిక స్వావలంబనే కాదు అది మహిళల్లో సామాజిక భద్రతను, మానసిక ధైర్యాన్ని కలిగిస్తోంది.మానవ అక్రమ రవాణాపై సమిష్టి పోరాటం చేయడం ద్వారా ఆ భూతాన్ని అంతం చేయవచ్చు.అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సులు నిర్వహిస్తాం శిక్ష తోపాటు శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళల పై నేరాలను అరికట్టవచ్చు అని మంత్రి సీతక్క తెలిపారు.

### ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ ఒకే వేతనం

ఫీల్డ్ అసిస్టెంట్ల మధ్య వ్యత్యాసం లేకుండా అందరికీ ఒకే వేతనం ఇవ్వాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.సచివాలయంలో మంత్రి సీతక్క తో ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫీల్డ్ అసిటెంట్ల మధ్య వ్యత్యాసం లేకుండా, అందరికి ఒకే జీతం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.ఫీల్డ్ అసిటెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.సర్క్యులర్ 4779 రద్దు, గతంలో తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి తీసుకునేలా సాధ్య సాధ్యాలను పరిశీలించాలని ఆదేశాలు ఇచ్చారు.జీతాల పెంపు, ఫిక్సడ్ టెన్యూర్ ఎంప్లాయిస్‌గా పరిగణించాలి వంటి అంశాలపై ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం తీసుకున్నారుఫీల్డ్ అసిస్టెంట్లు బదిలీలకు అనుమతి ఇచ్చారు.శాఖ పరిధిలోని అన్ని అంశాలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సీతక్కను సన్మానించిన ఫీల్డ్ అసిస్టెంట్లు పదేళ్లుగా పరిష్కారం గాని సమస్యలు సీతక్కతోనే పరిష్కారమైందంటూ కొనియాడిన ఫీల్డ్ అసిస్టెంట్లు.

# ఆగస్టు 4న మినిస్టర్ క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవం

- నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ
- రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది
- నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయండి
- నల్గొండకు వైఐఐఆర్ఎస్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు సంబంధిత అధికారులు,కన్సల్టెన్సీ తో మంత్రుల నివాస సముదాయంలోని తన క్యాంపు కార్యాలయంలో నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ, మినిస్టర్ క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 4న ఉదయం నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ ఉంటుందని,అదే రోజు ఇటీవల నూతనంగా నిర్మించిన మినిస్టర్ క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవం కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నమూనాలను మంత్రి పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. 22 ఎకరాల్లో 5,36,194 స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంలో సుమారు 200 కోట్ల అంచనాతో అధునాతన హంగులతో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేయనున్నామని మంత్రి వెల్లడించారు. అకాడమీ బిల్డింగ్స్,స్టాఫ్ బిల్డింగ్స్, ప్లే గ్రౌండ్, థియేటర్,విద్యార్థులకు స్కిల్ డెవల్మెంట్ లాంటి బ్లాకులు ప్రత్యేకంగా ఉండనున్నాయన్నారు. భూమి పూజ అయిన తర్వాత ఎక్కడ రాజీ పడకుండా..నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ 18నెలల నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ పేద విద్యార్థులకు కార్పోరేట్ కు దీటుగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను,వరల్డ్ క్లాస్ స్కిల్స్ ను అందించే రెడెన్షియల్ స్కూల్ అందుబాటులోకి వస్తే వారి జీవన శైలిలో గణనీయమైన మార్పు వస్తుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు



నాణ్యమైన విద్యను అందించే ఈ(వై ఐ ఐ ఆర్ ఎస్)రెసిడెన్షియల్ స్కూల్ వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రత్యేక చొరవతో మనసు పెట్టి పనిచేయాలని చెప్పారు. నల్గొండకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమీక్షలో ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్,కన్సల్టెన్సీ ప్రతినిధులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లులపై కేంద్రం నాన్చివేత ధోరణి



### మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతున్నదంటే ఆ ఘటన లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాలను సమన్వయం చేసుకుని ఏకాభిప్రాయంతో బీసీ బిల్లులను ఆమోదింపజేసిందన్నారు. బిల్లులు కేంద్రానికి పంపి నాలుగు నెలలు అవుతున్నా కేంద్రం మాత్రం నిర్ణయం తీసుకోలేక నాన్చివేత ధోరణి అవలంభిస్తోందని దుయ్యబట్టారు. ఇవాళ గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రంలో మద్దతు ఇచ్చిన బీజేపీ కేంద్రంలో మాత్రం అడ్డుకుంటోందని విమర్శించారు. చివరకు ప్రభుత్వం ఆర్డినెన్స్ పంపితే దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపడం రాష్ట్రంలో బీసీలను ఆందోళనకు గురి చేస్తోందన్నారు. కేంద్రం తన భాద్యత నెరవేర్చకుండా ద్వంద్వ నీతి అవలంభించడంతో బీజేపీ నిజ రూపం బయటపడిందన్నారు. రిజర్వేషన్లు మత ప్రాతిపదికన ఇవ్వడం లేదని వెనకబాటుతనంతోనే కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వం తెచ్చిన రిజర్వేషన్లలో కొత్త అంశాలేమి లేవన్నారు. అయినా వాస్తవాలను వక్రీకరించి కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారని దుయ్యబట్టారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ సభపై స్పందించిన ఆయన వాళ్ల పార్టీ వారిష్టం అన్నారు. ఇప్పటికైనా జ్ఞానోదయం అయినందుకు సంతోషం అన్నారు. బీఆర్ఎస్ కు బీసీ రిజర్వేషన్లపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ధర్నాలో పాల్గొనాలని పిలువునిచ్చారు.



# సామాజిక సేవ అంటే ఆర్థిక సాయమే కాదు

- సరైన మార్గదర్శనం ద్వారా కూడా మార్పు తేవొచ్చు
- సమాజంలో ఒంటరిగా అభివృద్ధి చెందలేం
- సమష్టిగా అడుగు ముందుకేస్తేనే సానుకూల ఫలితం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సామాజిక సేవ అంటే కేవలం ఆర్థిక సాయం చేయడమే కాదు. మన చుట్టూ ఉండే వారి అవసరాలను అర్థం చేసుకోవడం, వారికి మద్దతు ఇవ్వడం, సరైన మార్గదర్శనం చేయడం ద్వారా వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావడం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మానవ జీవితంలో సమాజమే కీలకమని, ఒంటరిగా కాకుండా సామూహికంగానే అభివృాఎద్ధి చెందగలమన్నారు. బుధవారం గౌలిదొడ్డిలోని బ్రాహ్మణ సదనం లో సెంటర్ ఫర్ బ్రాహ్మిణ్ ఎక్స్ లెన్స్(సీబీఈ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజానికి మనం ఎంత ఇస్తే, అది అంతకు రెట్టింపు తిరిగి ఇస్తుంది. అది ధనం రూపంలో కాకపోయినా, ఆత్మ సంతృాప్తి రూపంలో, ఆశీర్వాదాల రూపంలో తిరిగి వస్తుంది. ప్రజల మధ్యకు వెళ్లి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం నాకు ఎల్లప్పుడూ సంతృాప్తినిచ్చే అంశం అని చెప్పారు. ఒక్కరిగా మనమేం సాధించలేం. అదే సమష్టిగా అడుగు ముందుకేస్తే అసాధ్యం అంటూ ఏదీ ఉండదు. వర్తమానంలో సమాజం పట్ల మన బాధ్యతలు ఏమిటి, భవిష్యత్తుకు ఎలా మార్గదర్శనం చేయగలమో తెలుసుకొని ఆ దిశగా పని చేయాల్సిన అవసరం మనందరిపై ఉంది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విషయంలో కొందరూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ సంస్థ అభివృాఎద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రూ.25 కోట్లు కేటాయించాం. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇస్తాం. సీఎం రేవంత్ రెడ్డి నేతృాఎత్వంలో బ్రాహ్మణుల సంక్షేమానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృాఎషి చేస్తుందని స్పష్టం చేస్తున్నా అని వివరించారు. విద్యా, ఉపాధి రంగంలో బ్రాహ్మణ యువతను అత్యున్నత స్థాయికి చేరేలా మార్గ నిర్దేశం చేస్తున్న సీబీఈ సేవలు స్ఫూర్తిదాయకం. ఈ సంస్థ ద్వారా సమాజం కోసం తమ వంతుగా పాటు పడుతున్న రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతాధికారులు, ఇతర నిపుణుల కృాఎషి అనిర్వచనీయం. ఈ సంస్థ అభివృాఎద్ధికి ప్రభుత్వం తరవున అన్ని రకాలుగా అండగా ఉంటాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సహకారంతో ఈ సంస్థ ద్వారా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. సీబీఈ ద్వారా సివిల్స్ కోసం సిద్ధమవుతున్న అయిదు మంది అభ్యర్థుల బాధ్యతను స్వీకరించేందుకు ముందుకొచ్చిన ప్రణీత్ కన్ స్ట్రక్షన్స్ అధినేత నరేందర్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వాణీ దేవి, వురాణం సతీష్ కుమార్, వాలంటే టెక్నాలజీస్ సీఈవో, కో ఫౌండర్ విజయ్ వొద్దిరాజు, ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ ఎస్ రావు, వేణుగోపాల చారి, ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఐవైఆర్ కృాఎష్ణారావు, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో దీక్షకు సిద్ధం

- యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు (వై.హెచ్.పి.ఎస్) కుంట రవీందర్ యాదవ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును తక్షణమే తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టి పార్లమెంటు సమావేశాల్లో ఆమోదించాలని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు కుంట రవీందర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో బీజేపీ నేతలను ఎక్కడికిక్కడ అడ్డుకుంటామని అవసరం అయితే ఆమరణ దీక్ష కు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి జాతీయ ఉపాధ్యక్షులు ఎర్రం స్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శి నక్క రాములు యాదవ్, జాతీయ అధికార ప్రతినిధి కుమారస్వామి యాదవ్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృాఎషి చేస్తుందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలను అణగదొక్కారని, ఇప్పుడు ఎమ్మెల్సీ కవిత బీసీల మీద కపట ప్రేమ చూపిస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలపై ప్రేమ ఉన్నట్టు నటిస్తూ డ్రామాలు ఆడుతున్నాయని అన్నారు. తెలంగాణలో బీసీల అణిచివేతనే ప్రధానంగా బీజేపీ పార్టీ పనిచేస్తుందని చెప్పారు. 0.1 శాతం జనాభా ఉన్న అగ్రకుల వ్యక్తిని బీజేపీ రాష్ట్ర చీఫ్ పదవి ఇచ్చి బీసీలను అవమానించారని ఆరోపించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం జంతర్ మంతర్ దగ్గర చేపట్టబోయే ధర్నాలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలువునిచ్చారు. గతంలో సిఫార్సు చేసిన మండల్ కమిషన్ వెంటనే అమలుపరచాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు తెనుగు రాజు ముదిరాజ్, విలాస్ యాదవ్, అమర్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, మహిళల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృాఎద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలిసి బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటారు. అనంతరం నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణ లో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల కష్టాలు చూసిన ప్రభుత్వం వారికి భరోసా కల్పించే విధంగా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రతి రోజు పేదల ముఖంలో చిరునవ్వు ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు. ప్రతి ఇంటికి మహిళలు మహాలక్ష్మి లుగా ఎన్ని కష్టాలు వచ్చినా ఇండ్లను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో దివంగత నేత వైఎస్సార్ హయాంలో లక్ష మంది మహిళలను లక్షాధికారులు చేస్తామనీ మాట ఉండేదని, ప్రస్తుతం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోయిన ఆర్థిక సంవత్సరంలో సున్నా వడ్డీతో 25 వేల కోట్ల రూపాయలు 65 లక్షల మంది మహిళ సంఘాల మహిళలకు అందించామని అన్నారు. గడిచిన 4 నెలల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం సున్నా వడ్డీ క్రింద 855 కోట్లు మహిళా సంఘాలకు విడుదల చేశామని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో మహిళ శక్తి సంబరాలు నిర్వహిస్తూ సున్నా వడ్డీ సొమ్ము చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల్లో చేరే వయస్సును కనీస వయస్సు 15 సంవత్సరాలు గరిష్ట వయస్సు 65 సంవత్సరాలకు సవరించామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు, పెట్రోల్ బంక్, రైస్ మిల్ వంటి వ్యాపారాలలో అవకాశం కల్పిస్తున్నా మని, రైతులు పండించే ధాన్యం కొనుగోలు బాధ్యతలు కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించా మని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన పేదలందరికీ దశలవారీగా తప్పనిసరిగా అందించే బాధ్యత తనపై ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని, మన ఖమ్మం జిల్లాలో 19 వేల 690, పాలేరు నియోజకవర్గంలో 4 వేల 225 నూతనంగా పేదల కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో 62 వేల కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుతో బియ్యం మాత్రమే కాకుండా ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు అవుతాయని అన్నారు. రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే తహసిల్దార్ కార్యాలయం లేదా మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృాఎద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పథకాన్ని మహిళల పేరిట అమలు చేస్తుందని, నూతన రేషన్ కార్డులు,





ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు అందించడం ద్వారా పేద కుటుంబాలు బాగు పడుతున్నాయని అన్నారు. అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా పాలేరు నియోజకవర్గంలో అమలవుతున్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ట్రస్టు ద్వారా మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారని తెలిపారు. అనంతరం మంత్రివర్యులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెరువు మాదారం గ్రామంలో 88.5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మండ్రాజుపల్లి గ్రామంలో మండ్రాజుపల్లి నుండి కోరట్లగూడెం వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పరంజ్యోతి,తదితరులు పాల్గొన్నారు.



# వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇండ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టి చాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్లు 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఒకనాటి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. విముక్తి కల్పించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా వెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొన్న బాధ గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటుందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టి చాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ..

# కీలక అంశాలపై చర్చ

### నేటి నుండి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర

- ఆగస్టు 4 వరకు కొనసాగే అవకాశం
- ఆగస్టు 5, 6, 7 తేదీలలో సీఎంతో సహ మంత్రుల ఢిల్లీ టూర్
- ఢిల్లీ టూర్ అనంతరం సైతం జిల్లాల్లో పాదయాత్ర



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5న తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంతడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరిని కలిసిన ఎంపీ ఈటల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్ గడ్కరిని మల్కాజిగిరి లోకసభ సభ్యులు ఈటల రాజేందర్ బుధవారం కలిశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారి 65 చింతకుంట సర్కిల్ నుండి ఆటోనగర్ చౌరస్తా వరకు ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని మంత్రిని కోరారు. విషయమై మంత్రి నితిన్ గడ్గరి సానుకూలంగా స్పందించి ఫ్లైఓవర్ నిర్మాణానికి సహకారం అందిస్తున్నట్లు హామీ ఇచ్చారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ వారి కార్యాలయం**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

**టెండరు నోటీసు నెం. E1/DB/MCK/8201/224, 221, 229/2025-26, తేదీ: 25-07-2025**

A. MGF మరియు 15వ FC టైడ్ గ్రాంట్ల కింద MCK యొక్క వివిధ అత్యవసర మరియు నిర్వహణ మరియు అభివృద్ధి పనుల సంఖ్య: 6. మొత్తం అంచనా వ్యయం రూ. 370.66 లక్షలు.
B. 6 వివిధ గ్రాంట్ల కింద అభివృద్ధి రీకాల్ పనులు. మొత్తం అంచనా వ్యయం రూ. 84.49 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ : 31-07-2025- మ॥ 04.00 గం॥లకు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ : 11-08-2025 మ॥ 04.00 గం॥లకు. మరిన్ని వివరాలను www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

సం/- కమీషనర్, మునిసిపల్ కార్పొరేషన్, కరీంనగర్
DIPR.RO.No.5754-PP/CL/Advt/1/2025-26 , Dt: 30-07-2025



**AU SMALL FINANCE BANK LIMITED**
**A SCHEDULED COMMERCIAL BANK**
**(CIN:L36911RJ1996PLC011381)**
**నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001**
**అనుబంధం IV {రూల్ 8(1)} స్వాధీనతా ప్రకటన చూడుము**

"సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002" కింద **షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ అయిన AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002తో చదవబడిన సెక్షన్ 13 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, దిగువ సంతకందారు 17/05/2025 తేదీన Ref నెం.: **CB/SAR/13-2/BB/MAY-2025/12** లోన్ అకౌంట్ నెం. 6666666666180813 ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత/గ్యారంటర్లు/మోర్ట్‌గాగర్స్ **SLN ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్** దాని ద్వారా డైరెక్టర్స్ **శ్రీ మోడిగిరి ఓబులేష్ శ్రీ మోడిగిరి ఓబులేష్ & శ్రీ మోడిగిరి ఓబులేష్,** S/o **శ్రీ ఓబులేష్ మోడిగిరి (హామీదారు/తనఖాదారు), శ్రీమతి మోడిగిరి అనురాధ** W/o **శ్రీ మోడిగిరి ఓబులేష్ (హామీదారు/తనఖాదారు), శ్రీ మోడిగిరి వెంకటేశ్వర్లు** S/o **శ్రీ మోడిగిరి ఓబులేష్ (హామీదారు), శ్రీ మోడిగిరి వెంకటేశ్వర్లు గతంలో M/s శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీలుగా పిలువబడే M/s** SLN ప్రాజెక్ట్స్, **దాని భాగస్వాములు శ్రీ మోడిగిరి ఓబులేష్ & శ్రీమతి మోడిగిరి అనురాధ (హామీదారు/తనఖాదారు)** ఖాతా నంబర్. 6666666666180813 ద్వారా **రూ. 24,17,97,406/- (ఇరవై నాలుగు కోట్ల పదిహేడు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల ఆరు రూపాయలు మాత్రమే) 17-05-2025** నాటికి మొత్తం బకాయిలు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని రుణం కోసం తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. (ఇందులో అసలు, వడ్డీ, జరిమానాలు మరియు అన్ని ఇతర ఛార్జీలు ఉన్నాయి) మరియు నోటీసు తేదీ/అందుకున్న తేదీ నుండి 60 రోజుల్లోపు పూర్తిగా చెల్లించే వరకు వడ్డీ మరియు ఛార్జీలు చెల్లించాలి.

రుణగ్రహీత/తనఖాదారుడు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **2025 జూలై 28వ** తేదీన, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత/తనఖాదారునికి మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.

"సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు"

ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి. **లోన్ అకౌంట్ నంబర్ 6666666666180813 ద్వారా జూలై 28, 2025 నాటికి రూ. 25,03,33,585/- (ఇరవై ఐదు కోట్ల మూడు లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు పూర్తి మొత్తానికి చెల్లింపు వరకు దానిపై వడ్డీ మరియు ఖర్చులు.

**స్థిరాస్తుల వివరణ**

1. ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, స్వతంత్ర ఇల్లు విల్లా నెం. 19, 483.33 చదరపు గజాలు కలిగి ఉంది. విల్లా/ప్లాట్ నెం. 19 కలిగి ఉంది, సర్వే నెం. 80/Aలో "సైప్రస్ పామ్స్" అని పిలువబడే గేటెడ్ కమ్యూనిటీలో భాగం, తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, హఫీజ్‌పేట్ గ్రామంలో ఉంది. శ్రీ మోడిగిరి ఓబులేష్ & శ్రీమతి మోడిగిరి అనురాధ యాజమాన్యంలో ఉంది. సరిహద్దులు: -
**తూర్పు: విల్లా నం. 18, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: విల్లా నం. 20**

2. ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, స్వతంత్ర ఇల్లు వ్ఇల్లా నెం. 84, 429.16 చదరపు గజాలు కలిగి ఉంది, సర్వేలో "సైప్రస్ పామ్స్" అని పిలువబడే గేటెడ్ కమ్యూనిటీలో భాగం. నం. 80/A, తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, హఫీజ్‌పేట్ గ్రామంలో ఉంది. శ్రీ మోడిగిరి ఓబులేష్ మరియు శ్రీమతి మోడిగిరి అనురాధ యాజమాన్యంలో ఉంది. సరిహద్దులు: -
**తూర్పు: విల్లా నం. 79, పడమర: రోడ్డు, ఉత్తరం: విల్లా నం. 85, దక్షిణం: విల్లా నం. 83**

3. ఆ ఆస్తి మొత్తం భాగం మరియు పార్శిల్, ఫ్లాట్ నం. 1504, 1695 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ప్రాంతం. టవర్ నం. 18, 15వ అంతస్తు/ 15వ స్థాయిలో "ప్రజయ్ మెగాపోలిస్" అని పేరు పెట్టబడిన భవనం, సర్వే నం. 78, హఫీజ్‌పేట్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, GHMC శేరిలింగంపల్లి సర్కిల్ కింద, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా. శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీస్ యాజమాన్యంలో ఉంది, ప్రస్తుతం M/s SLN ప్రాజెక్ట్స్ అని పిలుస్తారు. సరిహద్దులు: -
**తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ మరియు ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై**

4. ఆ భాగం మరియు పార్శిల్ ఆస్తి మొత్తం, ఫ్లాట్ నం. 104, 1695 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ప్రాంతం. మొదటి అంతస్తు/రెండవ స్థాయిలోని టవర్ నెం. 18 "ప్రజయ్ మెగాపోలిస్" అని పేరు పెట్టబడిన మరియు శైలిలో ఉన్న భవనం, తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా, GHMC శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి మండలం, హఫీజ్‌పేట్ గ్రామంలోని సర్వే నెం. 78 వద్ద ఉంది. శ్రీ లక్ష్మీ నరసింహ ఏజెన్సీస్ యాజమాన్యంలో ఉంది, ప్రస్తుతం M/s SLN ప్రాజెక్ట్స్ అని పిలుస్తారు. సరిహద్దులు కింద: -
**తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ మరియు ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై**

సం/-
తేది : 28.07.2025 అధీకృత అధికారి
స్థలం : రంగారెడ్డి జిల్లా, తెలంగాణ AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# జాతీయస్థాయిలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కే వరకు బీసీలు ఒక్కటిగా పోరాడాలి
- ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ జయప్రదం చేయండి
- మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం, కొండా సురేఖ, వాకాటి శ్రీహరిల వెల్లడి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జాతీయస్థాయిలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కేవరకు బీసీలంతా ఒక్కటిగా ఉద్యమించాలని పిసిసి పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకాటి శ్రీహరి లు పిలుపునిచ్చారు. బుధ వారం హైదరాబాదులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరి ముదిరాజ్ లతో బీసీ ప్రతినిధులతో కలిసి వారితో మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించ చేశారు అనంతరం బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకటి శ్రీధర్ లకు మహాసభలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని వారికి జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆహ్వాన పత్రికలను ఈ సందర్భంగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని, బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచుకునే అధికారం రాష్ట్రాలకే ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి జాతీయస్థాయిలో బీసీ ఉద్యమాన్ని ఇంకా బలోపేతం చేయాలని వారు అన్నారు. స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల పెంపుతో పాటు చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, కేంద్రంలో ఓబీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, ప్రైవేట్ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విధంగా బీసీ ఉద్యమ పోరాట కార్యాచరణను జాతీయ మహాసభలో రూపొందించుకోవాలని వారు సూచించారు. జాతీయస్థాయిలో బీసీల హక్కుల కోసం రాజీ పడకుండా పోరాడుతున్న బీసీ సంఘాలు చేస్తున్న కృషిని అభినందిస్తున్నామన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో చేసిన పోరాటం వలన దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కుల గణన నిర్వహిస్తామని ప్రకటించిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆగస్టు 7న గోవా రాష్ట్రంలోని డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో జరిగే జాతీయ పదవ మహాసభలకు దేశం నలుమూలల నుండి హాజరై బీసీల ఐక్యతను చాటాలని, ఓ బి సి మహాసభలకు తాము కూడా హాజరు అవుతామని వారు వెల్లడించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి డి రమ, నరేష్ ప్రజాపతి, తారకేశ్వరి, స్వర్ణ గౌడ్, సమత యాదవ్, సంధ్య, శ్యామల, గౌతమి, మల్లికార్జున యాదవ్, పానుగంటి విజయ్, ఇంద్రం రజక, తదితరులు పాల్గొన్నారు.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.**
**CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

**దిగువ శాఖలనుండి** Up to 30.09.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, ADGL and all other 6 months tenure gold loans upto 31.12.2024 and MSGB, SME Suvarna & EMI due upto 30.06.2025. Also those gold loans where interest is due and not paid up to 30.06.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 02-09-2025 & 03-09-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

దీంతో దేశీయ నాణ్యాలపై ఆధారపడే అవసరం లేకుండా, ఒక అంతర్జాతీయ స్థాయి కరెన్సీగా క్రిప్టో ఎదుగుతోంది. ఇది దేశాలు, భాషలు, బ్యాంకింగ్ వ్యవస్థలకూ అతీతంగా పనిచేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని కరెన్సీలకు ప్రత్యామ్నాయంగా మారిపోతూ, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలను అందిస్తున్నది.ఈ విధంగా, క్రిప్టోకరెన్సీ ద్వారా నాణ్యాల మార్పిడి వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు చోటు చేసుకుంది. ఇది ప్రతి దేశానికి చెందిన కరెన్సీల మధ్య తక్షణ మార్పిడి అవకాశం కలిగించి, భవిష్యత్లో ఒకే గ్లోబల్ కరెన్సీగా అభివృద్ధి చెందే అవకాశం కలుగుతోంది.క్రిప్టో కరెన్సీ ప్రపంచాన్ని మార్చుతున్న ఆర్థిక విప్లవానికి నాంది పలికింది. ఇది కేవలం డిజిటల్ కరెన్సీ మాత్రమే కాదు బీఇది ఆర్థిక స్వేచ్ఛ, భద్రత, అంతర్జాతీయ లావాదేవీల వేగం, పారదర్శకత అన్నిటినీ కలిపిన విప్లవాత్మక మార్గం. ఇప్పుడు కొన్ని దేశాల్లో ఇది చట్టబద్ధ కరెన్సీగా మారుతోంది కూడా. భవిష్యత్తులో ఇది ప్రపంచ వ్యాప్తంగా ఒకే కరెన్సీగా మారుతుందనడంలో అతిశయోక్తి లేదు!

# ఈ మరణాలను ఆపేదెలా ?

- ర్యాంకుల కోసం విద్యా సంస్థల నడుమ తీవ్రమైన పోటీ
- మార్కుల కోసం కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లలో వేధింపులు
- తీవ్ర వత్తిడులకు గురవుతున్న యువతరం ప్రతినిధులు
- చివరికి ప్రాణాలు తీసుకోవడానికి దారి తీస్తున్న పరిస్థితులు
- విద్యావ్యవస్థలోని "వ్యవస్థాగత లోపం"కు నిదర్శనం
- దేశ అగ్ర న్యాయస్థానం కలుగు జేసుకున్నా తేలని వ్యవహారం



జనక మోహన రావు దుంగ
8247045230

ర్యాంకుల కోసం జరిగే తీవ్రమైన పోటీలో ఎంతో మంది యువత తమ చిరునవ్వులు పోగొట్టుకుంటున్నారు. వారి మనసులలో పేరుకుపోయిన ఒత్తిడి, బయటకు చెప్పుకోలేని బాధ, చివరికి ప్రాణాలు తీసుకోవడానికి దారితీస్తోంది. ఈ భయంకరమైన పరిస్థితిని గుర్తించిన సుప్రీంకోర్టు 25జూలై 2025 న కీలకమైన తీర్పు ఇచ్చింది. "నేర్చుకోవడంలో ఆనందం పోయి, ర్యాంకులు, ఫలితాలు, నిరంతర పోటీ ఆందోళనగా మారిపోయింది" అని న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై మద్దతు ఇవ్వడానికి, ఆత్మహత్యలను నివారించడానికి దేశంలో సమగ్రమైన, అమలు చేయదగిన చట్టపరమైన నియంత్రణలు లేవని కోర్టు లోతుగా విశ్లేషించింది. విద్యార్థుల ఆత్మహత్యలను ఆపడానికి 15 ముఖ్యమైన సూత్రాలతో కూడిన ఒక ప్రణాళికను ప్రకటించింది. విద్య అంటే కేవలం చదువు మాత్రమే కాదు, పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని ఈ తీర్పు తేటతెల్లం చేసింది.

**గణాంకాలు చెప్పే కఠిన వాస్తవం:** జాతీయ నేర గణాంక సంస్థ 2022 నాటి "యాక్సిడెంటల్ డెత్స్ అండ్ సూసైడ్స్ ఇన్ ఇండియా" నివేదిక మన దేశంలో ఆత్మహత్య చేసుకున్న వారిలో 7.6% మంది విద్యార్థులే అని పేర్కొంది. 2022లో సుమారు 13,044 మంది విద్యార్థులు తమ ప్రాణాలు తీసుకున్నారు. వీరిలో 2,248 మంది కేవలం పరీక్షలలో ఫెయిల్ అవడం వల్లే చనిపోయారని స్పష్టం చేసింది. 2001లో 5,425 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా 2022 నాటికి ఈ సంఖ్య 13,044కి చేరింది. నియంత్రణ లేని కోచింగ్ పరిశ్రమ ఎలా యువత జీవితాలను ప్రమాదంలో పడేస్తుందో విశ్లేషిస్తుంది.

**సుప్రీంకోర్టు జోక్యం ఎందుకు?** ఈ తీర్పునకు తక్షణ కారణం, సుక్దేబ్ సాహా అనే ఒక తండ్రి తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై చేసిన పోరాటం. విశాఖపట్నంలోని ఒక కోచింగ్ సెంటర్లో నీట్ కోసం చదువుతున్న అతని 17 ఏళ్ల కుమార్తె 2023 జూలై 14న హాస్టల్ పైకప్పు నుండి పడిపోయి అనుమానాస్పదంగా మరణించింది. ఈ సంఘటనపై పోలీసులు సరిగా విచారించడం లేదని కోచింగ్ సెంటర్ యాజమాన్యం నిజాలను దాచిపెడుతోందని ఆరోపిస్తూ సాహా హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ న్యాయం జరగకపోవడంతో చివరికి సుప్రీంకోర్టుకు వచ్చారు. ఈ కేసును విచారించిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం, ఆ ఒక్క సంఘటనను కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా అది దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సంక్షోభానికి, విద్యావ్యవస్థలోని "వ్యవస్థాగత లోపం"కు నిదర్శనంగా విశ్లేషించింది. పోలీసు దర్యాప్తులో "లోతైన లోపాలు" ఉన్నాయని, "కీలక ఆధారాలను దాచిపెట్టే అవకాశం" ఉందని గమనించి సీబీఐ విచారణకు ఆదేశించడం ద్వారా వ్యవస్థల మధ్య జవాబుదారీతనం లేకపోవడం పైనా కోర్టు పరోక్షంగా దృష్టి సారించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21,జీవించే హక్కు పరిధిలో మానసిక ఆరోగ్యం ఒక అంతర్భాగమని కోర్టు స్పష్టం చేసింది. ఈ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అందుకే ఈ ఆదేశాలను జారీ చేయాల్సి వచ్చిందని పేర్కొంది.

**సంస్థలే జవాబుదారీ వహించాలి:** విద్యార్థుల సమస్యలు విద్యా సంస్థలు పట్టించుకోకపోయినా, ఆ నిర్లక్ష్యం ఆత్మహత్యకు దారితీస్తే, ఆ సంస్థలే బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు గట్టిగా హెచ్చరించింది. ఈ తీర్పు విద్యార్థుల మానసిక ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటానికి ఒక బహుళ-రంగ విధానాన్ని ప్రతిబింబిస్తుంది, ప్రతి సూత్రం ఒక నిర్దిష్ట సమస్యను పరిష్కరించడానికి రూపొందించబడింది. అన్ని విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు ఒకే రకమైన మానసిక ఆరోగ్య విధానాన్ని పాటించాలి.

ఇది దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్యానికి ఒక ప్రామాణిక విధానాన్ని ఏర్పాటు చేయాలి. 100 మందికి పైగా విద్యార్థులున్న ప్రతి విద్యా సంస్థలో కనీసం ఒక అర్హత కలిగిన కౌన్సెలర్, సైకాలజిస్ట్ను తప్పనిసరిగా నియమించాలి. చిన్న సంస్థలు తగినంత మంది కౌన్సెలర్లు ఉండేలా చూసుకోవాలి. పరీక్షా సమయాల్లో విద్యార్థి బృందాలకు మెంటార్లను కేటాయించాలి. మానసిక ఆరోగ్య సేవలు, స్థానిక ఆసుపత్రులు, ఆత్మహత్య నివారణ హెల్ప్లైన్లకు తక్షణ రెఫరల్ కోసం అన్ని విద్యా సంస్థలు ప్రోటోకాల్లను ఏర్పాటు చేయాలి. ఇది అత్యవసర పరిస్థితుల్లో త్వరగా చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది. టెలీ-మానస్, ఆత్మహత్యల నివారణ హెల్ప్లైన్ నంబర్లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్సైట్లలో పెద్ద అక్షరాలతో ప్రముఖంగా ప్రదర్శించాలి. బోధన, బోధనేతర సిబ్బంది అందరూ కనీసం సంవత్సరానికి రెండుసార్లు ధృవీకరించబడిన మానసిక ఆరోగ్య నిపుణులచే శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక ప్రథమ చికిత్స, ఆత్మహత్య సంకేతాలను గుర్తించడం, స్వీయ-హానిని ఎదుర్కోవడం, రెఫరల్ విధానాలు ఉండాలి. ఉపాధ్యాయులు, వార్డెన్లు మొదలైనవారు విద్యార్థులలో మానసిక క్షోభను గుర్తించి, సరిగ్గా స్పందించడానికి ఇది కీలకం. తల్లిదండ్రులు, సంరక్షకులను నిరంతరం అవగాహనా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. విద్యార్థులపై అనవసరమైన విద్యా ఒత్తిడిని తగ్గించి ఇంట్లో సహాయక వాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ సెషన్ల లక్ష్యం.

లైంగిక వేధింపులు, ర్యాగింగ్ కులం, వర్గం, లింగం, లైంగిక ధోరణి, వైకల్యం, మతం లేదా జాతి ఆధారిత బెదిరింపులకు సంబంధించిన సంఘటనలను నివేదించడానికి, పరిష్కరించడానికి, నివారించడానికి పటిష్టమైన, గోప్యమైన అందుబాటులో ఉండే సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులు లేదా విజిల్బ్లోయర్లపై ప్రతీకార చర్యలకు "జీరో-టాలరెన్స్ విధానం" ఉండాలి. ఇటువంటి కేసులలో మానసిక ఆరోగ్య నిపుణులకు తక్షణ రెఫరల్ తప్పనిసరి. ఫిర్యాదులపై సకాలంలో లేదా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ప్రత్యేకించి అటువంటి నిర్లక్ష్యం విద్యార్థి ఆత్మహత్యకు లేదా స్వీయ-హానికీ దారితీస్తే, అది "సంస్థాగత దోషం "గా పరిగణించబడుతుంది. ఇది నిర్వాహకులను నియంత్రణ మ చట్టపరమైన పరిణామాలకు బాధ్యులను చేస్తుంది. అన్ని హాస్టళ్లు ట్యాంపర్-ప్రూఫ్ సీలింగ్ ఫ్యాన్లు, భద్రతా పరికరాలను అమర్చాలి. అలాగే ఆత్మహత్యాయత్నాలను నిరోధించడానికి పైకప్పులు, బాల్కనీలు ఇతర ప్రమాదకర ప్రాంతాలకు ప్రవేశాన్ని నియంత్రించాలి. అకడమిక్ పనితీరు ఆధారంగా విద్యార్థుల బ్యాచ్లను వేరుచేయడం, బహిరంగంగా అవమానించడం, విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా లేని విద్యా లక్ష్యాలను విధించడం వంటివి కోచింగ్ సెంటర్లు, విద్యా సంస్థలు చేయకూడదు. ఇది ఒత్తిడిని తగ్గించి, విద్యార్థులపై అనవసరమైన భారాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. విద్యా సంస్థలలో మానసిక ఆరోగ్యం శ్రేయస్సు పద్ధతులపై వార్షిక బాహ్య నిపుణులతో నిర్వహించాలి. ఆత్మహత్యాయత్నాన్ని జిల్లా అధికారులకు అధికారికంగా నివేదించాలి. సంస్థలు అంతర్గత విచారణలు నిర్వహించి, నివారణ చర్యలను నమోదు చేయాలి, ఇది పారదర్శకతను పెంచుతుంది. బాధ్యతను నిర్ధారిస్తుంది. విద్యార్థుల ఆత్మహత్యలు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన డేటాను సేకరించడానికి, విశ్లేషించడానికి ఒక జాతీయ డేటాబేస్ను ఏర్పాటు చేయాలని పరోక్షంగా ఈ తీర్పు సూచిస్తుంది. చివరగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు రెండు నెలల్లోగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల నమోదు, నియంత్రణ, పర్యవేక్షణకు నిబంధనలను నోటిపై చేయాలి, ఈ నిబంధనలు విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్య రక్షణలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది కోచింగ్ సెంటర్ల అదుపులేని వృద్ధిని, వాటిలో నెలకొన్న ఒత్తిడిని పరిష్కరించడానికి ఒక కీలకమైన చట్టపరమైన చర్య.

**అమలు ముఖ్యం:** ఈ మార్గదర్శకాల విజయం వాట ని ఎంత పకడ్బందీగా అమలు చేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది.

వార్షిక తనిఖీలు జవాబుదారీతనాన్ని పెంచుతాయి. కేవలం మార్కుల వెనుక పరిగెత్తే ధోరణిని వదిలిపెట్టి, పిల్లల సమగ్ర అభివృద్ధికి, మానసిక స్థితిస్థాపకతను ప్రోత్సహించే విద్య వైపు మన సమాజం మళ్లినప్పుడే సాధ్యమవుతుంది.

# ఉద్యోగులకు బై బై చెప్పిన టాటా

ప్రముఖ ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఒకేసారి 12,200 మంది ఉద్యోగులను తొలగించబోతున్నట్లు ప్రకటించడం అందరినీ షాక్ కి గురిచేసింది.ఆ సంఖ్య తన మొత్తం ఉద్యోగుల సంఖ్య లో రెండు శాతం.ఈ స్థాయిలో ఉద్యోగాలకు ఉద్వాసన పలకడం భవిష్యత్ లో జాబ్ మార్కెట్ లో జరగబోతున్న పరిణామాలకు తొలి సంకేతం.ప్రమాద హెచ్చరిక.ఉద్యోగాల తొలగింపు అన్నది ఒక ఐటీ రంగానికి,లేదా భారత్ కి మాత్రమే సంబంధించిన కుదుపు కాదు. ప్రపంచ వ్యాప్తంగా,అన్ని రంగాల్లో ఎదురవ్వబోయే కీలక మార్పులకు అద్దం పడుతుంది.ఐటీ రంగంలో ఇప్పటికే కృత్రిమ మేధ ప్రభావం వేగం అందుకుంది.కోడింగ్ లో ముప్పై శాతం మేరకు కృత్రిమ మేధ ఆక్రమించుకున్నట్లు తెలుస్తోంది.మిగతా రంగాల్లో కూడా దాని ప్రభావం విస్తృత మవుతోంది.ఫలితంగా లక్షలాది ఉద్యోగాలకు ఎసరు తప్పదు.అయితే పాత తరహా ఉద్యోగాలకు కాలం చెల్లినా,కొత్త అవకాశాలు,నూతన నైపుణ్యాల అవసరం ఉన్నవి ఆ వాక్యూమ్ ని భర్తీ చేస్తాయి. కంప్యూటర్ లు వచ్చిన మొదట్లో జరిగింది ఇదే.ప్రభుత్వం గానీ,ప్రైవేట్ రంగ విద్యా సంస్థలు గానీ భవిష్యత్కి సరిపడా రీతిలో విద్యావకాశాల్ని పెంచాలి.శిక్షణా కేంద్రాలు నెలకొల్పి ప్రపంచ స్థాయి అవకాశాల్ని అందిపుచ్చుకోవాలి.ప్రస్తుతం మన దేశంలో యువ శక్తి గణనీయంగా ఉంది.ఆ వనరుల్ని బలంగా మార్చుకోవాలంటే అందుకు తగ్గట్టుగా సమాయత్తం కావాలి.ప్రస్తుత ఉద్యోగ సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రణాళికలు ఉండాలి.ఒక్క కృత్రిమ మేధ వల్లనే ఈ సంక్షోభం ఎదురవ్వడం లేదు.అమెరికా మరియు ఇతర పాశ్చాత్య దేశాల వాణిజ్య నిర్ణయాలు,యుద్ధాలు,రాజకీయాలు కరోనా అనంతర ప్రపంచాన్ని సమూలంగా మార్చివేశాయి .మార్చబోతున్నాయి.దేశం ముందున్న దారి ఒక్కటే.ఆర్థికంగా,సామాజికంగా విజ్ఞాన పరంగా బలోపేతం కావడం.అందులో భాగంగా వ్యవసాయం,పరిశ్రమలు లాభసాటిగా మార్చడం,ఉత్తమ క్వాలిటీ విద్య ను అందించడం ద్వారా యువ శక్తిని బలోపేతం చెయ్యడం.నిరుద్యోగిత తగ్గించడం తో బాటు ప్రపంచ స్థాయి ఉద్యోగాలకు అర్హులుగా విద్యార్థి దశలోనే తీర్చిదిద్దడం.టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లో జరుగుతున్న భారీ స్థాయి ఉద్వాసన ను భారత్ ఓ హెచ్చరిక గా భావించాల్సిన తరుణం ఇది.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# హైదరాబాద్‌లో అజిలెంట్ బయోఫార్మా సెంటర్ ప్రారంభం



జూలై 2025, హైదరాబాద్: ప్రపంచ ప్రఖ్యాత లైఫ్ సైన్సెస్ కంపెనీ అజిలెంట్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లో అత్యాధునిక బయోఫార్మా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను ప్రారంభించింది. ఈ సెంటర్ ద్వారా భారత్‌లో బయోఫార్మా రంగాన్ని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లే దిశగా అడుగులు వేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సెంటర్‌లో క్రొమటోగ్రఫీ, మాస్ స్పెక్ట్రోమెట్రీ, సెల్ అనాలసిస్, ల్యాబ్ ఇన్ఫర్మాటిక్స్ వంటి విభాగాల్లో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంటుంది. ఔషధ అభివృద్ధి, నాణ్యత నియంత్రణ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయడానికి ఇది పూర్తిస్థాయి మద్దతు ఇస్తుంది. బయోలాజిక్స్, బయోసిమిలర్స్, ప్రిసిషన్ మెడిసిన్ వంటి విభాగాల్లో శాస్త్రవేత్తలు, పరిశోధకులు చురుకుగా ప్రయోగాలు. పరిశ్రమ-విశ్వవిద్యాలయాల మధ్య సహకారం పెరగడమే కాకుండా, వాస్తవ ప్రపంచ అనుభవంతో కూడిన శిక్షణను కూడా. "హైదరాబాద్ ఇప్పటికే ప్రపంచస్థాయి ఫార్మా కంపెనీలు, ఆసుపత్రులు, క్లినికల్ ట్రయల్స్, యుఎస్ఎఫ్‌డిఏ అనుమతితో కూడిన తయారీ కేంద్రంగా నిలిచింది. అజిలెంట్ లాంటి సంస్థల పెట్టుబడులు ఈ విశ్వాసాన్ని మరింత బలపరిచాయి. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే కాక, ప్రపంచంలోనూ లైఫ్ సైన్సెస్ రంగానికి ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది." "భారత్ మా వ్యూహాత్మక మార్కెట్లలో ఒకటి. ఈ సెంటర్ ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాలకు మద్దతు ఇస్తూ, స్థానికంగా నైపుణ్యం అభివృద్ధి చేస్తాం. రోగులకు వేగంగా, నాణ్యమైన ఔషధాలను అందించేందుకు మా కస్టమర్లకు మద్దతు అందించడమే మా ధ్యేయం." ఈ పెట్టుబడి 3-5 ఏళ్ల ఇండియా గ్రోత్ స్ట్రాటజీలో భాగం. మానేసర్‌లో ఇటీవల ప్రారంభించిన ఇండియా సొల్యూషన్ సెంటర్తో కలిసి ఇది అజిలెంట్ యొక్క భారత్ దిశగా బలమైన కమిట్‌మెంట్‌కు నిదర్శనం.

## హైదరాబాద్‌లో బోటిక్ షోరూమ్‌ను ఆవిష్కరించిన జెఎల్ఆర్



జెఎల్ఆర్ ఇండియా, బంజారా హిల్స్‌లో కొత్త బోటిక్ షోరూమ్‌ను ప్రారంభించింది, ఇది ప్రత్యేకంగా రేంజ్ రోవర్ మరియు డిఫెండర్ బ్రాండ్ల కోసం రూపొందించబడింది. మెస్సర్స్ ప్రైడ్ మోటార్స్ భాగస్వామ్యంతో ఏర్పడిన ఈ ఫెసిలిటీ, హౌస్ ఆఫ్ బ్రాండ్స్ వ్యూహంకు అనుగుణంగా, వ్యక్తిగతీకరించిన లగ్జరీ అనుభవాన్ని అందించేందుకు రూపొందించబడింది. ఈ స్థలం క్లయింట్లకు క్యూరేటెడ్ కాన్ఫిగరేషన్లు, బ్రాండెడ్ లైఫ్‌స్టైల్ వస్తువులు మరియు అత్యుత్తమ సేవలతో ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుంది.

ఈ బోటిక్ షోరూమ్ ఆధునిక డిజైన్, ఉన్నతమైన ప్రదర్శన వేదికలు, మరియు శిక్షణ పొందిన నిపుణుల మద్దతుతో జాగ్రత్తగా రూపొందించబడింది. ఇది జెఎల్ఆర్ యొక్క ఆధునిక లగ్జరీ దృష్టిని ప్రతిబింబిస్తూ, క్లయింట్లకు అత్యుత్తమ బ్రాండ్ అనుభూతిని అందించడమే లక్ష్యంగా కలిగి ఉంది. తాజా మోడల్స్, బెస్పోక్ సెలక్షన్స్ మరియు నూతన లైఫ్‌స్టైల్ శ్రేణులు ఈ షోరూమ్‌లో పొందుపరచబడ్డాయి.

ఈ ప్రారంభం ద్వారా జెఎల్ఆర్ భారతదేశంలోని అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో తన ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేస్తోంది. హైదరాబాద్ వంటి వ్యూహాత్మక నగరాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా, కంపెనీ భారతదేశం నలుమూలల వినియోగదారులకు అధునాతన, వ్యక్తిగతీకరించిన సేవలను అందించడంపై తన నిబద్ధతను ప్రదర్శిస్తోంది.

## హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో మొదటి ఇన్సూరెన్స్ క్విజ్ ముగించింది



హెచ్‌డిఎఫ్‌సి ఎర్గోజనరల్ ఇన్సూరెన్స్ తన మొట్టమొదటి ఇన్సూరెన్స్ క్విజ్ సీనియర్ యొక్క గ్రాండ్ ఫినాలేను విజయవంతంగా నిర్వహించింది, ఇది అండర్ గ్రాడ్యుయేట్ కళాశాల విద్యార్థుల కోసం బీమా అవగాహనను పెంపొందించే లక్ష్యంతో జాతీయ స్థాయి క్విజ్. ఇది పాఠశాల విద్యార్థుల కోసం తొమ్మిది సంవత్సరాల ఇన్సూరెన్స్ క్విజ్ జూనియర్ తర్వాత. 140 నగరాల్లోని 444 కళాశాలల నుండి 1,100 మందికి పైగా విద్యార్థులు ఈ ప్రారంభ ఎడిషన్‌లో పాల్గొన్నారు, ఇది జనరల్ %% మధ్య ఆర్థిక అక్షరాస్యత మరియు రిస్క్ నిర్వహణను ప్రోత్సహించడానికి రూపొందించబడింది.

ఈ పోటీని జోనల్ రౌండ్లుగా రూపొందించారుఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పశ్చిమప్రతి జోన్ నుండి ఒక జట్టు మరియు వైల్డ్‌కార్డ్ రౌండ్ నుండి ఒక అదనపు జట్టు ఫైనల్‌కు చేరుకున్నాయి. క్విజ్ మాస్టర్ మరియు హోస్టుగా కుమార్ వరుణ్ హోస్ట్ చేసిన ఈ ఫైనల్‌లో తీవ్రమైన పోటీ నెలకొంది, రాంజాస్ కాలేజ్ (ఢిల్లీ విశ్వవిద్యాలయం) విజేతగా నిలిచింది. మొదటి మరియు రెండవ రన్నరప్‌లుగా వరుసగా బిట్స్ పిలాని (గోవా) మరియు ఎల్ఎన్ఎమ్ ఐఐటి జట్లు నిలిచాయి.

విజేతలు ముంబైలో టెక్ కంపెనీ ఆఫీస్ టూర్‌తో పాటు హెచ్‌డిఎఫ్‌సి ఎర్గోలో నగదు బహుమతులు (₹1.5 లక్షలు, ₹1 లక్షలు, ₹50 వేలు) మరియు చెల్లింపు ఇంటర్న్‌షిప్‌లను అందుకున్నారు. యువతకు సమాచారంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు తీసుకునేలా సాధికారత కల్పించడం ద్వారా "భవిష్యత్తు-ఫీమా చేయబడిన భారతదేశం"ను సృష్టించే దిశగా ఈ చొరవ ఒక అడుగు అని సిఇఒ అనుజ్ త్యాగి నొక్కి చెప్పారు.

## పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ లాభాలుతో 52% పెరుగుదల

పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ 2025 జూన్ 30 తో ముగిసిన త్రైమాసికానికి ₹276 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది, ఇది గత సంవత్సరం ఇదే త్రైమాసిక లాభంతో పోల్చితే 52% వృద్ధిని సూచిస్తుంది. కంపెనీ మొత్తం ఆస్తులు ₹85,756 కోట్లకు చేరగా, వాటిలో 93% గ్రోత్ ఆస్తులే. రిటైల్ ఆస్తులు సంవత్సరానికి 37% పెరిగి ₹69,005 కోట్లకు చేరుకున్నాయి, వాటిలో 79% సెక్యూర్డ్ లోన్లే. గత త్రైమాసికంతో పోలిస్తే నికర వడ్డీ ఆదాయం 5% పెరిగింది. హౌసింగ్ మరియు ల్యాండ్ మీద లోన్లు కలిగిన మార్జిన్ వ్యాపారం ₹47,101 కోట్లకు పెరిగింది. రిటైల్ విభాగం కస్టమర్ స్థాయి 21% పెరిగి 4.8 మిలియన్లకు చేరింది. కస్టమర్‌కు సేవల విస్తరణా 517 బ్రాంచులు, 428 పట్టణాల్లో 26 రాష్ట్రాల్లో ఉ న్నాయంటే సంస్థ వ్యాపకం వేగంగా పెరుగుతోంది. హోల్‌సేల్ 2.0 విభాగం ద్వారా ₹10,425 కోట్ల ఆస్తులు నిర్వహించబడుతున్నాయి. ఈ విభాగంలో వడ్డీ రేటు సగటు 14.5% కాగా, రూ. 999 కోట్ల రీపేమెంట్లు సాధించబడ్డాయి. రుణ నష్టాలు తగ్గుతూ ఉండటంతో క్రెడిట్ ఖర్చు 1.4%కి పడిపోయింది. భవిష్యత్తులో సంస్థ వ్యయ నియంత్రణ, అనుసంధానిత ఆపరేషన్లు, మరియు డిజిటల్ ఆధారిత వ్యవస్థలపై దృష్టిపెడుతుంది. చైర్మన్ అజయ్ పిరమల్ ప్రకారం, పీఈఎల్-ఎస్ఎఫ్ఎల్ విలీనంతో సంస్థ మరింత సమర్థతను సాధించబోతుందని తెలిపారు. శ్రీరామ్ పెట్టుబడులు, ఎబిఎఫ్ పునరుద్ధరణలు మరియు ఇతర రాబడి వనరుల ద్వారా దీర్ఘకాలిక విలువ సృష్టించేందుకు కార్యాచరణ కొనసాగుతుంది. స్పష్టమైన వ్యూహాలు, బలమైన ప్రాతిపదికలు మరియు స్థిరమైన పనితీరుతో పిరమల్ సంస్థ ఒక భవిష్యత్తు సిద్ధమైన ఆర్థిక సేవా సంస్థగా మారుతోంది.

## కెనాన్ ఈఓఎస్ 5 సిరీస్‌కు 20 ఏళ్ల ఘనోత్సవం



కెనాన్ సంస్థ తమ ప్రతిష్ఠాత్మక ఈఓఎస్ 5 ఇంటర్‌చేంజబుల్ లెన్స్ డిజిటల్ కెమెరా సిరీస్ 20వ వార్షికోత్సవాన్ని జూలై 28, 2025న ఘనంగా ప్రకటించింది. సెప్టెంబర్ 2005లో విడుదలైన ఈఓఎస్ 5 డి మొదటి మోడల్‌తో ఈ సిరీస్ ప్రారంభమైంది. ప్రొఫెషనల్స్‌కి మాత్రమే అందుబాటులో ఉన్న ఫుల్ ఫ్రేమ్ సీఎంఓఎస్ సెన్సర్‌ను అడ్వాన్స్‌డ్ యూజర్ల కోసం తీసుకురావడం ద్వారా ఇది కెమెరా ప్రపంచంలో క్రాంతికారి మార్పును తీసుకొచ్చింది. 2008లో వచ్చిన ఈఓఎస్ 5 డి మార్క్ II మోడల్ ఫుల్ హెచ్‌డీ వీడియో షూటింగ్‌కు అనుమతిస్తూ డిఎస్ఎల్ఆర్ కెమెరాల్లో వీడియో సామర్థ్యాన్ని జన్మింపం చేసింది. ఆ తరువాత వచ్చిన మోడళ్లలో 2012లో మార్క్ III, 2015లో ప్రపంచంలో అత్యధిక పిక్సెళ్లతో 5 డిఎస్, 5 డిఎస్ ఆర్, 2016లో బ్యాలెన్స్‌డ్ ఫీచర్లతో మార్క్ IV కెమెరాలు విడుదలయ్యాయి. ఇవన్నీ ప్రొఫెషనల్ యూజర్లు మరియు హై-ఎండ్ ఔత్సాహికుల విశేషంగా ఉపయోగకరంగా మారాయి.

2020లో ఈఓఎస్ ఆర్ 5 మిర్రర్‌లెస్ ఫుల్-ఫ్రేమ్ కెమెరా విడుదలై, 8 కె వీడియో సామర్థ్యం కలిగిన తొలి ఇంటర్‌చేంజబుల్ లెన్స్ కెమెరాగా నిలిచింది. దీని వారసుడు ఆర్ 5 మార్క్ II (2024లో విడుదల) మరింత అధునాతనమైన "యాక్సిలరేటెడ్ క్యాప్చర్" సిస్టమ్, డీప్ లెర్నింగ్ ఆధారిత ట్రాకింగ్ ఫీచర్లతో కెమెరా పనితీరులో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. ఈ విధంగా ఈఓఎస్ 5 సిరీస్ గత 20 ఏళ్లలో ఫోటోగ్రఫీ మరియు వీడియో కల్చర్‌ను సమర్థంగా ఆకర్షిస్తూ, అత్యుత్తమ టెక్నాలజీని అందిస్తూ కెనాన్ ఈఓఎస్ సిరీస్‌లో ముందున్నదిగా నిలిచింది. కెనాన్ సంస్థ భవిష్యత్తులో కూడా ఈ సిరీస్ ద్వారా నూతన ఆవిష్కరణలను కొనసాగిస్తుందని హామీ ఇచ్చింది.

## రెండోరోజూ లాభాల్లో ముగిసిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. ఎల్అండ్‌టీ మెరుగైన త్రైమాసిక ఫలితాలు వెలువరించడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. సూచీలను కూడా ఎల్అండ్‌టీ ముందుకు నడిపించింది. అదే సమయంలో వడ్డీ రేట్లపై నేడు అమెరికా ఫెడ్ నిర్ణయం వెలువడనుండడం, భారత్- అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం వంటి కారణాలతో సూచీలు ఓ మోస్తరు లాభాలకే పరిమితమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు కూడా ప్రభావం చూపాయి.

సెన్సెక్స్ ఉదయం 81,594.52 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,337.95) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,187.06 - 81,618.96 మధ్య కదలాడింది. చివరికి 143 పాయింట్ల లాభంతో 81,481.86 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 33.95 పాయింట్ల లాభంతో 24,855.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టీ, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటెర్నల్, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.87 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,329 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## సెబీ, ఎన్ఎస్ఇ #సెబీVSస్కామ్ ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ డ్రైవ్‌ను ప్రారంభం



ఆర్థిక మోసాల గురించి పెట్టుబడిదారులలో అవగాహన పెంచడానికి మరియు తమను తాము ఎలా రక్షించుకోవాలో వారికి అవగాహన కల్పించడానికి సెబీ, ఎన్ఎస్ఇ తో కలిసి దేశవ్యాప్తంగా #సెబీ%ం%స్కామ్ ప్రచారాన్ని ప్రారంభించింది. రిటైల్ పెట్టుబడిదారులకు నష్టాలు మరియు నివారణ చర్యల గురించి తెలియజేయడం ద్వారా మార్కెట్ స్కామ్‌ల నుండి వారిని రక్షించడానికి సెబీ విస్తృత ప్రయత్నంలో ఈ చొరవ భాగం. సెబీ మార్గదర్శకత్వంలో, ఎన్ఎస్ఇ సమగ్ర పెట్టుబడిదారుల రక్షణ కార్యక్రమాన్ని అభివృద్ధి చేసింది.

నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, డీప్‌ఫేక్ వీడియోలు, అనధికార సలహాదారులు మరియు సోషల్ మీడియాలో తప్పుదారి పట్టించే స్టాక్ చిట్కాలు వంటి పెరుగుతున్న డిజిటల్ ఆర్థిక మోసాలను ఈ ప్రచారం పరిష్కరిస్తుంది. మోసగాళ్లు తరచుగా పంప్-అండ్-డంప్ పథకాలు, డబ్బా ట్రేడింగ్ మరియు నకిలీ విదేశీ పెట్టుబడి అవకాశాల ద్వారా అవాస్తవ రాబడిని వాగ్దానం చేస్తారు, ఇది అనుమానం లేని పెట్టుబడిదారులకు గణనీయమైన నష్టాలకు దారితీస్తుంది. స్కామ్ సిగ్నల్‌లను గుర్తించడానికి, మూలాలను ధృవీకరించడానికి మరియు అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి ప్రజలకు అధికారం ఇవ్వడం ఈ ప్రచార లక్ష్యం.

విస్తృత శ్రేణిని పొందడానికి, సెబీ మరియు ఎన్ఎస్ఇ వివిధ భాషలు మరియు ఫార్మాట్లలో టీవీ, రేడియో, ప్రింట్, డిజిటల్ మరియు సోషల్ మీడియా వంటి బహుళ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తాయి. పట్టణ మరియు గ్రామీణ పెట్టుబడిదారులను లక్ష్యంగా చేసుకుని భౌతిక, డిజిటల్ మరియు హైబ్రిడ్ మోడ్‌లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. బ్రోకర్లను ధృవీకరించడం, అనధికారిక యాప్‌లు మరియు అయాచిత సందేశాలను నివారించడం, సురక్షితమైన యుపిఐ హ్యాండిల్‌లను ఉపయోగించడం మరియు సైబర్ క్రైమ్ పోర్టల్‌లు లేదా హెల్ప్‌లైన్‌ల ద్వారా మోసాన్ని నివేదించడం వంటివి ప్రధాన సలహాలలో ఉన్నాయి.

## క్రెడాయ్ సింగపూర్‌లో నాట్కాన్ 2025ను ప్రకటించింది

క్రెడాయ్ తన ప్రధాన రియల్ ఎస్టేట్ ఈవెంట్ నాట్కాన్ 2025 యొక్క 23వ ఎడిషన్‌ను సెప్టెంబర్ 11%-%13, 2025 వరకు సింగపూర్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. "రియల్ ఎస్టేట్ రంగ వృద్ధి ద్వారా 2047 నాటికి %వి%30 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ" అనే థీమ్‌తో, ఈ సమావేశం డెవలపర్లు, విధాన నిర్ణేతలు, పెట్టుబడిదారులు మరియు ప్రపంచ నిపుణులతో సహా 1,200 కంటే ఎక్కువ పరిశ్రమ నాయకులను సమావేశపరుస్తుంది. ఈ కార్యక్రమం వ్యూహాత్మక సంభాషణను పెంపొందించడం మరియు భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక ఆర్థిక దృష్టిని సాధించడంలో రియల్ ఎస్టేట్ రంగం పాత్రను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పట్టణ ప్రణాళిక మరియు ఆవిష్కరణలకు ఎంపికైన సింగపూర్, స్థిరమైన మరియు సాంకేతిక-సమగ్ర అభివృద్ధిలో విలువైన కేస్ స్టడీని అందిస్తుంది. భారతదేశంలో సమ్మిళిత మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణ వృద్ధిని నడిపించడానికి భారతీయ రియల్ ఎస్టేట్ వాటాదారులు ప్రపంచ ఉత్తమ పద్ధతులు, సహకార విధానాలు మరియు సమగ్ర ప్రణాళికను ఎలా స్వీకరించవచ్చో నాట్కాన్ 2025 అన్వేషిస్తుంది. సరసమైన గృహనిర్మాణం, ఆకుపచ్చ మౌలిక సదుపాయాలు మరియు విధాన ఆవిష్కరణలపై దృష్టి ఉంటుంది.

భారతదేశ గృహనిర్మాణం మరియు మౌలిక సదుపాయాల డిమాండ్లను తీర్చడానికి బాధ్యతాయుతమైన, స్థిరమైన వృద్ధి అవసరాన్ని క్రెడాయ్ అధ్యక్షుడు శ్రీ శేఖర్ పటేల్ నొక్కిచెప్పారు. నాట్కాన్ వంటి వేదికలు విధానాన్ని రూపొందించడంలో, ఆవిష్కరణలను ప్రేరేపించడంలో మరియు రియల్ ఎస్టేట్ విలువ గొలుసు అంతటా సహకారాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూరదృష్టి గల వక్తలు మరియు ప్రపంచ ప్రభావశీలులు పాల్గొంటారు, వారు భారతీయ రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్‌లో వ్యూహాత్మక అవకాశాలు మరియు భవిష్యత్తు సవాళ్లపై చర్చలకు మార్గనిర్దేశం చేస్తారు.

## ఎల్ అండ్ టీ ఆర్థిక ఫలితాల్లో బలమైన ప్రారంభం



లార్సన్ %డ% టూబ్రో సంస్థ 2025 జూన్ 30 తో ముగిసిన త్రైమాసికానికి ₹94,453 కోట్ల ఆర్డర్లను పొందింది, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే 33% వృద్ధిని సూచిస్తోంది. సంస్థ మొత్తం ఆదాయం ₹63,679 కోట్లకు చేరింది, ఇది 16% వృద్ధిని కలిగి ఉంది. అంతర్జాతీయ ఆర్డర్లు మొత్తం ఆర్డర్ ఇన్‌ఫ్లోలో 52% కాగా, లాభం తర్వాత నికర ఆదాయం ₹3,617 కోట్లు, ఇది 30% వృద్ధి నమోదు చేసింది. మొత్తం ఆర్డర్ బుక్ ₹6.12 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రధానంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ, హైటెక్ మాన్యుఫాక్చరింగ్, ఐటీ సేవల రంగాలలో మెరుగైన పనితీరు కనపడింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెగ్మెంట్‌లో ₹41,024 కోట్ల ఆర్డర్లు రాగా, ఎనర్జీ ప్రాజెక్ట్స్‌కు చెందిన ఆర్డర్లు ₹31,420 కోట్లకు చేరుకున్నాయి. హైటెక్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆదాయం 75% పెరిగినా ఆర్డర్ ఇన్‌ఫ్లో మాత్రం 49% తగ్గింది. ఐటీ %డ% టెక్నాలజీ సేవల ఆదాయం 10% పెరిగింది.

అంతేకాకుండా, ఫైనాన్షియల్ సర్వీసులు మరియు డెవలప్‌మెంట్ ప్రాజెక్టులలో స్థిరమైన పనితీరు నమోదైంది. ఫైనాన్షియల్ సేవల ఆదాయం ₹3,971 కోట్లు కాగా, లోన్ బుక్ ₹1.02 లక్షల కోట్లకు పెరిగింది. డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల ఆదాయం స్వల్పంగా తగ్గినా ఇబిటిడి స్థిరంగా ఉంది. రియల్టీ మరియు ఇతర విభాగాలలో వినియోగదారుల ఆదాయం స్వల్పంగా పెరిగింది. చివరగా, సంస్థ చైర్మన్ ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ ప్రకారం, ఈ ఫలితాలు 'లక్ష్య 26' ఐదేళ్ల వ్యూహంలో ముందడుగు మరియు స్థిరమైన పురోగతికి సంకేతంగా ఉ న్నాయన్నారు. కొత్త రంగాలైన సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ మరియు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు భవిష్యత్తులో సంస్థకు ముఖ్యమైన వృద్ధిని తీసుకురావాలని అంచనా. సంస్థ దేశీయంగా బలమైన వృద్ధి అవకాశాలను వినియోగించుకుంటూ, అనేక భౌగోళిక ప్రాంతాలలో లాభదాయక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది.

## వృద్ధాప్యంలో నోటి ఆరోగ్యం



వృద్ధాప్యంలో మన శరీరం లో జరిగే మార్పుల ప్రభావం నోటి ఆరోగ్యంపై కూడా ఉంటుంది. వయస్సు పెరిగేకొద్దీ దంతాలు మరియు చిగుళ్లలో బలహీనతలు కనిపించడం సహజమే. చిగుళ్లు తగ్గిపోవడం వల్ల దంతాల వేర్లు బయటపడి సున్నితంగా మారతాయి. దీనితోపాటు, వృద్ధుల వాడే కొన్ని మందుల కారణంగా నోరు పొడిబారడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇది దంత క్షయం, చిగుళ్ల వ్యాధులకు దోహదం చేస్తుంది. అలాంటి పరిస్థితుల్లో, మంచి నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఇలాంటి సమయంలో సహజ పరిష్కారాలపై దృష్టి సారించడం మంచిది. ఆయుర్వేద సూత్రీకరణతో రూపొందించిన డాబర్ రెడ్ పేస్ట్ వృద్ధుల నోటి ఆరోగ్య సంరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. లవంగం, వేప వంటి పదార్థాలు కలిగిన ఈ పేస్ట్ చిగుళ్లలో శోథాన్ని తగ్గించి, బాక్టీరియాను నిరోధించి దంత క్షయాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ఐడిఎ ఆమోదం పొందిన ఉత్పత్తి కావడం వల్ల నమ్మకంగా ఉపయోగించవచ్చు.

## జీ తెలుగు సరిగమప సీజన్ 17 ఆడిషన్స్.. మన హైదరాబాద్‌లో!



హైదరాబాద్, 30 జూలై 2025: విజయవంతంగా 16 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు సరిగమప, 17వ సీజన్ 'సరిగమప లిటిల్ ఛాంప్స్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. సరిగమప సీజన్ 17 ఆడిషన్స్ హైదరాబాద్‌లోని అమీర్‌పేట్, శ్రీసాధి స్టూడియోస్ నందు ఆగస్టు 3, ఆదివారం రోజున ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయి. 4-14 సంవత్సరాల వయస్సుగల పిల్లలు ఈ ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చు. ఆసక్తి గలవారు జీ తెలుగు అందిస్తున్న ఈ గోల్డెన్ ఛాన్స్‌ని మిస్ కావద్దు! వివరాల కోసం 9154145100 నెంబర్‌ని సంప్రదించవచ్చు. ఇంకెందుకు ఆలస్యం జీ తెలుగు సరిగమప ఆడిషన్స్‌లో పాల్గొని సీజన్ 17 టైటిల్ పోటీలో మీరూ చేరిపోండి!

## హైదరాబాద్ క్రిప్టోలో టాప్ 4 స్థానం దక్కించుకుంది



భారతదేశంలో అతిపెద్ద క్రిప్టో ట్రేడింగ్ ప్లాట్‌ఫాం అయిన కాయిన్‌స్విచ్ 2025 రెండో త్రైమాసికానికి సంబంధించిన ఇండియా క్రిప్టో పోర్ట్‌ఫోలియో నివేదికను విడుదల చేసింది. ఇందులో హైదరాబాద్ దేశవ్యాప్తంగా నాలుగో స్థానంలో నిలిచింది. మొత్తం క్రిప్టో పెట్టుబడుల్లో 4.6% వాటా సాధించింది. బిట్‌కాయిన్ ధరలు %వి%123,000 దాటి, పశ్చిమ దేశాల్లో విధాన మార్పులు, పెట్టుబడిదారుల విశ్వాసం పెరగడం వంటి కారణాల వల్ల భారతీయుల భాగస్వామ్యం గణనీయంగా పెరిగింది. బిటిసి, ఈటీహెచ్, మీమ్ టోకెన్లపై భారతీయులు చురుకుగా పెట్టుబడి పెడుతున్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడిదారులు స్థిరమైన ఆస్తులపై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. లార్జ్-క్యాప్ టోకెన్లలో 37.25% మరియు బ్లూ-చిప్ ఆస్తుల్లో 25.62% పెట్టుబడి ఉంది. లేయర్-1 టోకెన్లు (33.36%) హైదరాబాద్ వాలెట్లలో ప్రాధాన్యతను పొందాయి, తదుపరి మీమ్ కాయిన్లు (20.79%) మరియు డీఫై టోకెన్లు (14.29%) ఉన్నాయి. నగరంలోని 67.2% వాలెట్లు లాభాల్లో ఉన్నాయి. దీర్ఘకాలిక దృష్టి, రిస్క్ అవగాహన వంటి లక్షణాలు హైదరాబాద్‌ను స్థిరమైన క్రిప్టో మార్కెట్‌గా మారుస్తున్నాయి. జాతీయస్థాయిలో 35 సంవత్సరాల లోపు వయస్సు గల పెట్టుబడిదారులలో ఆధిక్యం కలిగి ఉన్నారు. మహిళల భాగస్వామ్యం 12.02%గా ఉంది. బిట్‌కాయిన్, డోజ్‌కాయిన్, ఈథీరియం ప్రాధాన్యత గల ఆస్తులుగా ఉన్నా, మీమ్ కాయిన్లు కూడా ఆదరణ పొందుతున్నాయి. మే నెలలో ట్రేడింగ్ ఉత్సాహం గరిష్ట స్థాయికి చేరింది, ముఖ్యంగా మే 9, 12 తేదీల్లో. గ్లోబల్ ట్రేడ్ చర్చలు మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేశాయి.

## ఆంధ్రప్రదేశ్ కార్మిక సంస్కరణలు: ఉద్యోగాల కోసం నూతన దిశ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న తాజా కార్మిక చట్ట సంస్కరణలు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా ఉన్నాయి. రాష్ట్రంలో తయారీ రంగం వేగంగా ఎదుగుతున్నప్పటికీ, ఉద్యోగ కల్పనలో వ్యవసాయంపై ఆధారపడే జనాభా అధికంగా ఉంది. యువత ఉద్యోగాల కోసం బహిర్గమించేందుకు సిద్ధంగా ఉండటంతో, ఉత్పాదకతను పెంచేలా శ్రామిక మార్కెట్‌ను సవరించడం ద్వారా ఈ అవసరాలను తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. చట్ట సవరణల్లో భాగంగా మహిళలకు రాత్రి షిఫ్ట్‌లో పని చేయడానికి అనుమతి, ఓవర్‌టైమ్ గంటల పెంపు, రోజువారీ పని గంటలు పెంపు వంటి అంశాలు ఉన్నాయి. ఇవి కార్మికుల ఆదాయాన్ని పెంచే అవకాశాన్ని కల్పించడంతో పాటు, కంపెనీలకు పనిచేసే నిబద్ధత గల శక్తిని వినియోగించుకునే స్వేచ్ఛను ఇస్తాయి. సవరణల వల్ల కంపెనీలు నియామకాల్లో ధైర్యంగా ముందుకుసాగుతుండగా, మహిళల నియామకాలు కూడా పెరిగే అవకాశం ఉంది.

ఈ చర్యలు ప్రారంభదశలో విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, నిజానికి శ్రామికులకే ఎక్కువ లాభాలు చేకూరేలా ఉంటాయి. వియత్నాం వంటి దేశాలను సమానంగా తీసుకొని, శ్రామిక శక్తిని ఉత్పాదక వైపు మళ్లించాలన్న దృష్టితో తీసుకున్న ఈ మార్పులు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి, జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనున్నాయి.

## 1జీవీకి ఐఎఫ్‌సీ ఎడ్జ్ అడ్వాన్స్‌డ్ గుర్తింపు

### హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ రంగానికి గ్రీన్ గౌరవం



హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో ఉన్న ఆర్‌ఎక్స్ ప్రోపెల్లెంట్ వారి లైఫ్ సైన్సెస్ క్యాంపస్ 1జీవీకి, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) నుండి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఎడ్జ్ అడ్వాన్స్‌డ్ సర్టిఫికేట్ లభించింది. ఇది విద్యుత్ వినియోగంలో 44%, నీటి వినియోగంలో 79% ఆదా చేయడం ద్వారా ప్రపంచంలోనే అత్యంత సుస్థిరమైన స్పెక్యులేటివ్ లైఫ్ సైన్స్ సదుపాయాలుగా గుర్తింపు పొందింది. 1జీవీ ఇప్పటికే పరిశోధన మరియు అభివృద్ధి సంస్థలకు ఆధునిక, తక్కువ ఖర్చుతో లీజు సదుపాయాలను అందిస్తోంది.

ఈ గుర్తింపు ఆర్‌ఎక్స్ ప్రోపెల్లెంట్ సంస్థకు ఇది రెండో అటువంటి ఎడ్జ్ అడ్వాన్స్‌డ్ సర్టిఫికేషన్ కాగా, తొలి సర్టిఫికేట్ ఇదే సంస్థకు చెందిన 3జీవీకి లభించింది. ఈ గుర్తింపులు లైఫ్ సైన్సెస్ రంగంలో భారత్‌ను సుస్థిరత వైపు నడిపించే దిశగా ఆర్‌ఎక్స్ ప్రోపెల్లెంట్ కల్పిస్తున్న మార్గదర్శకత్వాన్ని రుజువు చేస్తున్నాయి. నవి ముంబై రీజియన్ డిస్ట్రిక్ట్‌లో ప్రీ-సర్టిఫికేషన్ పొందిన తాజా ప్రాజెక్ట్ ద్వారా సంస్థ దేశవ్యాప్తంగా గ్రీన్ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తోంది.

ఆర్‌ఎక్స్ ప్రోపెల్లెంట్ నాయకత్వం తెలిపినట్లుగా, సుస్థిరత, శాస్త్రీయ పురోగతికి అనుకూల వాతావరణం కలిగిన మౌలిక సదుపాయాలను నిర్మించడం వారి ముఖ్య లక్ష్యం. ఇది కేవలం శాస్త్రవేత్తలకు అనుకూల వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలోనూ ముందంజగా నిలిచేందుకు సహాయపడుతుంది.

**MUTHOOT FINCORP LTD.** | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ ఖాతాలకు సంబంధించి Up to 30.09.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, AGDL and all other 6 months tenure gold loans up to 30.06.2025. Also those gold loans where interest is due and not paid up to 30.06.2025 are also included in this auction. ...

Auction Date: - 02-09-2025 - MAHABOOBNAGAR DISTRICT - JEDCHERLA: ... MAHANOOBNAGAR: ... NAGARKURNOOL DISTRICT - KALWAKURTHY: ... NAGARKURNOOL: ... WANAPARTHY DISTRICT - PEBBAIR: ... WANAPARTHY-BUS STAND ROAD: ...

వేలం నిర్వహించే ప్రదేశం ... 13-09-2025 ఉ.10.00 గం.లకు Mahanoobnagar: First Floor, Gokula Complex, H.No:7-5-113/5/B, Above Bank Of India, Hyderabad Road, Opposite Padmavathi Colony Bus Stop, Mahaboobnagar, Telangana, 509002, Nagarkurnool: First Floor, Door No 16/3, Yerragadda, Nallavelli Road, Nagarkurnool, Mahaboob Nagar District, Telengana, 509209, Pebbair: First Floor, No. 17-145, 146, First Floor, Door No.17-145, 146, Near Subhas Chowk, Wanarpathy Road, Pebbair, Telengana-509104. ... ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# అభిమానుల రచ్చతో ఆగిన వీరమల్లు

ఏపి డిప్యూటీ సిఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు వెండితెర ఇలవేల్పు, అనటంలో సందేహం లేదు. ఆయన సాధారణండా రాజకీయ పర్యటనలలో కనిపిస్తేనే వారంతా ఈలలూ, అరుపులు,కేకలు నడుమ ఉప్పొంగిన అభిమానంతో రెచ్చిపోతుంటారు. అలాంటిది వెండితెరపై కనిపిస్తే వారి ఆనందానికి అవధులుండవన్నది వాస్తవం. అయితే ఆ అభిమానం హద్దులు దాటి రచ్చ చేస్తే, ఇతర ప్రేక్షకులకు ఇబ్బందులు కలుగజేస్తే థియేటర్ల యాజమాన్యాలు ప్రదర్శనలు నిలిపివేయటం, శాంతి వచనాలతో మళ్లీ ఆరంభించడం తెలుగు రాష్ట్రాలలో కొత్తేమీ కాదు. పవన్ కళ్యాణ్‌కే కాదు చాలా మంది హీరోల చిత్రాలకు ఇలాంటి ఘటనలు సర్వసాధారణంగా మారి పోయాయి. అయితే ఎల్లలె లేని తమ అభిమానం విదేశాలలోనూ గందరగోళాలకు దారి తీస్తే... అక్కడ కూడా సినిమా ప్రదర్శనలు ఆపేయటం అరుదుగా జరుగుతుంటాయి. ఈ కోవలోనే పవన్ కళ్యాణ్ తాజా చిత్రం హరి హర వీరమల్లు ఆగిన ఘటన యుకెలో చోటు చేసుకుంది. మరిన్ని వివరాలలోకి వెళితే...పవన్ కళ్యాణ్ తాజా చిత్రం హరి హర వీర మల్లు ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. యుకెలో తెలుగు సినిమా హరి హర వీర మల్లు పెద్ద స్క్రీన్‌పై ప్రదర్శితమవుతుండగా థియేటర్‌లో అభిమానులు గందరగోళం సృష్టించడంతో ప్రదర్శనను మధ్యలో నిలిపివేసిన సంఘటన యుకెలో జరిగింది. పవన్ కళ్యాణ్ వెండితెర మీద కనిపించిన క్షణం నుంచి కొందరు అభిమానులు ఈలలూ కేకలుతో రెచ్చి పోయారు. ఇది సాదారణమే అనుకున్నా, వారు తెచ్చుకున్న కాన్ఫెట్టీ (పేపర్ రేపర్లు వెదజల్లే గొట్టాలు) వాటర్ బాటిళ్లు, ఇతరాలను కూడా గాలిలోకి విసరటం ఆరంభించారు. ఇవి ఇతర ప్రేక్షకులకు ఇబ్బంది కరంగా మారింది. దీనిని గమనించిన థియేటర్‌లోని సిబ్బంది ప్రదర్శనకు అంతరాయం కలిగుతోందని అభిమాన గుంపును బైటకు పిలిచి పోకిరీలుగా థియేటర్లలో ప్రవర్తింయొద్దంటూ మందలించినా ఫలితం లేక పోయింది, తిరిగి థియేటర్లలోకి వచ్చిన వారంతా తమ ప్రవర్తన యధాతథంగా కొనసాగించడంతో విసిగి వేసారిన థియేటర్ సిబ్బంది చిత్ర ప్రదర్శన నిలపి వేస్తూ, కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామంటూ ఓ స్లైడ్ తెరమీద ప్రదర్శించడం గమనార్హం. పవన్ అభిమానులు వీరంగాల వల్ల తాము సినిమా పూర్తిగా చూడలేక పోఎయామని , కన్ఫెట్టి విసిరి గందరగోళం సృష్టించారని ఆరోపిస్తూ సోషల్ మీడియాలో వీడియోలు పోస్టు చేస్తూ అభిమానుల తీరును తప్పుపడుతున్నారు కొందరు.
తమ గందరగోళం వల్ల ఇతరులకు ఇబ్బంది కలుగుతోందని తెలిసినా, థియేటర్ సిబ్బంది వారిని బైటకు తీసుకెళ్లి నచ్చచెప్పినా, వారి ప్రవర్తనలో మార్పురాలేదని సినిమా ప్రదర్శనను ఆపివేయడాన్ని చూపిస్తు సినిమా సిబ్బంది నిర్ణయంతో ఏకీభవించారు ఓ భారతీయ చిత్రం ప్రదర్శన సమయంలో అర్ధంతరంగా నిలివేసిన ఘటన యుకే సినీ చరిత్రలో ఇదే తొలిసారి. అభిమానం పేరుతో దయనీయమైన ప్రవర్తన సరికాదని మరో నెటిజన్ వ్యాఖ్యానించగా, చిత్ర ప్రదర్శన ఆగిపోవటానికి కారకులైన అభిమానులు కనీసం క్షమాపణలు కోరి, థియేటర్ శుభ్రపరచటంలో కొంత సహాయం ఆ సిబ్బందికి చేసి ఉంటే పవన్ కళ్యాణ్ అభిమానుల స్థాయి మరో మెట్టు ఎదిగేది, అందరికీ ఆదర్శంగా, అందంగా కనిపించేదని మరొకరు వ్యాఖ్యానించడం గడమనార్హం.సినిమా అనేది వినోదమే కాదు, మన భారతీయ సంస్కృతిని కూడా తెలియజేసేలా ఉంది. అందునా దక్షిణాది ప్రాంతానికి చెందిన భారతీయులకు యుకేలో ప్రత్యేక స్థానం ఉంది. వారు వినమ్రులుగా ఈ ప్రాంత ప్రజలు గుర్తిస్తారు. కానీ తాజా ఘటన లో థియేటర్లలో చెత్త వేయడం బాటిళ్లు ఇతరాలు విసరటం మనల్ని అగౌరవంగా చూసేలా చేయటమే కాదు మనపై ఓ చెడు ముద్ర వేసింది. ఇప్పటికైనా అభిమానులు క్షమాపణలు చెపితే బాగుంటుందన్న వ్యాఖ్యలు సామాజిక మాద్యమంలో చక్కర్లు కొడుతున్నాయి.

# విరుచుకుపడ్డ రాకాసి అలలు

■ రష్యాతో సమా పలు దేశాల పై విరుచుకుపడ్డ సునామి ■ కామ్చాట్కా దీప్వకల్పంలో సంభవించిన భారీ భూకంపం
■ పసిఫిక్ మహా సముద్ర తీరమంతా అలజడులు ■ రష్యా, అమెరికా, జపాన్‌కు సునామీ హెచ్చరికలు - హడలెత్తిరోడ్లపై జనం పరుగులు






**మాస్కో :** రష్యాలోని కామ్చాట్కా దీప్వకల్పంలో సంభవించిన భారీ భూకంపం ప్రపంచ దేశాలను భయాందోళనకు గురి చేసింది రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 8.8గా నమోదై అత్యంత ప్రమాదకరమైన భూకంపం హడలెత్తించింది. కమ్చట్కా ద్వీపకల్పంలో 8.8 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం సంభవించింది. ఈ భూకంపం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8:25 గంటల సంయంలో సంభవించిందని జపాన్ వాతావరణ శాఖ తెలిపింది. అయితే ముందు 8.0 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు పేర్కొంది. కానీ 8.8 తీవ్రతో ఈ భూకంపం సంభవించినట్లు అని యూఎస్ జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) పేర్కొంది. దీంతో సునామీ హెచ్చరికలను అధికారులు జారీ చేశారు. ఒక్కసారిగా భవనాలన్నీ కంపించిపోయాయి. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక ఈ భూకంపం కేంద్రాన్ని జపాన్లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో గుర్తించినట్లు పేర్కొంది. దీని కారణంగా రష్యా, జపాన్ తీర ప్రాంతాల్లో పెద్దఎత్తున సునామీ అలలు రావొచ్చని యూఎస్‌జీఎస్ వెల్లడించింది. అలస్కా అలూటియన్ దీవులలోని కొన్ని ప్రాంతాల్లో సునామీ ప్రభావం ఉంటుందని అలస్కా జాతీయ సునామీ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. కాలిఫోర్నియా, ఒరెగాన్, వాషింగ్టన్, హవాయితో సహా పలు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించింది.
దీంతో రష్యా, జపాన్, అమెరికాలో సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇక రష్యాలో భారీ భూకంపం కారణంగా భవనాలు కంపించాయి. వస్తువులు నేలనుపడ్డాయి. 1952 తర్వాత రష్యాలోని కమ్చట్కా ప్రాంతంలో సంభవించిన భూకంపం.. అత్యంత శక్తివంతమైన భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సునామీ హెచ్చరికలు జారీ చేయడంతో సమీప తీర ప్రాంత ప్రజలను మొత్తం ఖాళీ చేయించారు. . దీంతో రష్యా చుట్టుపక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకుపడ్డాయి. భారీ ఎత్తున భవనాలు, నిర్మాణాలు నేలమట్టమయ్యాయి. పలు చోట్ల అలల ధాటికి తిమింగలాలు ఒడ్డుకు కొట్టుకువచ్చాయి.
రష్యా, జపాన్ తీర ప్రాంతాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30కి పైగా దేశాల్లో ఈ భూకంపం ఎఫెక్ట్ కనిపించింది. ఇక పసిఫిక్ అంతటా నాలుగు మీటర్లు (12 అడుగులు) వరకు సునామీలు సంభవించాయి. సముద్ర అలలు ముందుకొచ్చాయి. దీంతో తీరంలో ఉన్న పడవలు కొట్టుకుపోయాయి. పోర్టులు ధ్వంసం అయ్యాయి. ఇక జాలర్లు పరుగులు పెట్టారు. తీర ప్రాంతం అంతా కోతకు గురైంది. ఇందుకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు వైరల్ అవుతున్నాయి పసిఫిక్ తీరంలో రాకాసి అలలు ఎగిసిపడడంతో హవాయి నుంచి జపాన్




వరకు తీరమంతా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. . జపాన్‌తో పాటు అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామీ హెచ్చరిక జారీ అయింది చైనా సహా మరికొన్ని దేశాల్లో సునామీ ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలస్కాలోని కొన్ని ప్రాంతాలను సైతం అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. ఇక అలలు 4 మీటర్లు (13 అడుగులు) ఎత్తుకు ఎగురుతాయని తెలిపారు. సమీప ప్రాంత ప్రజలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. అయితే ప్రాణనష్టం గురించి మాత్రం ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. అయితే భవనాలకు మాత్రం భారీగా నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు. భారీ లౌడ్ స్పీకర్ల ద్వారా సునామీ సైరన్లు వినిపించాయి. పర్యాటకులు, స్థానికులు స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. ఒక్కసారిగా ప్రజలంతా బయల్దేరడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లన్నీ కారులతో బారులు తీరాయి.



**ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ట్రంప్ సూచన**
మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. పసిఫిక్ మహహా సముద్రంలో భారీ భూకంపం కారణంగా హవాయి ప్రాంతంలో సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. అమెరికాలోని అలక్కా, పసిఫిక్ తీర ప్రాంతాలకు ముప్పు పొంచి ఉంది. జాగ్రత్తగా ధైర్యంగా ఉండండి. ఎప్పటికప్పుడు సునామీ గురించి సమాచారం తెలుసుకుంటూ అధికారుల సూచనలు పాటించడి' అని ఎక్స్లో పోస్ట్ చేశారు.
**సైరన్లతో సురక్షిత ప్రాంతాలకు..**
సునామీ హెచ్చరికలతో హవాయి బీచ్ లన్నీ అలర్ట్ అయ్యాయి. ప్రభుత్వం సునామీ సైరన్లు మోగించడంతో జనం అప్రమత్తమయ్యారు. నామీ తీవ్రత ఎక్కువగా ఉండడంతో అమెరికా, జపాన్, చైనా, న్యూజిలాండ్ దేశాలకు కూడా హెచ్చరికలు వెళ్లాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అయితే రష్యాలో ఇప్పటి వరకు ప్రాణ నష్టం జరగలేదని అధికారులు చెబుతున్నారు. కేవలం కొందరు మాత్రమే గాయాలు పాలైనట్లుగా సమాచారం అందుతోంది. ఒక్కసారిగా ప్రజలంతా కార్లలో రోడ్లపైకి రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇదిలా ఉండగా హవాయి ద్వీపంలో సునామీ హెచ్చరికలను అధికారులు వెనక్కి తీసుకున్నారు.
**ఒక్క అలగానే రాదు.. జాగ్రత్త..!**
అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామీ తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడించింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామీనే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి.రష్యా (%=బంంఖు%)లో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు చుట్టుపక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకుపడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి
**అప్రమత్తమైన భారత్**
మరోవైపు అమెరికాలోని భారత కాన్సులేట్ జనరల్ అప్రమత్తమైంది. కాలిఫోర్నియా, హవాయితో పాటు అమెరికా పశ్చిమ తీర రాష్ట్రాల్లో నివసిస్తున్న భారత పౌరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సునామీ ముప్పును శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని పేర్కొంది. 'స్థానిక అధికారులు జారీ చేసే హెచ్చరికలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాటించాలి. సునామీ హెచ్చరికలు జారీ చేస్తే, వెంటనే ఎత్తైన ప్రాంతాలకు వెళ్లండి. తీర ప్రాంతాలకు దూరంగా ఉండండి. అత్యవసర పరిస్థితికి తగ్గట్టుగా జాగ్రత్తగా ఉండండి. మీ ఎలక్ట్రానిక్ పరికరాలకు ఛార్జ్ ఉండేలా చూసుకోండి. సాయం కోసం o1-415-483-6629 హెల్ప్‌లైన్ నంబర్ను సంప్రదించడి' అని ఎక్స్లో తెలిపింది.



# మోడీ జీ మాట్లాడరెందుకు?

■ టంప్ వ్యాఖ్యలను ఖండించకపోవడంపై విపక్షాలు ఆగ్రహం ■ లోక్సభలో మోడీ సమాధానంపై విపక్షాల విసుర్లు ■ మోడీని ట్రంప్ పాములా చుట్టుకొన్నారన్నారన్న జైరాం రమేష్ యుద్ధ విరమణపై ■ ప్రధాని చాలా విషయాలను దాచుస్తున్నారన్నది స్పష్టం ఆపరేషన్ సిందూర్పై చర్చ కోరినా మాకు ఒక్క



**న్యూఢిల్లీ :** భారత-పాక్ కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఖండించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు నిరాకరిస్తున్నారని కాంగ్రెస్ ప్రశ్నించింది. ఆయన చాలా బలహీన స్థితిలో ఉన్నారని, కొన్ని విషయాలను దాచేస్తున్నారని ఆరోపించింది. లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్ చర్చపై ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన సమాధానంపై ప్రతిపక్షాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. పహల్గాంలో ఇంటెలిజెన్స్ వైఫల్యం, కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ చేసిన వ్యాఖ్యలతో సహా తమ ప్రశ్నలకు ప్రధాని మోదీ సమాధానం ఇవ్వలేదని పేర్కొన్నాయి.
భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు తానే కారణమయ్యానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పడంపై విపక్షాలు మండిపడ్డాయి. ట్రంప్ను పాముతో పోల్చిన జైరామ్ రమేష్ కీలక కామెంట్స్ చేశారు. మోదీని ట్రంప్ చుట్టూ పాములా చుట్టుకొన్నారన్నారు. అమెరికా ఆధీనంలో ఉన్న ప్రధాని మోదీ బయటకు చెప్పలేని వాస్తవాలను ట్రంప్ చెబుతున్నారని విమర్శించారు. 'లోక్సభలో ప్రధాని మోదీ చేసిన ప్రసంగంలో అసలు విషయాలను దారి మళ్లించారు. ట్రంప్ మళ్లీ యుద్ధాన్ని ఆపానని చెబుతున్నారు. మోదీని మంచి స్నేహితుడిగా చెప్పుకున్న ట్రంప్, అమెరికా, సౌదీ, ఖతార్, యూకే లాంటి దేశాల్లో 30సార్లు భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని చెప్పారు. అయినా మోదీ ఎందుకు స్పష్టంగా ఖండించడం లేదు? మోదీ బలహీన స్థితిలో ఉన్నారని, చాలా విషయాలను దాచుస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది' అని ఎక్స్లో పోస్ట్ చేశారు.
ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలపై సమాధానం ఇచ్చేందుకు రాహుల్ గాంధీ ఒక అవకాశం ఇచ్చారని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా అన్నారు. 'ఒక్క మాట చెబితే సరిపోతుంది. ట్రంప్ అబద్ధం చెబుతున్నాడు అని చెప్పడం సింపుల్ కదా. కానీ మోదీకి రాహుల్ గాంధీ సలహాలు తీసుకోవడం అంటే ఇష్టం ఉండదు' అనిన ఖేడా ఎక్స్లో పోస్ట్ చేశారు.
**'మోదీకి చైనా పేరు చెప్పే ధైర్యం లేదు'**
లోక్సభలో ప్రతిక్షాల ప్రశ్నలకు ప్రధాని మోదీ సమాధానం ఇవ్వలేదని పవన్ ఖేడా అన్నారు. 'మేం ఆపరేషన్ సిందూర్పై చర్చ కోరింది సమాధానాల కోసమే. కానీ మాకు ఒక్క సమాధానం కూడా రాలేదు. ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రధానిగా ఉన్న వ్యక్తి ప్రతిపక్షాన్ని తిట్టడం తగదు. పహల్గాం ఘటన ఎలా జరిగింది? ఉగ్రవాదులు ఎలా దేశంలోకి వచ్చారు? వారు పర్యటకులపై ఎలా దాడి చేశారు? లాంటి సాధారణ ప్రశ్నలు అడిగాం. ఒక్క సమాధానం కూడా రాలేదు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన 30 నిమిషాల్లోనే పాకిస్థాన్‌ను సంప్రదించి - ఇక దాడులు ఉండవు, మీరు కూడా చేయవద్దు అన్నారని చెబుతున్నారు. ఇది ఏ రకమైన ఒప్పందం? అమెరికా ఎందుకు కాల్పుల విరమణను ప్రకటించింది. దీనిపై సమాధానం లేదు. ఒకదేశం కూడా పాకిస్థాన్ను ఖండించలేదు. ఏ ఒక్క దేశ మద్దతు కూడా పొందలేకపోయారు. ఆయనకు చైనా పేరు చెప్పే ధైర్యం కూడా లేదు' అని పవన్ ఖేడా విమర్శించారు.
**'ట్రంప్ అబద్ధం చెబుతున్నారని మోదీ బహిరంగా చెప్పాలి'**
వాస్తవ ముప్పును మోదీ సర్కార్ గుర్తించలేకపోతుందని, పాకిస్థాన్ వెనక ఎవరు ఉన్నారనేది చూడలేకపోతుందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ అన్నారు. దేశంలోకి ఉగ్రవాదులు మళ్లీ మళ్లీ ఎలా వస్తున్నారని ప్రశ్నించారు. టీఎంసీ ఎంపీ సాగరికా ఘోశ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రసంగం ఎప్పటిలాగే నాటకీయంగా ఉందని ఆరోపించింది. కానీ, ప్రతిపక్షాల ప్రశ్నలకు ఒక్క సమాధానం కూడా ఇవ్వలేదని అన్నారు. ట్రంప్ అబద్ధం చేబుతున్నారని మోదీ బహిరంగా చెప్పాలని అన్నారు. ప్రధాని మోదీ ప్రసంగంలో చైనా పేరే చెప్పలేదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గోగోయి తెలిపారు. అమిత్ షా ఉదయం చెప్పింది, మోదీ రాత్రికి పునరావృతం చేశారని కాంగ్రెస్ ఎంపీ

## తమిళనాడు బిజేపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ



**న్యూఢిల్లీ :** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ప్రముఖ సినీనటి ఖుష్బూ సుందర్ నియమితుల య్యారు. ఆమె నియామకాన్ని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నయి నార్ నాగేంద్రన్, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదం తెలపడంతో అధికారిక ప్రకటన వెలువడింది. కుష్బూ సుందర్ 2020 అక్టోబర్ 12న కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరారు. ఆమె గతంలో జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా కూడా పని చేశారు.

## 127 ఏళ్ల అనంతరం.. భారత్‌కు బుద్ధుడి పవిత్ర అవశేషాలు



న్యూఢిల్లీ బ్రిటిష్ హయాంలో భారత్ నుంచి తరలిపోయిన బుద్ధుని పవిత్ర అవశేషాలను .. 127 ఏళ్ల తర్వాత స్వదేశానికి తిరిగి తీసుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దేశ సాంస్కృతిక వారసత్వానికి సంతోషకర మైన రోజుగా పేర్కొన్నారు. 1898లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని పిపర్‌హవా ప్రాంతంలో చేపట్టిన తవ్వకాల్లో బయటపడిన ఆ పవిత్ర అవశేషా లను.. వలస పాలన సమయంలో మన దేశం నుంచి తరలించా రని గుర్తుచేశారు."బుద్ధుని పవిత్ర 'పిపర్‌హవా' అవశేషాలు 127 ఏళ్ల తర్వాత తిరిగి భారత్‌కు తీసుకురావడం దేశవాసులందరికీ ఎంతో గర్వకారణం. బుద్ధుడు, ఆయన బోధనలతో దేశానికి ఉన్న అనుబంధాన్ని ఈ పవిత్ర అవశేషాలు చాటిచెబుతున్నాయి. అదేవిధంగా అద్భుతమైన సంస్కృతిని పరిరక్షిం చడం పట్ల మన నిబద్ధతను చాటుతున్నాయి. ఈ అవశేషాలు 1898లో వెలుగులోకి వచ్చాయి. కానీ.. వలసపాలనలో భారత్ నుంచి వేరే ప్రాంతానికి తరలించారు. ఈ ఏడాది ప్రారంభంలో ఓ అంతర్జాతీయ వేలంలో అవి కనిపించాయి. దీంతో వాటిని తిరిగి స్వదేశానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఇందులో భాగమైన వారందరికి అభినందనలు" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. పిపర్‌హవా ప్రాజెక్టు వెబ్‌సైట్ వివరాల ప్రకారం.. 1898లో యూపీలో భారత్- నేపాల్ సరిహద్దు సమీపంలోని పిపర్‌హవాలో ఓ పురాతన బౌద్ధ స్తూపం తవ్వకాల సమయంలో పెద్ద రాతిపెట్టెలో కొన్ని అవశేషాలు బయటపడ్డాయి. ఇందులో గౌతమ బుద్ధునికి చెందినవిగా భావిస్తున్న అస్థి అవశేషాలు, పేటికలు, బంగారు ఆభరణాలు, రత్నాల వంటివి ఉన్నాయి.

# నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్16



**షార్ నుంచి 'నైసార్' ప్రయోగం సక్సస్**

**తిరుపతి :** తిరుపతి జిల్లాలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్-షార్ నుంచి జీఎస్ఎల్‌వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. నాసా, ఇస్రో సింథటిక్ ఎపెర్చర్ రాడార్ ఉపగ్రహాన్ని ఇది మోసుకెళ్లింది. జీఎస్ఎల్‌వీ బయలుదేరిన 18.59 నిమిషాలకు 747 కిలోమీటర్ల ఎత్తులో 2,392 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం విడిపోనున్నట్లు ఇస్రో ఇదివరకు తెలిపింది. ఇస్రో-నాసా కలిసి ప్రయోగించిన తొలి ఉపగ్రహం ఇదే. అత్యంత ఖరీదైన ఉపగ్రహంగానూ నిలిచింది. దీని కోసం నాసా 1.16 బిలియన్ డాలర్లను సమకూర్చగా.. భారత్ 90 మిలియన్ డాలర్లను ఇచ్చింది. అంతరిక్షంలో ఇప్పటివరకు చేర్చిన అత్యంత శక్తిమంతమైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లలో ఒకటిగా ఇది నిలవనుంది.

# వర్మ ప్రవర్తన నమ్మశక్యంగా లేదు

**జస్టిస్ వర్మపై సుప్రీంకోర్టు అసహనం**
**-రాజ్యంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని నిలదీత**



**న్యూఢిల్లీ :** ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన ఘటనలో అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని జస్టిస్ యశ్వంత్ వర్మ పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. రాజ్యాంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని, దీనిపై ముందే సవాల్ చేయాల్సిందని పేర్కొంది. జస్టిస్ వర్మ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. నోట్ల కట్టలు దొరికిన వ్యవహారంలో త్రిసభ్య విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ జస్టిస్ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ వర్మ తరఫు వాదించిన న్యాయవాది కపిల్ సిబల్, న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఆయన తొలగింపు ప్రక్రియ విధానం ప్రమాదకర ఉదాహరణగా నిలిచిపోతుందని అన్నారు. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. జస్టిస్ వర్మ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని పేర్కొంది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు దానిపై చర్య తీసుకునే హక్కు భారత ప్రధాన న్యాయమూర్తికి ఉంటుందని జస్టిస్ దత్తా ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. దీనిపై ముందుకు సాగాలా? వద్దా? అనేది రాజకీయ నిర్ణయమని, కానీ న్యాయవ్యవస్థ ప్రక్రియను అనుసరించిందని సమాజానికి సందేశం పంపాలని పేర్కొంది. ఈ పిటిషన్‌కు సంబంధించిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం రిజర్వ్ చేసింది.అంతకుముందు సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, పలు ప్రశ్నలు సంధించింది. విచారణ పూర్తయి నివేదిక విడుదలయ్యే వరకు జస్టిస్ వర్మ ఎందుకు వేచి ఉన్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కమిటీ నియామకం జరిగినపుడు సుప్రీంకోర్టుకు ఎందుకు రాలేదని, అలాగే విచారణ కమిటీ ముందు ఎందుకు హాజరయ్యారని కూడా అడిగింది. సుప్రీంకోర్టు వెబ్సైట్లో ఉంచిన వీడియోను తొలగించాలని ఆశ్రయించారా? అంటూ వర్మ తరఫున న్యాయవాది కపిల్ సిబల్ను బెంచ్ నిలదీసింది. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలు ఆర్పేందుకు వెళ్లిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ10 రోజుల పాటు సుదీర్ఘంగా 55 మంది సాక్షులను విచారించింది. వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఫలితంగా రాజీనామా చేయాల్సిందిగా జస్టిస్ వర్మకు సీజేఐ సూచించగా, ఆయన తిరస్కరించారు. దీని ఆధారంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా యశ్వంత్ వర్మకు అభిశంసనకు సిఫార్సు చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.ట్రంప్ మాటలు అబద్ధమని ఎందుకు చెప్పరు

## కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు ప్రేలాపనలేంటి?

**తాను కీలక పాత్ర పోషించానని పదే పదే చెపుతున్నా ఖండించరా?**
**ఆపరేషన్ సిందూర్పై లోక్సభలో చర్చలో రాహుల్ గాంధీ ప్రశ్నల వర్షం**



**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పలేకపోతున్నారని కాంగ్రెస్ విమర్శించింది. భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంప్ దాదాపు 30సార్లు చెప్పిన నేపథ్యంలో దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆపరేషన్ సిందూర్పై లోక్సభలో చర్చ సందర్భంగా ట్రంప్ ప్రస్తావన తీసుకురాలేదని లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు. కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ చెప్పలేరని, అలా చేస్తే ట్రంప్ సత్యాన్ని బయటపెడతారని లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. "ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి చెప్పలేదు. అక్కడ ఏం జరిగిందో స్పష్టంగా ఉంది. ఆయన ట్రంప్ అబద్ధం ఆడుతున్నారని చెప్పలేకపోతున్నారు. అది అందరికీ తెలుసు. అదే వాస్తవం. ట్రంప్ చెప్పేది అబద్ధమని చెబితే, ఆయనే బహిరంగంగా నిజం చెబుతారు. అందుకే ప్రధాని ఏం చెప్పలేకపోతున్నారు." అని రాహుల్ అన్నారు. వాణిజ్య ఒప్పందం కోసం భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ స్పష్టం చేసి ఉండాల్సిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అబద్ధం చెబుతున్నారని తెలిపేందుకు ప్రధాని మోదీకి ధైర్యం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ విషయంలో ఏదో అనుమానంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని తాము ఎప్పుడూ అంగీకరించలేదని, అది ఇప్పటికీ ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అలాంటిది దీనిని వారు ఎందుకు అంగీకరించారని, ఇందుకు గల కారణాలు ఏంటో వారు దేశానికి చెప్పాలని ఖర్గే ప్రశ్నించారు. "మోదీ తన రెండు గంటల ప్రసంగంలో ఒక్కసారి కూడా ట్రంప్ పేరును ప్రస్తావించలేదు. 'ట్రంప్ అబద్ధం చెబుతున్నారు, అలాంటి అర్థంలేని విషయాలను మేము సహించము' అని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించి, దేశ ప్రతిష్టను వక్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పి ఉండాలి." అని ఖర్గే అభిప్రాయపడ్డారు.
అంతకుముందు మంగళవారం ఆపరేషన్ సిందూర్పై చర్చ సందర్భంగా మాట్లాడిన రాహుల్ గాంధీ, ప్రధాని మోదీకి పలు ప్రశ్నలు సంధించారు. "ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపానని డొనాల్డ్ ట్రంప్ 29 సార్లు చెప్పారు. ఒకవేళ ఆయన అబద్ధం చెప్పి ఉంటే అదే విషయాన్ని సభకు వచ్చి ప్రధానిని చెప్పమనండి. ఆయనకు( ప్రధాని మోదీ) ఇందిరాగాంధీలా ధైర్యం ఉంటే సభకు వచ్చి డొనాల్డ్ ట్రంప్ అబద్ధాలు ఆడుతున్నారని చెప్పమనండి. యుద్ధ విమానాలు కోల్పోలేదని చెప్పమనండి. ఇందిరాగాంధీలో 50 శాతం ధైర్యం ఉన్నా ఈ విషయాలన్నీ సభలో చెప్పమనండి." అని అడిగారు.

# ప్రధానికి సింధూరం విలువ తెలుసా..

**రాజ్యసభలో నిప్పులు చెరిగిన రేణుకా చౌదరి**



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. బుధవారం రాజ్యసభ లో ఆపరేషన్ సిందూర్‌పై అధికార, విపక్ష పార్టీ మధ్య వాడివేడి చర్చ జరిగింది. అయితే, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ ఆపరేషన్ సిందూర్‌పై చర్చను మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభించారు. అనంతరం హౌస్ లీడర్ జేపీ నడ్డా పాక్‌పై భారత సైన్యం అటాక్, పహల్గాం టెర్రర్ అటాక్, దాడికి పాల్పడిన ఉగ్రవాదులు హతమైన విషయాలపై ప్రసగించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సభ్యురాలు ఆపరేషన్ సిందూర్‌పై రేణుకా చౌదరి మాట్లాడుతూ.. ప్రధానిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎనిమిది దేశాల్లో చక్కర్లు కొట్టొచ్చారు.. కానీ, పహల్గామ్ ఉగ్రదాడిలో బాధితులను కలిసేందుకు మాత్రం ప్రధాని నరేంద్ర మోడీకి సమయం లేదా అని ఫైర్ అయ్యారు. ఇంతటి విషాదం జరిగి మృతుల కుటుంబాలు షాక్‌లో ఉంటే వారిని పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. అసలు ప్రధానికి ఆడబిడ్డ నుదుటిపై ఉన్న సింధూరం విలువ తెలుసా అని ప్రశ్నించారు. పహల్గాం టెర్రర్ అటాక్‌పై ఎవరికీ జవాబుదారీతనం లేకుండా పోయిందని రేణుకా చౌదరి రాజ్యసభలో అధికార పక్షంపై మండిపడ్డారు.

# భారత సైన్యం 'ఆపరేషన్ శివశక్తి

**నియంత్రణ రేఖ వెంబడి భద్రతాదళాలు- ఉగ్రవాదుల మధ్య భీకర కాల్పులు**
**ఇద్దరు ఉగ్రవాదులు హతం ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం**

**న్యూఢిల్లీ :** భారత సైన్యం జమ్మూ కశ్మీర్ లోని పూంచ్ సెక్టార్‌లో ఈ రోజు ఉదయం.. రాష్ట్ర పోలీసులు, పౌర నిఘా విభాగాలతో కలిసి 'ఆపరేషన్ శివశక్తి ని ప్రారంభించారు. ఈ ప్రత్యేక ఆపరేషన్ పై రక్షణ శాఖ అధికారి కీలక వివరాలు ప్రకబుధవారం తెల్లవారుజామున నియంత్రణ రేఖ వెంబడి భద్రతాదళాలు- ఉగ్రవాదుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. దీని ఫలితంగా ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు అనంతరం జరిపిన తనిఖీల్లో పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు లభించాయి. భద్రతా దళాల వేగవంతమైన, సమన్వయం, నిర్ణయాత్మక చర్య భారీ ఎటాక్ నుంచి తప్పించింది. భారత సైన్యం స్వాధీనం చేసుకున్న వాటిలో.. మందుగుండు సామాగ్రి తో కూడిన రెండు అస్సాల్ట్ రైఫిల్స్, మందుగుండు సామాగ్రి తో కూడిన ఒక పిస్టల్, హ్యాండ్ గ్రెనేడ్లు, రెండు ఇంప్రూవైజ్డ్ పేలుడు పరికరాలు, మందులు, కమ్యూనికేషన్ పరికరం, ఇతర లాజిస్టిక్ వస్తువులు ఉన్నాయి. ఆ ప్రాంతంలో ఇంకా ఉగ్రవాదులు లేరని నిర్ధారించుకోవడానికి పరిసర ప్రాంతాల్లో ఆపరేషన్ కొనసాగుతోందని ఈ సందర్భంగా జమ్మూలోని రక్షణ శాఖ అధికారి మీడియాకు తెలిపారు.



## నిసార్ ప్రయోగం విజయవంతంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: (శ్రీహరికోట)లోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి నిసార్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్వీ - ఎఫ్ 16 ప్రయోగం విజయవంతమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ విజయం భారత అంతరిక్ష పరిశోధన ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుందని సీఎం అన్నారు. అమెరికాకు చెందిన నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ సహకారంతో చేపట్టిన ఈ మిషన్ విజయం అంతరిక్ష పరిశోధన చరిత్రలో మహత్తరమైన ఘట్టమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఇస్రో, నాసా సంయుక్తంగా చేపట్టిన ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్ ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన జి ఎస్ ఎల్ వి - 16 ప్రయోగం చారిత్రాత్మక పురోగతికి నిదర్శనం అని పేర్కొన్నారు. నిసార్ ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ అంతర్జాతీయ శాస్త్రీయ సహకారంలో ముందడుగు అని, ఇందులో భారతీయ శాస్త్రవేత్తల పనితీరు గర్వకారణమని ముఖ్యమంత్రి కొనియాడారు.

## మెడికల్ ఆఫీసర్ల తుది ఎంపిక జాబితా విడుదల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:కాంట్రాక్టు పద్ధతిలో ఎంపిక అయిన మెడికల్ ఆఫీసర్ పోస్టుల తుది ఎంపిక జాబితాను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల కోసం విడుదల చేశారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా కలెక్టర్ అధికారిక వెబ్సైట్లో పొందుపరిచారు. ఎంపికైన అభ్యర్థులు తగిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సెలింగ్కు హాజరుకావలసిందిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి సూచించారు. కౌన్సెలింగ్ 01-08-2025 ఉదయం 11:00 గంటలకు ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసు కాంప్లెక్స్, అంటపల్లి, మొదటి అంతస్తు, ఎఫ్1, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించబడుతుంది.



## జీఎస్టీ ఎగవేతలకు బ్రేక్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వస్తు, సేవల పన్నుకు (జీఎస్టీ) సంబంధించి ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచించారు. జీఎస్టీ పరిధిలోని సంస్థలు సక్రమంగా పన్ను చెల్లించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో చెల్లింపుదారులకు సంబంధించి అనుమానాలు, సందేహాల నివృత్తికి కాల్సెంటర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సెంటర్ నిర్వహణలో ఏఐను వినియోగించుకోవాలని సూచించారు. జీఎస్టీ, ఇతర పన్నుల విషయంలో పొరుగు రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేసి మేలైన విధానాలను స్వీకరించాలన్నారు. పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాలయాల్లో అన్ని రకాలుగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేపు ఆందోల్లో మీనాక్షి నటరాజన్ పర్యటన విజయవంతం చేయాలి

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అందోల్ నియోజక వర్గంలో ఆగష్టు 1, 2 వ తేదీలలో ఎఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటనను విజయవంతం చేయటం పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా క్షేత్ర స్థాయి లో ముందస్తు ఏర్పాట్లను కార్యకర్తలతో కలసి పరిశీలించారు.

తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటనలో భాగంగా చేపట్టనున్న పాదయాత్ర లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న కార్యకర్తలకు అవసరమైన ఏర్పాట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు. అందోల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను పరిశీలించారు. మీనాక్షి నటరాజన్ గారి పర్యటనలో ఆగష్టు 2న అందోల్ పట్టణం లో నిర్వహించే శ్రమదానం కార్యక్రమ ఏర్పాట్లు , కార్యకర్తలతో ముఖాముఖీ సమావేశం ఏర్పాట్ల పై ముఖ్య నాయకులతో చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ మంత్రి ముఖ్య నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ , ముఖ్య నాయకులు సురేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి , పార్టీ మండల అధ్యక్షులు డాకూర్ మధుసూదన్ రెడ్డి , నరేందర్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , మాజీ కౌన్సిలర్లు చిట్టిబాబు , సత్యనారాయణ , శంకర్ , యువనాయకులు పృథ్వి రెడ్డి , వినయ్ గౌడ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్పై బిజెపి ప్రభుత్వం నమ్మకద్రోహం

- మోడీకి మింగుడు పడని రాహుల్, ప్రియాంక ప్రశ్నలు
- కాంగ్రెస్ పెద్దల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని మోడీ
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: ఆపరేషన్ సింధూర్ విషయంలో భారత దేశానికి బిజెపి ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. ఈ విషయంపై రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ప్రశ్నిస్తే బిజెపి ప్రభుత్వానికి మింగుడు పడటం లేదని,మోదీకి తెలియని కోపం వస్తుందన్నారు. నమ్మకద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా ఆపరేషన్ సింధూర్ యుద్ధం పై న్యాయం చేయాలని భారతదేశ ఆత్మగౌరవాన్ని కాపాడాలని రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ కోరారు. డోనాల్డ్ ట్రంప్ యుద్ధం ఆపమంటే మేము ఆపలేదని ప్రధానమంత్రి మోడీ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ట్రంప్ అబద్ధాలు చెప్తున్నాడని మోదీకి ప్రకటించే దమ్ముందా అని రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. పార్లమెంట్ సమావేశంలో కాంగ్రెస్ పెద్దలు అడిగిన ప్రశ్నలకు ప్రధానమంత్రి మోడీ సమాధానం చెప్పలేకపోయారు. ఆపరేషన్ సింధూర్ విషయంలో అడిగే ప్రశ్నల కు మోడీకి తెలియని భయం పట్టుకుంది. ఇప్పటికైనా భారత దేశ ఆత్మగౌరవానికి సంబంధించి ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా న్యాయం చేసే విధంగా పోరాటం చేయాలన్నారు.

## డాక్టర్ శ్రీనివాస్ కావేటికి మూడు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అంతర్జాతీయ గుర్తింపు పరంగా ఒక చారిత్రాత్మక సంవత్సరంలో ప్రముఖ న్యాయ నిష్ణాతులు మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ శ్రీనివాస్ కావేటి, అంతర్జాతీయ మానవ హక్కులు, న్యాయ సంస్కరణలు, ప్రపంచ న్యాయ వాదానికి చేసిన విశేష కృషికి గాను 2025లో మూడు ప్రతిష్టాత్మక ప్రపంచ పురస్కారాలతో సత్కరించబడ్డారు.నెల్సన్ మండేలా అవార్డు ఆక్స్ఫర్డ్, యునైటెడ్ కింగ్డమ్ నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా యునైటెడ్ కింగ్డమ్లోని ఆక్స్ఫర్డ్లో జరిగిన అధికారిక కార్యక్రమంలో డాక్టర్ కావేటికి నెల్సన్ మండేలా అవార్డును ప్రదానం చేశారు. న్యాయ సమానత్వం, రాజ్యాంగ సంస్కరణలు, అట్టడుగు వర్గాలకు న్యాయం అందించడంలో ఆయన నాయకత్వానికి గుర్తింపుగా, ఆక్స్ఫర్డ్ లార్డ్ మేయర్, కౌన్సిలర్ లుబ్నా అర్షద్ ఈ అవార్డును అందజేశారు. మండేలా పేరు మీద గౌరవించబడటం న్యాయం, గౌరవం కోసం జరిగే నిరంతర పోరాటాన్ని గుర్తుచేస్తుంది. ఈ అవార్డు సమానత్వం, మానవ హక్కుల విలువల పట్ల నా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని డాక్టర్ కావేటి తన స్వీకార ప్రసంగంలో అన్నారు. లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్, వాషింగ్టన్, డి.సి. 2025 ప్రథమార్ధంలో, వాషింగ్టన్, డి.సి.లోని లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్లో నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ. వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ ఇండియా ద్వారా డాక్టర్ కవేటికి ఇండియన్ ఓవర్సీస్ అవార్డును ప్రదానం చేశారు. చట్టం, దౌత్యం, అభివృద్ధి, మానవ సంక్షేమ రంగాలలో భారత ప్రవాసుల ప్రభావవంతమైన కృషికి ఈ గుర్తింపు లభించింది.అలాగే గ్లోబల్ కాన్ఫెడరేషన్ ఫర్ ప్రమోషన్ అండ్ డెవలప్మెంట్, ఇంక్. నుండి లభించింది. ఇది 2021 నుండి ఐక్యరాజ్యసమితి ఆర్థిక మరియు సామాజిక మండలితో ప్రత్యేక సలహా హోదాను కలిగి ఉన్న ఒక అంతర్జాతీయ సంస్థ. సుస్థిర న్యాయ అభివృద్ధి, విధానపరమైన వాదన, సామర్థ్యాల పెంపులో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా, డాక్టర్ కావేటిని న్యాయ సాధికారతకు ప్రపంచ రాయబారిగా అధికారికంగా గుర్తించారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను, ముఖ్యంగా శాంతి, న్యాయం, బలమైన సంస్థల రంగాలలో సాధించడానికి ఆయన కృషి చాలా ముఖ్యమైనదని ఈ సమాఖ్య అభినందించింది. డాక్టర్ శ్రీనివాస్ కావేటి అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, రాజ్యాంగ అక్షరాస్యత, న్యాయ సంస్కరణల రంగాలలో ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడే వ్యక్తి. ఆయన కృషి న్యాయ వ్యవస్థలు, ఖండాలను దాటి, న్యాయ విద్య, సంస్థాగత సంస్కరణలు , న్యాయ సదుపాయం ద్వారా సమాజాలకు సాధికారత కల్పిస్తుంది. ఆయన తరచుగా ప్రపంచ వేదికలపై పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రజాస్వామ్య విలువలు, సమ్మిళిత పాలన కోసం వాదిస్తారు.

# లిక్కర్ కేసులో రూ.11 కోట్లు సీజ్

- ఏపీ లిక్కర్ కేస్ హైదరాబాద్లో హైడ్రామా ● వైయస్సార్ ప్రభుత్వం హయాంలో లిక్కర్ కుంభకోణం
- తీగ లాగితే డొంక కదిలిన చందంగా బయటపడ్డ భారీ నగదు ● హైదరాబాద్ శివారులో పట్టుబడిన 11 కోట్లు
- ఏ ఫోర్గా ఉన్న పురుషోత్తంను అదుపులోకి తీసుకున్న పోలీసులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏపీ లిక్కర్ కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది.బుధవారం ఉదయం హైదరాబాద్ శివారు ప్రాంతంలో పట్టుబడిన రూ. 11 కోట్లను సిట్ అధికారులు సీజ్ చేశారు. ఈ మేరకు విజయవాడ ఏసీబీ కోర్టు లో మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు బ్యాంకు, ట్రెజరీలో డిపాజిట్ చేస్తామని వెల్లడించారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం భారీగా నగదు పట్టుబడటం ఆ పార్టీ నేతలను కంగు తినిపిస్తోంది. ఈ కుంభకోణంలో ఏ-40గా ఉన్న పురుషోత్తం వరుణ్ కుమార్ను సిట్ పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. మద్యం కుంభకోణం కేసు నమోదైన తర్వాత ఈ కేసులో కీలక వ్యక్తులు వరుణ్ను దేశం దాటించేసినట్లు సమాచారం. అప్పటి నుంచి విదేశాల్లో ఉంటున్న వరుణ్కుమార్పై లుకౌట్ నోటీసుతోపాటు న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంటు కూడా జారీ చేసింది. తమ దర్యాప్తులో భాగంగా వరుణ్ ప్రమేయాన్ని గుర్తించిన సిట్ అతని నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తోంది. ప్రాథమికంగా పురుషోత్తం వరుణ్కుమార్ ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్లో 11 కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. గత ఏడాది జులై, ఆగస్టు నెలల్లోనే వరుణ్ విదేశాలకు పారిపోయాడు. సికింద్రాబాద్కు చెందిన వరుణ్కుమార్ ఇంజనీరింగ్ చదివాడు. హైదరాబాద్లోని ఓ కాఫీ షాపులో నెలకు రూ.32,000 వేతనంతో పని చేశాడు. ప్రవాసాంధ్రుడైన ఓ వైద్యుడి ద్వారా రాజ్ కెసిరెడ్డి బృందం మద్యం కుంభకోణం ఉచ్చులోకి వరుణ్ను దించింది. పుదుచ్చేరిలోని లీలా డిస్టిలరీస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి వరుణ్ కుమార్ను ఏపీ ఆపరేషన్స్ హెడ్గా నియమించి, అతని పేరిట వందల కోట్ల రూపాయలు కొల్లగొట్టింది. దర్యాప్తులో దీనికి సంబంధించిన పక్కా ఆధారాలు లభించడంతో సిట్ అధికారులు వరుణ్ను నిందితునికిగా చేర్చారు. తమిళనాడులోని ఎస్ఎన్జే షుగర్స్ అండ్ ప్రొడక్ట్స్ సంస్థకు సంబంధించిన డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్లను రాజ్ కెసిరెడ్డి బెదిరించి వారి అనుబంధ సంస్థ అయిన లీలా డిస్టిలరీస్ను తన గుప్పిట్లో పెట్టుకున్నారు. లీలా డిస్టిలరీస్తో ఆథరేజేషన్ ఇప్పించి వరుణ్ కుమార్ను ఆ కంపెనీకి ఏపీ ఆపరేషన్స్ హెడ్గా నియమించారు. అతని పేరిట బ్యాంకు ఖాతా తెరిపించి, 10 కోట్ల రూపాయల వరకు చెక్ పవర్ కల్పించారు. సొంతంగా మద్యం తయారు చేసే కనీస మౌలిక సదుపాయాలు లేని లీలా డిస్టిలరీస్కు ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ నుంచి భారీగా మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారు. ఏకంగా రూ.459 కోట్లు జమ: 2020 జూన్ నుంచి 2024 మార్చి మధ్య 21 నెలల్లో బెవరేజెస్ కార్పొరేషన్ ఈ సంస్థ ఖాతాలో ఏకంగా రూ.459 కోట్లు జమ చేసింది. ఈ వ్యాపార పరిమాణం అసాధారణంగా ఉన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. అంతేకాదు ఈ డబ్బంతా వెంటవెంటనే వేర్వేరు ఖాతాల్లోకి మళ్లిపోయింది. వాటిని విశ్లేషించిన సిట్ అధికారులు –అందులో అత్యధిక శాతం కల్పిత కంపెనీలతో నిర్వహించిన లావాదేవీలుగా గుర్తించారు. ఈ తరుణంలోనే వరుణ్కుమార్ను నిందితునిగా చేర్చారు. విదేశాల నుంచి వచ్చిన వరుణ్కుమార్ను సిట్ తమ అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తోంది. వరుణ్ విప్పే గుట్టు మరెన్ని కట్లపాములను బయటకు తీసుకొస్తుందో అనేది చర్చనీయాంశంగా మారింది. లీలా డిస్టరీస్ ద్వారా 453.97 కోట్ల రూపాయల వరకు మద్యం కొనుగోళ్లకు జమ కాగా వెనక్కి 62 కోట్ల రూపాయల వరకు ముడుపులుగా వచ్చాయని సిట్ తమ తొలి ఛార్జిషీటులో ప్రస్తావించింది. ఎస్ఎన్జే షుగర్స్ అనుబంధ సంస్థ ఈ లీలా డిస్టరీస్. లీలాస్ బ్రిలియెంట్ బ్లెండ్ సుపీరియర్ గ్రెయిన్ విస్కీ, బ్రిటీష్ ఎంపైర్ ప్రీమియం మెచ్యూర్డ్ బ్రాండ్లు ఇక్కడ తయారు చేయించారు. అయితే హైదరాబాద్ శివారులో లభ్యమైన రూ. 11 కోట్లు ఎవరివి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు ఈ డబ్బులతో తనకు సంబంధం లేదని నిందితుడు కేసిరెడ్డి అంటున్నారు. మరో నిందితుడు వరణ్ ఇచ్చిన సమాచారం పేరుతో సిట్ అధికారులు దూకుడు పెంచారు. హైదరాబాద్ శివారు ప్రాంతంలో సోదాలు నిర్వహించారు. దీంతో రూ. 11 కోట్ల ఉంచిన గుట్టు రట్టు అయింది. ఈ డబ్బులు వైసీపీకి చెందిన వాళ్లవేనని సిట్ అనుమానిస్తున్నారు. దీంతో కేసులో మరింత దూకుడు పెంచేందుకు సిట్ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో రూ. 11 కోట్ల నగదుపై కోర్టు ఆదేశాలు ఎలా ఉంటాయోననే ఉత్కంఠ నెలకొంది. కాగా ఏపీ లిక్కర్ కేసు వ్యవహారం లో వైసీపీ కీలక నేతలకు నిద్ర పట్టడం లేదు.

# నేడు తేలనున్న 10 మంది ఎమ్మెల్యేల భవితవ్యం

### ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్పై నేడు సుప్రీం తుది తీర్పు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేల భవితవ్యం ఎట్టకేలకు తేలనుంది. ఆ పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ ముగిసింది. ఇప్పటికే పలుమార్లు ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం ఎమ్మెల్యేల అనర్హతపై రేపు తుది తీర్పును వెలువరించబోతోంది. కాగా, తెలంగాణ స్పీకర్ కార్యదర్శి తరఫున న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపించారు. కౌశిక్ రెడ్డి తరఫున ఆర్యామ సుందరం వాదించారు. అనంతరం ఇరు పక్షాల వాదనలను ముగించిన సుప్రీంకోర్టు ఏప్రిల్ త్రీన తీర్పును రిజర్వులో చేసింది.గత విచారణలో అభిషేక్ మనుసింఘ్వీ తన వాదనలను వినిపిస్తూ.. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని కోర్టు దృష్టికి ఆయన తీసుకెళ్లారు. దీనిపై జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటని సింఘ్వీని ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందని.. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత వారి తీరు పూర్తిగా మారిపోతోందని కామెంట్ చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా అసెంబ్లీలో సీఎం రేవంతడ్డి మాట్లాడిన మాటలను కౌశిక్రెడ్డి తరఫు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి ప్రస్తావించారు. ఉప ఎన్నికలు రావు.. స్పీకర్ తరఫున కూడా చెబుతున్నా అంటూ ఆయన వ్యాఖ్యానించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని అన్నారని చెప్పారు. దీనిపై జస్టిస్ గవాయ్ స్పందిస్తూ సీఎం కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా.. ఆయన అలా వ్యవహరిస్తే ఎలా అని ధర్మాసనం సీరియస్ అయింది. ఇక అభిషేక్ మనుసింఘ్వీ కలుగజేసుకుని ప్రతిపక్షం నుంచి అంతకుమించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లగా... సీఎం మాటలు కోర్టు ధిక్కారం కింద తీసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ గవాయ్ కామెంట్ చేశారు. తాము సంయమనం పాటిస్తున్నామని.. మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలన్నారు.

# 42% రిజర్వేషన్ పోరాటం బీసీల ఆత్మగౌరవ యాత్ర

- వకుళాభరణం ఒక నిబద్ధత బీసీల ఉద్యమ నేత, దిక్సూచి ● లోతైన అధ్యయనం విశ్లేషణాత్మక మార్గం ● తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్,మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: డా. వకుళాభరణం సుప్రీంకోర్టు, వివిధ రాష్ట్ర హైకోర్టుల తీర్పులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, మండల్ కమిషన్ సహా ప్రముఖ బీసీ కమిషన్ నివేదికలు, సిఫార్సులపై లోతైన విశ్లేషణలు చేసి ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నారు. ఆయన రచనలు, సమయానుకూలమైన ఇంటర్వ్యూలు, పత్రికలకు అందించిన విశ్లేషణాత్మక వ్యాసాలు బీసీ ఉద్యమానికి మేధోబలం ఇస్తున్నాయి. డేటా లేకుండా రిజర్వేషన్లు ఊహాగానాలే శాస్త్రీయ సర్వేలు తప్పనిసరి అనేది ఆయన తరచుగా చేసే వ్యాఖ్య.

చారిత్రక సిఫారసులు నేటి అమలు

డా. వకుళాభరణం తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్గా ఉన్నప్పుడు రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వేను విస్తృతంగా చేపట్టాలని సిఫారసు చేశారు. ఆ సిఫారసుల ప్రకారమే రేవంత్ ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టడం ఒక చారిత్రక ఘట్టం.

మార్గదర్శకాలు చరిత్ర నుంచి నేటి వరకు

డా. వకుళాభరణం తరచుగా మండల్ కమిషన్, అంబశంకర్ కమిషన్, పి.ఎస్.కృష్ణన్ నివేదిక వంటి చారిత్రక పత్రాలను ప్రస్తావిస్తూ, బీసీ హక్కుల సాధనలో అవి చూపిన మార్గదర్శకాలను సులభంగా ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తారు. ఇవి ఆయన దృష్టిలో కేవలం పాత నివేదికలు కాదు నేటి ఉద్యమానికి మార్గదర్శకాలు, భవిష్యత్తు పోరాటాలకు పునాదులు

డా. వకుళాభరణం మాటల్లో మార్గదర్శనం

సామాజిక న్యాయం నినాదాలతో కాదు, చట్టబద్ధ మార్గాలతోనే సాధ్యం.

డేటా లేకుండా రిజర్వేషన్లు ఊహాగానాలే శాస్త్రీయ సర్వేలు తప్పనిసరి.

మండల్ కమిషన్ చూపిన మార్గమే నేటి బీసీ ఉద్యమానికి దిక్సూచి.

ప్రభుత్వాలు తాత్కాలిక నిర్ణయాలు కాకుండా రాజ్యాంగబద్ధ చర్యలే తీసుకోవాలి.

42% ఉద్యమ టైమ్లైన్

2024 నవంబర్డిసెంబర్: తెలంగాణలో సమగ్ర సామాజిక ఆర్థిక రాజకీయ కుల సర్వే

2025 జనవరి: సర్వే నివేదికలు, వర్కింగ్ గ్రూప్ పరిశీలన

2025 మార్చి 17: శాసనసభలో 42% రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం

2025 జూన్: పంచాయతీ రాజ్ చట్టంలో 42% రిజర్వేషన్ల ఆర్డినెన్స్

2025 జూలై: న్యాయ నిపుణుల సలహాలతో సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై చర్చ

ప్ర : తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లు ఎలా వచ్చాయి?

జ : రాష్ట్ర ప్రభుత్వం మార్చి 17, 2025న రెండు బిల్లులు పాస్ చేసింది. కానీ అవి రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండగానే, ఆర్టికల్ 213 ప్రకారం ఆర్డినెన్స్ జారీ చేసి రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది.

ప్ర : ఈ ఆర్డినెన్స్ సరైన పద్ధతిలో జారీ చేయబడిందా?

జ : లేదు. ఆర్డినెన్సు అత్యవసర పరిస్థితులలోనే వాడాలి. బిల్లులు పెండింగ్లో ఉండగా ఇలా చేయడం ప్రజాస్వామ్య చర్చను పక్కనబెట్టడమే.సోషియో ఎకనామిక్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ పొలిటికల్ కాస్ట్ సర్వే అంటే ఏమిటి? పేరుతో ప్లానింగ్ డిపార్ట్మెంట్ నిర్వహించిన ఒక పరిపాలనా సర్వే.

ప్ర : ఈ సర్వే చట్టబద్ధమా?

జ :లేదు. ఆర్టికల్ 340 ప్రకారం ఏర్పడిన స్వతంత్ర కమిషన్ కింద జరగలేదు. కమిషన్స్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ కింద కూడా దీని చట్టబద్ధ రక్షణ లేదు.

ప్ర : లో ప్రధాన లోపాలు ఏమిటి?

జ :సర్వే విధానం శాస్త్రీయంగా లేదు. ప్రజలతో సంప్రదింపులు జరపలేదు. నివేదికను అసెంబ్లీలో టేబుల్ చేయలేదు. డేటా, సిఫార్సులు ప్రజా చర్చకు రాలేదు.

ప్ర : జస్టిస్ సుధర్శన్ రెడ్డి వర్కింగ్ గ్రూప్ పాత్ర ఏమిటి?

జ :ఈ గ్రూప్ డేటాను పరిశీలించింది. కానీ ఇది కేవలం ప్రభుత్వ ఉత్తర్వులకే పరిమితం. ఆర్టికల్ 340లో చెప్పినట్టుగా స్వతంత్ర చట్టబద్ధ కమిషన్ స్థాయి అధికారాలు దీనికి లేవు.

ప్ర :సుప్రీంకోర్టు ఈ విషయంపై ఏమని చెప్పింది?

జ :వికాస్ కిష్రనావు గవ్లీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర (2021) కేసులో మూడు ముఖ్య నిబంధనలు చెప్పింది:

వెనుకబడిన వర్గాల గుర్తింపు స్వతంత్ర చట్టబద్ధ కమిషన్ ద్వారానే జరగాలి.

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50% మించరాదు; మించాలంటే ప్రత్యేక కారణాలు చూపాలి.

50% మించడానికి దృఢమైన గణాంక ఆధారాలు ఉండాలి.

ప్ర : తెలంగాణ ఈ మార్గదర్శకాలను పాటించిందా?

జ :లేదు. స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయలేదు. 50% దాటడానికి ప్రత్యేక కారణాలు, గణాంక ఆధారాలు చూపలేదు.

ప్ర: ఇతర రాష్ట్రాలు ఎలా ముందుకు వెళ్లాయి?

జ: మహారాష్ట్ర మొదట తప్పు చేసి తర్వాత సరిచేసుకుంది. గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కొత్త కమిషన్లు ఏర్పరచి రిజర్వేషన్లు అమలు చేశాయి.

ప్ర : తమిళనాడు ఉదాహరణ ఎందుకు ప్రత్యేకం?

జ:తమిళనాడు అంబాశంకర్ కమిషన్ ఆధారంగా 69% రిజర్వేషన్లు అమలు చేసి, వాటిని 9వ షెడ్యూల్లో చేర్చి శాశ్వత చట్టబద్ధ రక్షణ పొందింది.

ప్ర: తెలంగాణ రిజర్వేషన్ల భవిష్యత్తు ఏమిటి?

జ:ప్రస్తుత విధానం చట్టపరమైన రక్షణ లేకపోవడంతో న్యాయస్థానాల్లో సవాళ్లను ఎదుర్కోవడం ఖాయం.

ప్ర:నిజమైన బీసీ న్యాయం కోసం ఏం చేయాలి?

జ: ఆర్టికల్ 340 ప్రకారం స్వతంత్ర చట్టబద్ధ కమిషన్ ఏర్పాటు చేయాలి.

ప్రజా భాగస్వామ్యంతో శాస్త్రీయ అధ్యయనాలు జరగాలి.

అసెంబ్లీలో చర్చించి పటిష్టమైన చట్టాలు చేయాలి.

ప్ర:మండల్ కమిషన్ ఎందుకు ఆదర్శం?

జ:మండల్ కమిషన్ శాస్త్రీయ అధ్యయనాలు, ప్రజా వాదనలు, గణాంకాల ఆధారంగా నివేదిక ఇచ్చింది. అందువల్ల దాని సిఫార్సులు శాశ్వత ప్రభావం చూపాయి.సుప్రీంకోర్టు మూడు కఠిన నిబంధనలు

(వికాస్ కిషన్ రావు గవ్లీ వి. స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర 2021)

వెనుకబడిన వర్గాల గుర్తింపు స్వతంత్ర చట్టబద్ధ కమిషన్ ద్వారానే జరగాలి.50% రిజర్వేషన్ పరిమితి దాటితే ప్రత్యేక కారణాలు చూపాలి.దృఢమైన గణాంక ఆధారాలు ఉండాలి.42% రిజర్వేషన్లు శాశ్వతంగా నిలవాలంటే రాజకీయ ప్రదర్శనలు కాకుండా, చట్టబద్ధమైన, శాస్త్రీయమైన, పారదర్శకమైన మార్గంలోనే ముందుకు సాగాలి.ఆర్డినెన్స్ శక్తి రాజ్యాంగ పరిమితులుఆర్టికల్/123 ప్రకారం, అసెంబ్లీ, కౌన్సిల్కు సమావేశాలు లేనప్పుడు, తక్షణ పరిష్కారం అవసరమైన సందర్భాల్లో గవర్నర్ ఆర్డినెన్స్ ఆమోదిస్తారు. అయితే ఈ అనివార్యత అనే పరిమితి న్యాయ సమీక్షకు లోబడి ఉంటుంది. కృష్ణకుమార్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ (2017 3 ఎస్ ఎస్ సి1) తీర్పులో సుప్రీం కోర్టు స్పష్టం చేసింది ఆర్డినెన్సు కేవలం పరిపాలన సౌలభ్యం కోసం వాడకూడదని, అది తాత్కాలికత ముసుగులో చట్టపరమైన శక్తిని కల్పించకూడదని. అంతేకాదు, ఇప్పటికే రాష్ట్రపతికి పంపిన బిల్లులు పెండింగ్లో ఉండగా అదే అంశంపై ఆర్డినెన్స్ జారీ చేయడం రాజ్యాంగ సమీక్షకు లోబడుతుంది. తెలంగాణ పరిస్థితిలో ఇదే ప్రశ్న తలెత్తుతోంది.

నిబద్ధత, నిజాయితీ, కఠోరపరిశ్రమ ఈ మూడు ఒకే వ్యక్తిత్వంలో కలిసిన అరుదైన నాయకుల్లో డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు ఒకరు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం మండే జ్వాలలా పోరాడుతూ వెనక్కి తగ్గని ధైర్యం చూపడం అందరికీ సాధ్యం కాదు. ప్రస్తుతం ఆయన శక్తినంతా 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకే కృషి చేస్తున్నారు. ఇది కేవలం రాజకీయ నినాదం కాదు; బీసీల సామాజిక న్యాయ హక్కుల సాధనకు సాగుతున్న దీర్ఘకాల పోరాటానికి ఒక చిహ్నం. సామాజిక న్యాయం నినాదాలతో కాదు, చట్టబద్ధ మార్గాలతోనే సాధ్యం, అని ఆయన తరచుగా చెబుతారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం

- ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు
- దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డులను నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి, ఆర్డీవో రమణ రెడ్డి,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ .బాలు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నామని,మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం,అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని అన్నారు.చింతపల్లి మండలానికి 1666 నూతన రేషన్ కార్డులు మంజూరు అయినవి అన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం రేషన్ కార్డులు పంపిణీతో పాటు వారికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నాం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేశాం అని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో 2లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేయించడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని 5లక్షల రూపాయల నుండి 10 లక్షల ప్రభుత్వం పెంచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి , తహిసిల్దార్ రమాకాంత్ శర్మ ,వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళలు, రేషన్ కార్డుల లబ్ధిదారులు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రకాష్రాజ్ ఈడీ విచారణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సినీ నటుడు ప్రకాష్రాజ్ ఈడీ విచారణ ముగిసింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో బుధవారం ఆయన్ను ఈడీ ఐదు గంటలపాటు విచారించింది. దీనిపై ఆయన స్టేట్మెంట్ను రికార్డు చేసింది. విచారణలో భాగంగా బెట్టింగ్స్ యాప్స్ నిర్వాహకుల నుంచి డబ్బులు అందలేదని ప్రకాష్రాజ్ తెలిపారు. ఇక నుంచి బెట్టింగ్ యాప్లకు ప్రచారం చేయనన్నారు. కాగా బెట్టింగ్ యాప్ ప్రమోషన్లో భాగంగా ఆయనకు పది రోజుల క్రితం ఈడీ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.


**తెలంగాణ ప్రభుత్వము**
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
సూర్యాపేట జిల్లా
**ఫారం 6**
**(ప్రాథమిక ప్రకటన)**
**(కేంద్ర చట్టము 30/2013 యొక్క సెక్షన్ 11(1) రూల్ 19(1) ననుసరించి కలెక్టర్/సంయుక్త కలెక్టర్/రాజస్వ మండలాధికారి, హుజూర్ నగర్**

**జిల్లా కలెక్టర్, సూర్యాపేట ఫైల్ నెం.G/1820/2025** — **తేది: 28-07-2025**
**రెవెన్యూ డివిజనల్ అధికారి, హుజూర్నగర్**
**ఫైల్ నం. ఎఫ్/1659/2025** — **తేది: 16-07-2025**
**గెజిట్ నెం. 38/2025** — **తేది: 28-07-2025**

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, సూర్యాపేట గారి ప్రొసీడింగ్ సంఖ్య:222/DMFT(T)/HZNR & KDD/E-7018/2024, తేది:13.06.2024 మరియు పంచాయితీ కార్యదర్శి, చింతలపాలెం గారి లేఖ సంఖ్య. గ్రా.పం/18/2025, తేదీ: 26.05.2025 ద్వారా ఇచ్చిన రిక్విజేషన్ ప్రకారం ఈ దిగువ షెడ్యూల్ లో నిర్దిష్ట పరచిన సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం, చింతలపాలెం గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 276/7/3 లోని పట్టా భూమి విస్తీర్ణం: య. 1-00 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తము అనగా చింతలపాలెం గ్రామము నందు షెడ్యూలు కులముల వారికి శ్మశాన వాటిక నిర్మాణం కొరుకు అవసరమైనదని భావించినందున, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు, హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11 (1) అనుసరించి భూసేకరణ నిమిత్తము ప్రాధమిక ప్రకటన జారీ చేయనైనది.

ఇట్టి భూసేకరణ భూములకు భూసేకరణ పునరుపాది పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం 21 ఆఫ్ 2017) ననుసరించి సదరు భూసేకరణ చట్టం 30/2013 చాప్టర్ (2) లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు సెక్షన్ 10A(b) ఆఫ్ ఛాప్టర్- IIIA ప్రకారం ఆహార భద్రత పరిరక్షణ మినహాయింపు ఇవ్వనైనది.

కావున సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండలం, చింతలపాలెం గ్రామ పరిధిలో ఉన్న విస్తీర్ణం: య. 1-00 గుంటల గల భూమి షెడ్యూలు కులముల వారికి శ్మశాన వాటిక నిర్మాణం ఏర్పాటుకు అవసరమైనదని ఈ క్రింద చూపిన విధముగా భూ సేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

**గ్రామం: చింతలపాలెం మండలం: చింతలపాలెం జిల్లా: సూర్యాపేట**

| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | యాజమాన్య పు రకము | భూమి రకము | భూసేకరణకు సేకరించబడు భూమి | పట్టాదారు పేరు ఆసక్తి గల వ్యక్తుల పేరు/చిరునామా | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు /నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | | | 8 |
| 1 | 276//7/3 | పట్టా | ఖుష్కి | 1-00 | తోకల రాంమూర్తి తండ్రి వెంకయ్య | 271 | 276/1 | 276/1 | 276/1 | లేవు |
| | మొత్తము | | | 1-00 | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి భూసేకరణ నిమిత్తము ప్రకటన జారీ చేయనైనది. నియమంలోని సెక్షన్ 11 (1) ప్రకారం సంబంధిత భూ యజమానురాలుకి సరియైన భూ నష్ట పరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి, హుజూర్ నగర్ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, హుజూర్ నగర్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారమ పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశంలోకి ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకోనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టరు, సూర్యాపేట గారి అనుమతి లేకుండా ప్రాధమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకము, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూ సేకరణ విషయంలో సంబంధించిన భూ యజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు రాజస్వ మండల అధికారి, హుజూర్ నగర్ గార్లకు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి యున్నది. ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైన అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసియున్నది.

సం/ **భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, హుజూర్ నగర్**
సం/ **అదనపు కలెక్టర్, సూర్యాపేట**
సం/ **జిల్లా కలెక్టర్, సూర్యాపేట**

**DIPR.Ro.No.431/LA-PP/ADVT/PUB/2025-26**

సృష్టి సరోగసీ వ్యవహారం కారణంగా.. ప్రస్తుతం ఫర్టిలిటీ, ఐవీఎఫ్ పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐవీఎఫ్ టోటల్ ఫెయిల్యూర్సే ఎక్కువగా ఉంటాయా? అందుకే సరోగసీ అనే అడ్డదారుల్లోకి వెళ్తారా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇదిలా ఉంటే సృష్టి బాధితుల గోడు ఏంటి? ఈ విషయంలో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు నమ్రత వాదనలు ఎలాంటివి? అధికారులు ఏమంటున్నారు? మరిన్ని వివరాలలోకి వెళితే...

# వివాదాల బారిన సరోగసీ

## తెలుగు రాష్ట్రాలలో అంతుచిక్కని వ్యవహారం

## లక్షలలో దోచుకున్నారంటున్న బాధితులు

## అనూహ్య విచారణలు ఎదుర్కొంటున్న ఫర్టిలిటీ సెంటర్లు





మాతృత్వ మధురిమలు.. తొమ్మిది నెలలు బిడ్డను మోసి కంటేనే తెలుస్తుంది. ఆ భార్యభర్తలకు ఎక్కడలేని ఆనందం ఉంటుంది. డెలివరీ వరకూ కంటికి రెప్పల కపాడుకుంటారు. ఆ తరువాత కూడా ఆ బేబీని చూసుకోవడంలోనే రోజులు గడిచిపోతాయి. ఇప్పుడు ఆ రోజులు పోయాయి. అందంతా వేరే ప్రపంచం. కానీ ఈ మధ్య కాలంలో ముఖ్యంగా సినీతారలు.. ఉద్యోగస్తులు సరోగసి పద్ధతిని ఎంచుకుంటున్నారు. మొదటి ఇలాంటి పద్ధతి కూడా ఉంటుందా అని చాలా మంది ఆశ్చర్యపోయారు. ఒకరితో మొదలైన ఆ సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తుంది. అసలు ఈ పద్ధతి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఐవిఎఫ్ గర్భదారణ సక్సెస్ రేటు 40 శాతం మాత్రమే

ఇప్పటి వరకూ ఉన్న గణాంకాలను అనుసరించి చెబితే.. ఐవీఎఫ్ క్లినికల్ గర్భదారణల సక్సెస్ రేటు 40 శాతం మాత్రమే. ఇక ప్రత్యక్ష జననాల రేటు 33 శాతానికి మించి లేదు. ఎప్పుడైతే.. ఇది సాధ్యం కాదని తెలుస్తుందో.. సరోగసికి వెళ్లడం ప్లాన్ %దీ% గా చెబుతారు. బేసిగ్గా ప్లాన్ %ూ% ఇదే కానీ.. ఇక్కడొక టెక్నిక్ వాడతారు. వారి వీక్నెస్ ని క్యాష్ చేసుకోడానికి పెద్ద ఎత్తున ట్రై చేస్తారు. ఇందుకంటూ భారీ ఎత్తున ఖర్చవుతుందని చెప్పడం. అక్కడ ఎలాంటి ఖర్చు లేకున్నా.. వీరు దాన్ని అతి పెద్ద విషయంగా భూతద్దంలో పెట్టి చూపించడం జరుగుతుంది. విజయవాడలో ఒక బాధితురాలికి.. ఆమె పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేసుకున్నా.. డబ్బు కోసం ఆమెకంటూ ఒక ప్రాసెస్ స్టార్ట్ చేసి డబ్బు గుంజినట్టు తెలుస్తోంది.

### ఐవీఎఫ్ 90 శాతం ఫెయిల్యూర్సే ఎక్కువ

ఓవరాల్‌గా ఐవీఎఫ్ 90 శాతం ఫెయిల్ కావడమే ఎక్కువ. కారణమేంటంటే ఇందులో అధిక శాతం.. కేసుల్లో పిల్లల కోసం ఎదురు చూసి చూసి 35 ఏళ్ల వయసు దాటాక.. ఇలాంటి ఫర్టిలిటీ కేంద్రాలను ఆశ్రయిస్తారు. వీరిలో మరో కేటగిరి వారు ఉంటారు. వీరు ఎంపిక చేసుకున్న వృత్తి తదితర అంశాల కారణంగా సంతానోత్పత్తికి టైం ఎక్కువ తీసుకుంటారు. ఈ టైమింగే అతి పెద్ద మిస్టేక్. తర్వాతి కాలంలో వీరు ఈ సెంటర్లుకు రాగానే రెండు మూడు సిట్టింగుల తర్వాత వచ్చే మెయిన్ కామెంట్ .. అండాల నాణ్యత లేదని అంటారు డాక్టర్లు.

### రాజస్థాన్ దంపతుల నుంచి రూ.34 లక్షలు వసూలు

ఇదిలా ఉంటే.. కమర్షియల్ సరోగసీ.. అతి పెద్ద తప్పిదం. నేరం కిందకు వస్తుంది. కాబట్టి గర్భాన్నిచ్చేవారు ఒప్పుకోరని మొదలు పెడతారు. ఇక్కడి నుంచి అసలు మోసం మొదలవుతుంది. వీరిని ఒప్పించానికే పది పదిహేను లక్షల ఖర్చవుతుందని అంటారు. నిజానికైతే అంత సీనుండదు. ఇందుకోసం మరో ప్లాన్ వేస్తారు. ప్రస్తుతం సృష్టి కేసు వ్యవహారమే తీసుకుంటే.. రాజస్థాన్ దంపతుల నుంచి వీరు వసూలు చేసిన మొత్తం అక్షరాలా 34 లక్షల రూపాయలు. అయితే గర్భాన్నిచ్చిన సరోగసీ మదర్ కి ఇచ్చింది 90 వేలు. అంటే సుమారు 33 లక్షల మేర నొక్కేసినట్టు తెలుస్తోంది. ఏడాదికి ఒక పది మంది ఇలాంటి వారొస్తే చాలు.. కోటాను కోట్ల రూపాయల కనకవర్షం కురిసినట్టే.

### గ్రామ స్థాయిలో ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ

డబ్బు చేతిలో బాగా ఆడుతుండటంతో.. గ్రామ స్థాయిలో ఉచిత మెడికల్ క్యాంపుల ద్వారా డాటా సేకరణ. ఆపై వారిలో కొందరిని గుర్తించి.. సరోగసీకి ఒప్పుకునేలా చేస్తుంటారు. అలా ఒక కారిడార్ ని క్రియేట్ చేసి పెట్టుకుంటారు. ఇక వీర్య సేకరణలో అసలు వీరి స్టైలే వేరు. ఆరోగ్యకరమైన విధానాల ద్వారా.. ఈ వీర్య సేకరణ విధానమే ఉండదు. వీర్య సేకరణకంటూ కొన్ని నియమాలుంటాయి. టెస్టులుంటాయి. అలాక్కాకుండా నేరుగా బోర్డులు పెట్టి మరీ ఎవరి నుంచి అంటే వారి నుంచి వీర్య సేకరణ చేస్తుంటారు. దీంతో ఇదొక అనారోగ్య కరమైన వాతావరణానికి ఆస్కారమేర్పడుతుంది.

### అబార్షన్ కోసం వచ్చిన అసోం జంట ట్రాప్

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీసెంటర్ ప్రస్తుత కేసులో ఎలాంటి మోసానికి పాల్పడ్డారో చూస్తే.. అబార్షన్ కోసం వచ్చిన అసోంకు చెందిన జంటను ట్రాప్ చేసి వారి బిడ్డను రాజస్థాన్ జంటకు విక్రయించినట్టు దర్యాప్తులో తేలింది. 2016 లోనే ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నట్టు గుర్తించిన మెడికల్ కౌన్సిల్- సృష్టి సరోగసి ఆసుపత్రి లైసెన్సును ఐదేళ్లపాటు రద్దు చేసింది. డాక్టర్ నమ్రత దీన్ని పునరుద్ధరించాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆశ్రయించారు. అయితే ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది కాబట్టి.. సాధ్యం కాదని తేగేసి చెప్పింది కౌన్సిల్. సరోగసీ మహిళకు సిజేరియన్ చేయాలని.. భర్త మరో రెండున్నర లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నాడని.. రాజస్థాన్ జంట నుండి మరో రెండున్నర లక్షలు అదనంగా తీసుకున్నారు. ఇలా 34 లక్షల రూపాయల వరకూ వసూలు చేసినట్టు గుర్తించారు అధికారులు.

### ఒకటికి రెండు సార్లు ఆరా తీసి ముందుకెళ్ళాలి



ఇలాంటి ఎన్నో ట్రిక్కులు వాడుతోన్న నమ్రత తన అక్రమ సృష్టిని కొనసాగిస్తూనే పోతున్నారు. ఇన్ని కేసులు నమోదవుతున్నా.. ఆమె మాత్రం తన కు ఈ రంగంలో 35 ఏళ్ల అనుభవం ఉంది. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్టుగానే చెబుతున్నారు. ఇప్పటి వరకూ ఒక్క కంప్లయింట్ లేదని చెబుతూనే.. నేరం జరిగింది ఏపీలో అయితే తెలంగాణలో ఎలా అరెస్ట్ చేస్తారంటూ లాజిక్ లాగుతున్నారు. దీనంతటికీ కారణం అధికారుల్లోని సమన్వయ లోపం. దీన్ని ఆసరాగా చేసుకుని నమ్రత ఇన్నేళ్లుగా ఈ దందా కొనసాగిస్తున్నట్టుగా అంచనా వేస్తున్నారు. మీరు కావాలంటే చూడండి.. విజయవాడలో ఆస్పత్రికి అన్ని అనుమతులు న్యాయని ఇక్కడి సిబ్బంది చెబుతుంటే.. అసలు అలాంటి దాకటి ఉన్నట్టుగానే తమకు తెలీదని అంటారు అధికారులు. ఇదెక్కడి విడ్డూరమో అర్థం కావడం లేదంటారు బాధితులు. చూశారుగా పరిస్థితి ఎలా ఉందో. ఈ లూప్ అండ్ గ్యాప్స్ అడ్డు పెట్టుకుని నమ్రత తన అక్రమ సృష్టి నాన్ స్టాప్ గా కొనసాగిస్తూ పోతున్నట్టు గుర్తించారు పోలీసులు.ఒక వేళ పిల్లలు కావాలనుకున్న వారు గుర్తించాల్సిన ముఖ్యమైన విషయమేంటంటే.. ఇలాంటి ఫర్టిలిటీ సెంటర్ల గురించి ఒకటికి రెండు సార్లు ఆరా తీసి మరీ ముందుకెళ్లడం. ఆపై కమర్షియల్ సరోగసీ నేరం కాబట్టి ఈ దిశగా ముందుకెళ్లకుండా ఆగిపోవడం. పిల్లలు పుట్టలేదంటే వెంటనే వారు చెప్పే అక్రమ మార్గంలోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలి. అలా జరగలేదంటే.. తర్వాత పెద్ద ఎత్తున సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రస్తుత రాజస్థాన్ దంపతుల విషయమే తీసుకుంటే.. వీరికిపుడు డబ్బుకు డబ్బు ఖర్చు- ఆపై బిడ్డ చేతికొచ్చిందా అంటే అదీ లేదు. దీంతో వీరి పరిస్థితి రెంటికి చెడ్డ రేవడి అయిన దుస్థితి.

### 20 వేల ప్రొఫైల్స్ గుర్తించిన పోలీసులు

2020లో విశాఖపట్నంలోనూ ఇదే తరహాలో నమ్రత అరెస్ట్ అయ్యారు. వివిధ ఆసుపత్రుల్లో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకునే నమ్రత అబార్షన్ కోసం వచ్చే జంటలను ట్రాప్ చేస్తున్నట్టు గుర్తించారు పోలీసులు. ఇప్పటికే సికింద్రాబాద్, కొండాపూర్, కూకట్‌పల్లిలో ఉన్న సృష్టి సెంటర్లలో సోదాలు చేసిన పోలీసులు దాదాపు 20 వేల మందికి సంబంధించిన ప్రొఫైల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. చూశారుగా ఎంత చాటు మాటుగా ఈ వ్యవహారం నడిపిస్తున్నారో. ఇదొక మాఫియా కింద తయారు చేసి.. కావల్సినంత వెనకేయడం.. కేసులైనా సరే ఎలాగోలా బయట పడి తిరిగి తమ దందా కొనసాగించడం. ఇలా నమ్రతపై ఇప్పటికే పలు కేసులున్నట్టు సమాచారం. పిల్లలు కావాలన్న ఆలోచన సమంజసమే. కాదనడం లేదు. అదృష్టమో దురదృష్టమో ఒక్కోసారి పిల్లలు పుట్టరు. దీంతో ఇలాంటి కేంద్రాల ద్వారా తమ చిరకాల కోరిక తీర్చుకోవాలన్న ఆలోచన చేయడం జరుగుతూనే ఉంటుంది. కానీ ఇక్కడే అత్యంత జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఆనందం కావల్సిందే.. కానీ ఎంత మూల్యానికి? అన్నదిప్పుడు అతి పెద్ద చర్చగా మారింది. బేసిగ్గా ఈ కేసు కూడా బయట పడి ఉండేది కాదు. ఆ బేబీకి క్యాన్సర్ అన్న ఫ్యాక్టర్ లేక పోయి ఉంటే వారు తమ బేబీనా కాదా అని చూసేవారు కాదు. అసలీ గొడవే ఉండేది కాదు. అంత టార్గెట్ నమ్రత అండ్ కో మెయిన్ బ్రైన్ చేసేదని అంటారు. ఇప్పటి వరకూ తమపై ఎన్ని కేసులున్నా.. వాటికి తెలీకుండా వీరిని వీరికి తెలికుండా వారిని.. ఏమార్చి ఏమార్చి ఎంతో టెక్నిక్స్ వాడ్డంలో నమ్రత ఆరితేరినట్టుగా చెబుతారు పోలీసులు. తాజాగా విజయవాడలో ఒక బాధితురాలు బిగ్ టీవీతో తన గోడు వెళ్లబోసుకుంది. తన చిన్నకుమారుడు చని పోయిన తర్వాత.. మళ్లీ గర్భం దాల్చాలనుకున్నట్టు తాను భావించానని.. ఇదే తనకు చేటు తెచ్చినట్టు చెప్పారామె. తాము భారీ ఎత్తున ఖర్చు చేసిన తర్వాత%% బిడ్డను పుట్టించలేక చేతులెత్తేశారని కన్నీళ్లు పెట్టుకుంటోందీమె.

### పిల్లల్ని చోరీ చేసే ముఠా నయం 2,3 లక్షలకు అమ్ముతారు

ఇంత ఖర్చు పెట్టడానికి బదులు ఏ అనాథ పిల్లల్నో దత్తత తీసుకుని ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది. బేసిగ్గా ఇలాంటి వారికోసం పిల్లలను చోరీ చేసే ముఠా మరొకటి ఉంటుంది. వీరు రెండు మూడు లక్షల వరకూ మాత్రమే వసూలు చేస్తారు. అదే పెద్ద పెద్ద చదువులు చదువుకునన నమ్రత లాంటి వారి పరిస్థితి చూస్తే.. ఏకంగా 30 నలభై లక్షల మేర వసూలు చేసి నిలువుదోపిడీ చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కాబట్టి బీ అవేర్ ఆఫ్ ఇట్. ఈ రాజస్థాన్ జంట ద్వారా మిగిలిన పిల్లలు లేని జంటలు ఆచీ తుచి వ్యవహరించాల్సిన పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు నిపుణులు. కాబట్టి తస్మాత్ జాగ్రత్త అన్న హెచ్చరికలు అందుతున్నాయ్.

బి.వి.రమణ
94407 40015

### పిల్లల అక్రమ రవాణా



సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేసులో వెలుగులోకి వచ్చిన కొత్త అంశాలు ఏంటని చూస్తే సృష్టిలో అసలు సరోగసీ వ్యవస్థ లేదని చెబుతున్నారు పోలీసులు. అయితే ఈ పేరు మీద పిల్లల అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు డాక్టర్ నమ్రత.అస్సాం, మేఘాలయాకు చెందిన ఆదివాసీ పిల్లల్ని తీస్కొచ్చి.. పిల్లలు లేని జంటల నుంచి పెద్ద మొత్తం వసూలు చేసినట్టుగా గుర్తించారు. హైదరాబాద్ లో సెటిలైన ఆదివాసీ పిల్లల్ని గత కొంత కాలంగా ఆమె కొంటున్నట్టు కనుగొన్నారు. ఒక్కో జంట నుంచి 30 నుంచి యాభై లక్షల రూపాయల మేర వసూలు చేసినట్టు చెబుతున్నారు. ఆదివాసుల దంపతులకు లక్ష లోపు డబ్బులు ఇచ్చి వారి నుంచి పిల్లల్ని తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. పురిట్లో ఉన్న బిడ్డలను తీస్కొచ్చి సరోగసీ పేరిట అప్పగిస్తున్నట్టు తమ ఎంక్వయిరీలో తేల్చారు అధికారులు. ఒక్క హైదరాబాద్ సెంటర్లోనే 30 సరోగసీ కేసులు ఆమె ఆధ్వర్యంలో జరిగినట్టు తెలుస్తోంది. వీరందరిని పోలీసులు కలిసే యత్నం చేస్తున్నారు పోలీసులు. ఎందుకంటే వీరికిచ్చిన పిల్లలు ఎవరు? వారు ఎక్కడి వారు? ఈ విషయంలో ఎంత మేర అక్రమాలు జరిగాయో గుర్తించే యత్నం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని సృష్టి సెంటర్లలో సోదాలకు రంగం సిద్ధం చేస్తున్నారు పోలీసులు.





వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) 2025 లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన సెమీఫైనల్ మ్యాచ్పై నీలినీడలు కమ్ముకున్నాయి. జూలై 31న బర్మింగ్హామ్లో జరగాల్సిన

# పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడం

● మరోసారి బాంబ్ పేల్చిన భారత ఆటగాళ్లు! ● నేడు భారత్, పాకిస్థాన్ మధ్య సెమీఫైనల్ మ్యాచ్ ● డబ్ల్యూసీఎల్ సెమీఫైనల్ మ్యాచ్పై నీలినీడలు ● స్పాన్సర్ చేయలేమని ఇప్పటి కే ప్రకటించిన ఈజ్‌మై ట్రిప్

డబ్ల్యూసీఎల్ సెమీఫైనల్లో పాకిస్తాన్ ఛాంపియన్స్తో మ్యాచ్ ఆడటానికి భారత ఆటగాళ్లు నిరాకరించినట్లు సమాచారం. సెమీఫైనల్లో పాకిస్తాన్తో ఆడటానికి భారత ప్లేయర్స్ నిరాకరించారు అని జాతీయ వార్తా సంస్థ తమ నివేదికలో పేర్కొంది. అయితే దీనిపై డబ్ల్యూసీఎల్ నిర్వాహకులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. డబ్ల్యూసీఎల్ 2025 భారత్, పాకిస్థాన్ సెమీఫైనల్ మ్యాచ్ను తాము స్పాన్సర్ చేయలేమని ఇప్పటికే టోర్నీ స్పాన్సర్స్ 'ఈజ్ మై ట్రిప్' ప్రకటించింది. ఉగ్రవాదం, క్రికెట్ ఎప్పటికీ కలిసి ముందుకు వెళ్లలేవని ఈజ్ మై ట్రిప్ కంపెనీ కో ఓనర్ నిశాంత్ పిట్టి పోస్ట్ చేశారు. భారత ప్రజల మనోభావాలను గౌరవిస్తూ.. మేము ఈ మ్యాచ్ నుండి వైదొలుగుతున్నామని స్పష్టం చేశారు. తమ మొదటి ప్రాధాన్యం దేశం అని, ఆ తర్వాతే వ్యాపారం అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంకు తాము ఏమాత్రం మద్దతు ఇవ్వం అని నిశాంత్ పిట్టి చెప్పుకొచ్చారు. లీగ్ దశలో పాకిస్థాన్తో మ్యాచ్ ఆడేందుకు భారత ప్లేయర్స్ నిరాకరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు సెమీఫైనల్లో కూడా ఆడం అని చెప్పారట. భారత మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్, శిఖర్ ధావన్, సురేష్ రైనా, యూసుఫ్ పఠాన్ సహా మరికొందరు పాకిస్థాన్తో లీగ్ మ్యాచ్ ఆడబోమని చెప్పిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ధావన్, రైనా అయితే పాకిస్థాన్తో ఎట్టి పరిస్థితుల్లో ఆడేది లేదని స్పష్టం చేశారు. స్పాన్సర్ తప్పుకోవడం, భారత ప్లేయర్స్ ఆడమని చెప్పడంతో నిర్వాహకులు ఏ నిర్ణయం తీసుకుంటారో అని ఆసక్తి నెలకొంది. సెమీఫైనల్ మ్యాచ్ను మారుస్తారా? లేదా పాకిస్థాన్ను ఫైనల్ చేర్చుతారా? అని ఉత్కంఠ నెలకొంది. టోర్నీ లీగ్ దశలో 5 మ్యాచ్లు ఆడిన భారత్ ఛాంపియన్స్ ఒకే విజయం సాధించింది. అయితే మెరుగైన రన్ రేట్తో సెమీస్కు అర్హత సాధించింది. పాకిస్థాన్, దక్షిణాఫ్రికాలు టాప్-2లో ఉండగా.. ఆస్ట్రేలియా మూడో స్థానంలో, భారత్ నాలుగో స్థానంలో ఉన్నాయి.

# నా జీవితాన్నే మార్చేశావు: హార్దిక్ పాండ్యా పోస్ట్





టీమిండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా తన కుమారుడు అగస్త్య ను ఉద్దేశించి భావోద్వేగపూరిత నోట్ రాశాడు. ఈ ప్రపంచంలో అందరి కంటే తాను ఎక్కువగా అగస్త్యనే ప్రేమిస్తానని తెలిపాడు. ఈ చిన్నారి రాకతో తన ప్రపంచమే మారిపోయిందంటూ ఉద్వేగానికి లోనయ్యాడు. సెర్బియా మోడల్ నటాషా స్టాంకోవిక్ను ప్రేమించి పెళ్లాడిన హార్దిక్ పాండ్యా.. గతేడాది ఆమెకు విడాకులు ఇచ్చాడు. వీరిద్దరి సంతానమే అగస్త్య. బుధవారం (జూలై 30) అతడు ఐదో వసంతంలో అడుగుపెట్టాడు. ఈ సందర్భంగా హార్దిక్ పాండ్యా.. "వ్యక్తిగా నేను రోజురోజుకీ మరింత మెరుగపడేలా చేసే దైవదూత. నేను ఎంతగా ప్రేమిస్తున్నానో నీకు తెలియదు. నీతో గడిపే ఇలాంటి క్షణాల కంటే నాకు ఇంకేమీ గొప్పకాదు. నా జీవితాన్నే మార్చివేసిన నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. నాకు దక్కిన గొప్ప ఆశీర్వాదం నువ్వు. నేను చేసే ప్రతి చిలిపి పనిలోనూ నువ్వే నా పార్టనర్" అంటూ అగస్త్యతో కలిసి కెమెరా రికార్డింగ్ చేస్తున్న వీడియోను హార్దిక్ పాండ్యా షేర్ చేశాడు. ఇందులో తన పేరు చెప్పమని బతిమిలాడగా.. ఆఖర్లో ఆ పిల్లాడు అగస్త్య హార్దిక్ పాండ్యా అని చెప్తాడు. తండ్రీకొడుకుల బంధం చూసి నెటిజన్లు.. 'మీకు ఎవరి దిష్టి తగలకూడదు' అంటూ అగస్త్యకు బర్త్ డే విషెస్ చెబుతున్నారు. అయితే, మరికొందరు మాత్రం అగస్త్యకు తల్లి- తండ్రితో కలిసి పుట్టినరోజు జరుపుకొనే అదృష్టం మాత్రం లేదంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా పేస్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా చివరగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో ఆడాడు. న్యూజిలాండ్తో ఫైనల్లో 18 బంతుల్లో 18 పరుగులు చేశాడు. ఇక మార్చిలో జరిగిన ఈ మ్యాచ్లో టీమిండియా గెలుపొంది టైటిల్ గెలుచుకున్న విషయం తెలిసిందే. మరోవైపు.. హార్దిక్ మాజీ భార్య నటాషా కూడా అగస్త్య బర్త్ డే సందర్భంగా క్యూట్ వీడియో షేర్ చేసింది. "నా అగులీ.. నా సర్వస్వం నువ్వే. నిన్ను నాకు ఇచ్చినందుకు ఆ దేవుడికి ప్రతిరోజూ ధన్యవాదాలు చెబుతూనే ఉంటా. నీ చిరునవ్వు.., నీ ఆలింగనం.. నీ ఆప్యాయపు ముద్దులు.. ఇవే నాకు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. నన్ను ముందుకు నడిపిస్తాయి. నువ్వెంత విలువైనవాడివో నీకు తెలియదు రా కన్నా! కాలం మారినా.. నువ్వెప్పుడూ నాతో ఇలాగే ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా" అంటూ ఎమోషనల్ నోట్ రాసింది.

# 39 ఏ ళ్ల వయసులో రీఎంట్రీ ఇచ్చిన స్టార్ బ్యాటర్ బ్రెండన్ టేలర్

జింబాబ్వే వెటరన్ బ్యాటర్ బ్రెండన్ టేలర్ 39 ఏళ్ల లేటు వయసులో అంతర్జాతీయ క్రికెట్లోకి రీఎంట్రీ ఇచ్చాడు. అవినీతి మరియు డోపింగ్ నిరోధక నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను ఐసీసీ విధించిన మూడున్నర సంవత్సరాల బ్యాన్ను పూర్తి చేసుకొని జింబాబ్వే టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. త్వరలో న్యూజిలాండ్తో జరుగబోయే రెండో టెస్ట్ కోసం జింబాబ్వే సెలెక్టర్లు టేలర్ను జట్టులోకి తీసుకున్నారు. 2019లో ఢిల్లీకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి 15 వేల యూస్ డాలర్లు ముడుపులు (జింబాబ్వేలో టీ20 లీగ్ లాంచ్ చేసే విషయంలో) తీసుకున్నందుకు గాను, అలాగే నిషేధిత ఉత్ప్రేరకమైన కొకైన్ను వాడినందుకు గాను టేలర్పై 2022 జనవరిలో ఐసీసీ మూడున్నరేళ్ల బ్యాన్ విధించింది. టేలర్ ఇప్పుడు ఆ బ్యాన్ను పూర్తి చేసుకొని త్వరలో జాతీయ జట్టుకు ఆడనున్నాడు. టేలర్ జింబాబ్వేకు ప్రాతినిథ్యం వహించిన గొప్ప క్రికెటర్లలో ఒకరు. వికెట్కీపర్ బ్యాటర్ అయిన అతను మూడు ఫార్మాట్లలో 9938 పరుగులు చేసి జింబాబ్వే తరఫున మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా ఉన్నాడు. జింబాబ్వే తరఫున అత్యధిక సెంచరీలు (17) చేసిన బ్యాటర్ టేలరే కావడం విశేషం. టేలర్ తనపై బ్యాన్ విధించక ముందు ఆడిన మూడు ఇన్నింగ్స్లో (టెస్ట్లో) వరుసగా 92, 81, 49 పరుగులు స్కోర్ చేశాడు. ఇదిలా ఉంటే, రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ కోసం ప్రస్తుతం న్యూజిలాండ్ జట్టు జింబాబ్వేలో పర్యటిస్తుంది. ఈ సిరీస్లోని తొలి మ్యాచ్ ఇవాళే (జులై 30) ప్రారంభమైంది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేస్తున్న జింబాబ్వే 46 ఓవర్ల తర్వాత 5 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసి కష్టాల్లో ఉంది. సిగా (19), క్రెయిగ్ ఎర్విన్ (31) క్రీజ్లో ఉన్నారు. మ్యాట్ హెన్రీ 4 వికెట్లు తీసి జింబాబ్వేను దెబ్బకొట్టాడు.




# సాత్విక్-చిరాగ్ జోడీ శుభారంభం




మకావు: ఈ ఏడాది తొలి టైటిల్ కోసం వేచి చూస్తున్న భారత డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మకావు ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్%-%300 బ్యాడ్మింటన్ టోర్నీలో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. మంగళవారం జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో సాత్విక్-చిరాగ్ ద్వయం 21-13, 21-15తో లో హాంగ్ యీ-ఎన్జీ ఇంగ్ చెయోంగ్ (మలేసియా) జంటపై గెలిచి శుభారంభం చేసింది. 36 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్లో భారత జోడీకి ఏ దశలోనూ పోటీ ఎదురుకాలేదు. మహిళల డబుల్స్లో ప్రియ%-%శ్రుతి మిశ్రా (భారత్) జోడీ కూడా ముందంజ వేసింది. తొలి రౌండ్లో ప్రియ-శ్రుతి 21-15, 16-21, 21-17తో జి లింగ్ హువాంగ్%-%వాంగ్ జు మిన్ (చైనీస్ తైపీ)లపై నెగ్గి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. మహిళల సింగిల్స్ విభాగంలో భారత రైజింగ్ స్టార్స్ అన్మోల్, తస్నీమ్ మీర్ మెయిన్ 'డ్రా'కు అర్హత సాధించారు. క్వాలిఫయింగ్ మ్యాచ్లో అన్మోల్ 21-11, 21-13తో ఫాతిమా (అజర్బైజాన్)పై, తస్నీమ్ 21-14, 13-21, 21-17తో టిడాప్రోన్ క్లీబైసన్ (థాయ్లాండ్)పై గెలుపొందారు. మెయిన్ 'డ్రా' తొలి రౌండ్లో టాప్ సీడ్ చెన్ యు ఫె (చైనా)తో తస్నీమ్‌బీ రెండో సీడ్ బుసానన్ (థాయ్లాండ్)తో అన్మోల్ తలపడతారు. మహిళల డబుల్స్ విభాగంలో టాప్ సీడ్ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ (భారత్) ద్వయం అనూహ్యంగా తొలి రౌండ్లోనే నిష్క్రమించింది. లిన్ జియో మిన్%-%పెంగ్ యు వె (చైనీస్ తైపీ) జోడీతో జరిగిన మ్యాచ్లో గాయత్రి-ట్రెసా జంట 21-16, 20-22, 15-21తో ఓడిపోయింది. మరో తొలి రౌండ్ మ్యాచ్లో అపూర్వ-సాక్షి (భారత్) 8-21, 11-21తో తియో మె జింగ్-గో పె కి (మలేసియా) చేతిలో ఓటమి చవిచూశారు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో హరిహరన్-రూబన్ (భారత్) 21-15, 19-21, 14-21 తో టోరి ఐజవా-దైసుకె సానో (జపాన్) చేతిలో పరాజయం పాలయ్యారు. డింకూ సింగ్-అమాన్ (భారత్) జోడీ క్వాలిఫయింగ్ మ్యాచ్లో 21%-18, 21-17తో లా చెయుక్ హిమ్-యెంగ్ షింగ్ చోయ్ (హాంకాంగ్) జంటపై నెగ్గి మెయిన్ 'డ్రా'కు చేరుకుంది. మిక్స్ డబుల్స్ విభాగంలో తాండ్రంగి హేమనాగేంద్ర బాబు-ప్రియ (భారత్) జోడీ మెయిన్ 'డ్రా'కు అర్హత పొందింది. క్వాలిఫయింగ్ మ్యాచ్లో ఆంధ్రప్రదేశ్కు చెందిన హేమనాగేంద్ర బాబు-ప్రియ జోడీ 21-17, 21-19తో జి వె హి-యాన్ ఫె చెన్ (చైనీస్ తైపీ) ద్వయంపై విజయం సాధించింది. ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్లో భారత స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మళ్లీ టాప్-10లోకి దూసుకొచ్చింది. గతవారం చైనా ఓపెన్లో సెమీఫైనల్కు చేరడం ద్వారా సాత్విక్ జంట మూడు స్థానాలు మెరుగుపరుచుకొని 10వ ర్యాంక్కు చేరింది. గతేడాది థాయ్లాండ్ ఓపెన్ టైటిల్ నెగ్గిన అనంతరం ప్రపంచ నంబర్వన్ ర్యాంక్ దక్కించుకున్న భారత ద్వయం... ఈ సీజన్లో మూడు టోర్నీల్లో సెమీఫైనల్కు చేరింది. చైనా ఓపెన్ కంటే ముందు సింగపూర్ ఓపెన్, ఇండియా ఓపెన్లలో సైతం ఈ జోడీ సెమీస్ ఆడింది. పురుషుల సింగిల్స్లో భారత అగ్రశ్రేణి షట్లర్ లక్ష్యసేన్ రెండు స్థానాలు మెరుగు పరుచుకొని 17వ ర్యాంక్కు చేరాడు. ఇక మహిళల సింగిల్స్లో ఇటీవల పీవీ సింధుపై నెగ్గిన 17 ఏళ్ల ఉన్నతి హుడా కెరీర్ బెస్ట్ 31వ ర్యాంక్ దక్కించుకుంది. ఈ విభాగంలో భారత్ నుంచి అత్యుత్తమంగా సింధు 15వ స్థానంలో ఉంది. టాప్-100లో భారత్ నుంచి 16 మంది ఉండటం విశేషం. మహిళల డబుల్స్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జంట 11వ ర్యాంక్లో కొనసాగుతోంది.

# నేటి నుండి భారత్ ఇంగ్లాండ్ ఐదో టెస్ట్




లండన్లోని కెన్నింగ్టన్ ఓవల్ మైదానం వేదికగా రేపటి నుంచి (జులై 31) టీమిండియాతో ప్రారంభం కాబోయే ఐదో టెస్టు ముందు ఇంగ్లండ్ జట్టుకు అతి భారీ షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్, ఇన్ ఫామ్ ప్లేయర్ బెన్ స్టోక్స్ భుజం గాయం కారణంగా కీలకమైన మ్యాచ్కు దూరమయ్యాడు. స్టోక్స్ మాంచెస్టర్లో జరిగిన నాలుగో టెస్ట్లో ఏకంగా 35 ఓవర్లు వేసి గాయాన్ని కొని తెచ్చుకున్నాడు. ఆ మ్యాచ్ సెకెండ్ ఇన్నింగ్స్లో టీమిండియా బ్యాటర్లు వీరోచితంగా పోరాడుతున్న సమయంలోనే స్టోక్స్ చాలా అసౌకర్యంగా కనిపించాడు. అప్పుడే అతని పని అయిపోయిందని అంతా అనుకున్నారు. నాలుగో టెస్ట్ సెకెండ్ ఇన్నింగ్స్లో భారత బ్యాటర్లు ఐదుకు పైగా సెషన్లలో ఏకంగా 143 ఓవర్లు బ్యాటింగ్ చేసి ఇంగ్లండ్ బౌలర్ల రసాన్ని పీల్చారు. స్టోక్స్ దాని బాధితుడే. ఆ మ్యాచ్లో స్టోక్స్ బంతితో పాటు బ్యాట్తోనూ చెలరేగి (5 వికెట్ల ప్రదర్శన సహా 6 వికెట్లు, సెంచరీ) ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. అంతకుముందు వారు గెలిచిన మూడో టెస్టోనూ స్టోక్సే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్గా నిలిచాడు. ఆ మ్యాచ్లో అతను 77 పరుగులు చేసి, 5 వికెట్లు తీశాడు. ఈ సిరీస్లో లీడింగ్ వికెట్ టేకర్గా (17 వికెట్లు) నిలవడంతో పాటు బ్యాట్తోనూ మంచి టచ్లో ఉన్న స్టోక్స్ కీలకమైన ఐదో టెస్టు దూరం కావడం ఇంగ్లండ్ విజయావకాశాలను తప్పక ప్రభావితం చేస్తుంది. స్టోక్స్ గైర్హాజరీలో ఐదో టెస్ట్లో ఇంగ్లండ్ కెప్టెన్గా ఓలీ పోప్ వ్యవహరించనున్నాడు. ఈ మేరకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ తుది జట్టును కూడా ప్రకటించింది. ఇందులో ఏకంగా నాలుగు మార్పులు చేసింది. గాయపడిన స్టోక్స్ స్థానంలో జేమీ ఓవర్టన్ తుది జట్టులోకి రాగా.. జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్, లియామ్ డాసన్ స్థానాల్లో జేకబ్ బేతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్లకు తుది జట్టులో స్థానం కల్పించింది. జేకబ్ బేతెల్ ఆరో స్థానంలో బ్యాటింగ్కు వస్తాడని స్పష్టం చేసింది. కాగా, ఐదు మ్యాచ్ల ఈ సిరీస్లో భారత్ ప్రస్తుతం 1-2తో వెనుకపడి ఉంది. ఇందులో 1,3 మ్యాచ్లు ఇంగ్లండ్ గెలువగా.. భారత్ రెండో మ్యాచ్లో విజయం సాధించింది. నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్లో భారత్ విజయం సాధిస్తే సిరీస్ సమం అవుతుంది. ఓడినా, డ్రా అయినా ఇంగ్లండ్ వశమవుతుంది. ఇలాంటి కీలక మ్యాచ్లో ఇన్ ఫామ్ ఆల్రౌండర్ స్టోక్స్ లేకపోవడం భారత్కు తప్పక కలిసొచ్చే విషయమే.

# తన విధిని నెరవేర్చాను" లూయిస్ డియాజ్



బుండెస్లిగా ఛాంపియన్స్ బేయర్న్ మ్యూనిచ్కు ˇ65.5 మిలియన్ల తరలింపును పూర్తి చేసిన తర్వాత లివర్పూల్లో కొలంబియా ఇంటర్నేషనల్ జర్మన్ క్లబ్తో నాలుగు సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేసి, ఆన్ఫీల్డ్లో తన మూడున్నర సంవత్సరాల బసను ముగించింది. 28 ఏళ్ల ఈ యువకుడు తన భవిష్యత్తుపై ఊహాగానాల కారణంగా శనివారం %గూజ% మిలన్తో జరిగిన లివర్పూల్ ప్రీ-సీజన్ మ్యాచ్కు దూరంగా ఉన్నాడు. ఈ నెల ప్రారంభంలో బేయర్న్ యొక్క ˇ58.6 మిలియన్ల ప్రారంభ ఆఫర్ను తిరస్కరించిన లివర్పూల్, వారాంతంలో ˇ65.5 మిలియన్ల ఫాలో-అప్ బిడ్ను అంగీకరించింది మరియు డయాజ్కు క్లబ్తో మెడికల్ పరీక్ష చేయించుకోవడానికి అనుమతి ఇచ్చింది. వింగర్ రెడ్స్ను ప్రీమియర్ లీగ్ ఛాంపియన్గా వదిలివేస్తాడు, క్లబ్లో ఉన్న సమయంలో నాలుగు ప్రధాన వెండి వస్తువులను గెలుచుకున్నాడు మరియు ఈ నెల ప్రారంభంలో జట్టు సహచరుడు డియోగో జోటా మరణం లేకుంటే అతని నిష్క్రమణ "పరిపూర్ణ వీడ్కోలు" అయ్యేదని చెప్పాడు."నేను ప్రపంచంలోని అన్ని కలలతో వచ్చాను, మరియు మేము కలిసి సాధించిన ప్రతిదానికీ నేను గర్వంగా బయలుదేరుతున్నాను" అని డియాజ్ ఇన్స్టాగ్రామ్లో రాశారు."నేను అద్భుతమైన వ్యక్తులను, అద్భుతమైన సహోద్యోగులను, నాకు చాలా సహాయం చేసిన కోచ్లను మరియు అసాధారణ అభిమానులను కలిశాను. లివర్పూల్ నిజానికి ఒక ప్రత్యేక జట్టు, మరియు నేను ప్రతి ఒక్కరినీ నా హృదయంలో ఉంచుకుంటాను."కర్తవ్యం నెరవేరిందనే భావనతో బయలుదేరడం మంచిది, మరియు అన్నింటికంటే ముఖ్యంగా, ఒక ఛాంపియన్ను విడిచిపెట్టడం. మనలో ఒకరిని ఇంత విషాదకరంగా కోల్పోయి ఉండకపోతే అది సరైన వీడ్కోలు అయ్యేది."నేను ప్రతి ఒక్కరినీ నా హృదయంలో మోసుకెళ్తాను, కానీ ముఖ్యంగా వారిలో ఒకరు: డియోగో. నేను అతన్ని ఎప్పటికీ మరచిపోను. మేము అతన్ని ఎప్పటికీ మరచిపోము. ప్రతిదానికీ ధన్యవాదాలు."డయాజ్ జనవరి 2022లో పోర్టో నుండి లివర్పూల్లో ప్రారంభ ˇ37 మిలియన్లకు చేరాడు, ఆన్ఫీల్డ్లో ఉన్న సమయంలో 148 ప్రదర్శనలలో 41 గోల్స్ చేశాడు. రెడ్స్తో తన ప్రారంభ సీజన్లో అతను %ఖీూ% కప్ మరియు %జుఖీూ% కప్ను గెలుచుకున్నాడు మరియు 2022 ఛాంపియన్స్ లీగ్ ఫైనల్లో రియల్ మాడ్రిడ్ చేతిలో ఓడిపోయిన జట్టులో భాగం. లివర్పూల్ ప్రీమియర్ లీగ్ను గెలుచుకోవడంతో అన్ని పోటీలలో 17 గోల్స్ సాధించి, గత సీజన్లో డయాజ్ తన కెరీర్లో అత్యంత ఫలవంతమైన సీజన్ను ఆస్వాదించాడు. వింగర్ నిష్క్రమణ అంటే ఈ వేసవిలో ఇప్పటివరకు లివర్పూల్ ఆటగాళ్ల అమ్మకాలలో దాదాపు ˇ115 మిలియన్లు సంపాదించింది. ఫ్లోరియన్ విర్ట్జ్, హ్యూగో ఎకిటికే, జెరెమీ ఫ్రింపాంగ్ మరియు మిలోస్ కెర్కెజ్లపై దాదాపు ˇ270 మిలియన్ల ఖర్చును భర్తీ చేయడానికి ఇది సహాయపడింది. మాగ్పీస్ యొక్క దూర-తూర్పు పర్యటనలో ప్రయాణించని మరియు క్లబ్ను విడిచిపెట్టడానికి ఎంపికలను అన్వేషిస్తున్న న్యూకాజిల్ స్ట్రైకర్ అలెగ్జాండర్ ఇసాక్పై రెడ్స్ ఆసక్తిని కొనసాగిస్తున్నారు. జనవరి 2022లో తన అరంగేట్రం నుండి, డయాజ్ స్థిరమైన డ్రిబ్లింగ్ సామర్థ్యాన్ని మరియు క్రమంగా పెరుగుతున్న గోల్ ముప్పును మిళితం చేశాడు. క్లబ్లో ఉన్న సమయంలో అతను రెడ్స్కు నాయకత్వం వహించాడు, గోల్స్, గోల్ ఇన్వాల్వ్మెంట్స్ మరియు ప్రత్యర్థి బాక్స్లో టచ్లలో రెండవ స్థానంలో ఉన్నాడు. గత సీజన్లో అతని షాట్ కన్వర్షన్ రేటు - అన్ని పోటీలలో 19% - లివర్పూల్ షర్ట్లో అతని అత్యధికం కావడం యాదృచ్ఛికం కాదు. వింగర్ తన లీగ్ ప్రదర్శనలలో 39% ఫాల్స్ నైన్గా చేశాడు, అంటే అతను సెంట్రల్ ఏరియాల నుండి ఎక్కువగా షూట్ చేయగలిగాడు. నవంబర్లో బేయర్ లెవర్కుసేన్తో జరిగిన మ్యాచ్లో హెడ్ కోచ్ ఆర్నే స్లాట్ డయాజ్ను ఆ పాత్రలో ట్రయల్ చేశాడు, కొలంబియన్ 4-0 విజయంలో హ్యాట్రిక్ సాధించినప్పుడు, డిసెంబర్ మరియు జనవరిలో మెర్సీసైడర్స్ మంచి ప్రభావాన్ని చూపిన ఉపాయం ఇది. ముందుకు సాగడానికి అతని బెదిరింపుతో పాటు, డయాజ్ జట్టు కోసం గ్రాఫ్ట్ చేయడంలో ప్రసిద్ధి చెందాడు. అతను ప్రీమియర్ లీగ్లో చివరి మూడవ స్థానంలో 70 సార్లు స్వాధీనం చేసుకున్నాడు, అతను వచ్చినప్పటి నుండి లివర్పూల్ ఆటగాడు సాధించిన రెండవ అత్యధికం, మరియు అతను సాపేక్షంగా స్వల్పంగా 5 అడుగుల 10అంగుళాల (1.78 మీ) ఫ్రేమ్ ఉన్నప్పటికీ గెలిచిన డ్యూయల్స్కు కూడా అదేవిధంగా ఉన్నత స్థానంలో ఉన్నాడు. గత సీజన్లో కేంద్రంగా ఉపయోగించినప్పుడు, అతని అధిక-శక్తి ఒత్తిడి రెడ్స్కు టెంపోను సెట్ చేయడంలో సహాయపడింది. కానీ తదుపరి సీజన్లో ఆ పాత్రను క్లబ్ రికార్డ్ సంతకం చేసిన ఫ్లోరియన్ విర్ట్జ్ భర్తీ చేయవచ్చు, అతను - అతని దాడి నైపుణ్యం ఉన్నప్పటికీ - బంతిపై రాక్షసుడిలా పనిచేస్తాడు. 22 ఏళ్ల జర్మన్ గత రెండు బుండెస్లిగా సీజన్లలో 71 సార్లు చివరి మూడవ స్థానంలో గెలిచాడు, ఇది ఇతర ఆటగాడి కంటే 15 ఎక్కువ. ఎడమ పార్శ్వంలో డయాజ్ ఆకుల ఖాళీని పూరించడం పరంగా, కోడి గక్పో స్పష్టమైన లబ్ధిదారుడిగా కనిపిస్తాడు. డచ్మన్ గత సీజన్లో 18 సార్లు గోల్స్ చేశాడు, అయినప్పటికీ అతను రద్దీగా ఉండే ప్రదేశాలలో డ్రిబ్లింగ్ చేయడంలో అంత భావవంతంగా లేడు. ఆగస్టులో 17 ఏళ్లు నిండిన రియో న్గుమోహా, ప్రెస్టన్, స్టోక్ మరియు %గూజ% మిలన్లతో ఈ నెల స్నేహపూర్వక మ్యాచ్లను ప్రారంభించాడు మరియు చివరికి డయాజ్ నిష్క్రమణ నుండి ప్రయోజనం పొందవచ్చు, అయినప్పటికీ యువకుడు ఇప్పటివరకు ఒకే ఒక్క పోటీ ప్రదర్శనలో పాల్గొన్నాడు. మరొక కొత్త సంతకం, హ్యూగో ఎకిటికే, సందర్భాలలో ఎడమవైపు కూడా మోహరించబడవచ్చు. ఈ ఫ్రెంచ్ ఆటగాడు ముందు వరుసలో ఆడే అవకాశం ఉంది కానీ ఫ్లూయిడ్ ఫార్వర్డ్ లైన్లో భాగంగా మరెక్కడా కూడా ఆడవచ్చు - లివర్పూల్ న్యూకాజిల్ నుండి అలెగ్జాండర్ ఇసాక్ను బహుమతిగా తీసుకోగలిగితే అది అవసరం కావచ్చు.

# మళ్లీ కేటీ లెడెకీకే స్వర్ణ పతకం




సింగపూర్: సంవత్సరాలు గడుస్తున్నాయి.... ప్రత్యర్థులు మారుతున్నారు... కానీ ప్రపంచ స్విమ్మింగ్ చాంపియన్షిప్ మహిళల 1500 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో మాత్రం విజేత పేరు మారడం లేదు. 2013 నుంచి 2025 వరకు ఏడు ప్రపంచ చాంపియన్షిప్లు జరిగాయి. ఇందులో ఆరింటిలో (2013, 2015, 2017, 2022, 2023, 2025) కేటీ లెడెకీకే స్వర్ణ పతకం లభించింది. 2019 ప్రపంచ చాంపియన్షిప్లో లెడెకీ ఫైనల్ చేరుకున్నా అనారోగ్యం కారణంగా ఫైనల్ రేసు నుంచి వైదొలిగింది. లేదంటే లెడెకీ ఖాతాలోనే స్వర్ణం చేరేది. ప్రస్తుతం సింగపూర్లో జరుగుతున్న ప్రపంచ చాంపియన్షిప్లో మంగళవారం జరిగిన 1500 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో లెడెకీ తన సత్తా చాటుకుంది. ఇంతకుముందు 400 మీటర్ల ఫ్రీస్టయిల్లో కాంస్యం నెగ్గిన లెడెకీ... 1500 మీటర్లలో పసిడి పతకం కైవసం చేసుకుంది. 15 నిమిషాల 26.44 సెకన్లలో రేసును ముగించిన ఆమె అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఇతర ఈవెంట్ల సంగతి పక్కన పెడితే... 1500 మీటర్లలో తనకు తిరుగులేదని లెడెకీ మరోసారి నిరూపించింది. ఈ విభాగంలో ప్రపంచ అత్యుత్తమ స్విమ్మర్గా గుర్తింపు సాధించిన లెడెకీ... దశాబ్ద కాలంగా 1500 మీటర్లలో అత్యుత్తమ మహిళా స్విమ్మర్గా కొనసాగుతోంది. ఈ ఈవెంట్లో ప్రపంచ 26 అత్యుత్తమ ప్రదర్శనల్లో 25 ఆమె పేరిట ఉన్నాయంటే... 1500 మీటర్లలో ఆమె ఆధిపత్యం ఎలా సాగుతోందో అర్థంచేసుకోవచ్చు. 'నాకు ఈ రేసు అంటే చాలా ఇష్టం. 2013లో మొదటిసారి ప్రపంచ రికార్డు బద్దలు కొట్టినప్పటి నుంచి 1500 మీటర్ల రేసును ప్రేమిస్తున్నా. ఇన్నేళ్లలో ఎన్నో గొప్ప విజయాలు దక్కడం ఆనందంగా ఉంది. కొలనులో అడుగు పెట్టిన ప్రతిసారి అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే భావిస్తా. అందుకు తగ్గట్లే కష్టపడతా. ప్రస్తుత టైమింగ్తో సంతోషంగా ఉన్నా' అని లెడెకీ వెల్లడించింది. మంగళవారం పోటీలో ఒకానొక దశలో ప్రపంచ రికార్డు వేగం కంటే ముందున్న లెడెకీ చివర్లో కాస్త వెనుకబడింది. మహిళల స్విమ్మింగ్లో ఏకఛత్రాధిపత్యం కనబరుస్తున్న లెడెకీకి ప్రపంచ చాంపియన్షిప్లో ఇది 22వ స్వర్ణం కాగా... ఓవరాల్గా 28వది. ఒలింపిక్స్లో సాధించిన 9 పసిడి పతకాలు, మొత్తంగా 14 మెడల్స్ కలుపుకుంటే... ఓవరాల్గా ఆమె పతకాల సంఖ్య 42. అందులో 31 స్వర్ణాలు ఉండటం విశేషం. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షురాలు, 2004, 2008 ఒలింపిక్స్ 200 మీటర్ల బ్యాక్స్ట్రోక్ స్వర్ణ పతక విజేత క్రిస్టీ కొవెంట్రీ సమక్షంలో లెడెకీ పతకం నెగ్గింది. పోటీల మూడో రోజు మంగళవారం ఐదు అంశాల్లో ఫైనల్స్ నిర్వహించగా... పురుషుల 200 మీటర్ల ఫ్రీ స్టయిల్లో రొమేనియాకు చెందిన డేవిడ్ పొపొవిక్ వరుసగా రెండో సారి స్వర్ణ పతకం సాధించగా... పురుషుల 200 మీటర్ల బటర్ఫ్లయ్ విభాగంలో సజన్ ప్రకాశ్ 24వ స్థానంలో నిలిచి సెమీఫైనల్కు దూరమయ్యాడు. ఈ విభాగంలో తొలి 16 స్థానాల్లో నిలిచిన వాళ్లు సెమీస్కు అర్హత సాధించారు. భారత్ నుంచి నేరుగా ఒలింపిక్స్ (టోక్యో 2020)కు అర్హత సాధించిన తొలి స్విమ్మర్గా రికార్డు సృష్టించిన 31 ఏళ్ల సజన్ ప్రకాశ్... ఈ టోర్నీ 200 . తొలి 8 స్థానాల్లో నిలిచిన వాళ్లు ఫైనల్కు చేరారు. మరోవైపు 50 మీటర్ల బటర్ఫ్లయ్ విభాగంలోనూ ఆర్యన్ 57వ స్థానంతో సరిపెట్టుకోగా... ఎస్పీ లికిత్ 50వ స్థానంలో నిలిచాడు.

# రిషబ్ శెట్టితో భారీ చిత్రాన్ని ప్రకటించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్




ప్రేక్షకులకు వైవిధ్యభరితమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలతో దూసు కుపోతోంది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ఇప్పుడు ఈ సంస్థ మరో భారీ చిత్రానికి శ్రీకారం చుట్టింది. 'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ అగ్ర కథానాయకుడు, బహు ముఖ ప్రజ్ఞాశాలి రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓ భారీ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం 'కాంతార 2' చిత్ర పనుల్లో నిమగ్నమై ఉన్న రిషబ్, ఒక ఫిక్షనల్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా కోసం సితారతో చేతులు కలిపారు. 18వ శతాబ్దంలో భారత్‌లోని అల్లకల్లోలంగా ఉన్న బెంగాల్ ప్రావిన్స్‌లో ఒక తిరుగుబాటుదారుడు ఎదిగిన క్రమం నేపథ్యంలో ఈ చిత్ర కథ ఉంటుంది. మంచి కథకుడిగా పేరు గాంచిన, ప్రతిభావంతులైన అశ్విన్ గంగరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన ఓ అద్భుతమైన కథతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషలలో ఏక కాలంలో చిత్రీకరించబడుతుంది. తెలుగు, కన్నడతో పాటు తమిళం, హిందీ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. ప్రొడక్షన్ నెం.36గా రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ నటీనటులు, ప్రతిభగల సాంకేతిక నిపుణులు ఈ చిత్రం కోసం పని చేయనున్నారు. కేవలం ప్రకటనతోనే భారతీయ సినిమాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారిన ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలను త్వరలో నిర్మాతలు వెల్లడించనున్నారు.

# సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ "నెట్‌వర్క్" స్ట్రీమింగ్

తెలుగు ప్రేక్షకులకు క్యాలిటీ కంటెంట్ అందించడంలో ముందున్న ఆహా ఓటీటీలో ఇప్పుడు మరో ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్ "నెట్‌వర్క్"తో ముందుకొస్తోంది. శ్రీకాంత్ శ్రీరామ్, కామ్నా జెఠ్మలానీ, ప్రియా వడ్లమాని, శ్రీనివాస్ సాయి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ స్క్రీన్‌ప్లే, అత్యద్భుత విజువల్స్‌తో మొదటి సన్నివేశం నుంచి చివరిదాకా కట్టిపడేసే ఈ సిరీస్‌కు సతీష్ చంద్ర నాదెళ్ళ దర్శకత్వం వహించారు. రమ్య సినిమా బ్యానర్‌పై లావణ్య యన్‌ఎస్, ఎంజి జంగం నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సిరీస్‌పై భారీ అంచనాలను పెంచింది. ఆన్‌లైన్ డిపెండెంట్, ఆన్లైన్ గ్యాంబ్లర్, ఆన్లైన్ డేటింగ్, ఆన్లైన్ ఇన్ఫ్లుయన్సర్ ఇలా నాలుగు పాత్రలు నెట్‌వర్క్ బ్యాక్‌డ్రాప్‌తో ముందుకు సాగడం, ఆ తర్వాత కథలో వచ్చే మలుపులు చాలా ఎక్సైట్‌మెంట్ క్రియేట్ చేశాయి. "మనం డైరెక్షన్స్ ఇస్తే పని చేయాల్సిన వస్తువు మన లైఫ్‌ని డైరెక్ట్ చేయకూడదు" అనే డైలాగ్ నెట్‌వర్క్ కథ డెప్త్‌ను ప్రజెంట్ చేస్తోంది. తాగుబోతు రమేష్, సమ్మెట గాంధీ, జోష్ రవి, మీనా కుమారి, ఛత్రపతి శేఖర్, శివ (హిట్ 2), పద్మంజలి, కల్పలత (పుష్ప తల్లి), జెమినీ సురేష్, సిద్ధార్థ మీనన్, మహేష్ విట్టా, శివాని, మహి, మౌనిక రెడ్డి, జబర్దస్త్ ఫణి, చిత్రం శ్రీను, సుమన్ సెట్టి, ఫన్ బకెట్ భార్గవి, ఫన్ బకెట్ ఫణి లాంటి ప్రముఖ నటులు ఈ సిరీస్‌లో కీలక పాత్రల్లో కనిపించడం విశేషం.



# ప్రపంచంలో జరిగే బర్నింగ్‌పాయింట్స్ "థాంక్యూ డియర్"

మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ లో కృష్ణ వంశీ వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా చేసిన తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా ఆగస్టు 1వ తేదీన విడుదల అవుతున్న చిత్రం "థాంక్యూ డియర్". ఈ చిత్రంలో హీరోయిన్‌గా హెబ్బా పటేల్, త్రంత మూవీ ఫేమ్ ధనుష్ రఘుముద్రి హీరోగా, రేఖ నిరోషా మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కమర్షియల్ ఎలిమెంట్స్, కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే తో వరల్డ్ బర్నింగ్ ఇష్యూ గురించి వివరించిన ఈ చిత్రం విడుదల కాకముందే హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ లో ప్రత్యేక ప్రదర్శన జరగడమే కాక 15 గోవా



ఇంటర్ నేష నల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో బెస్ట్ డైరెక్టర్ అవార్డ్ తో పాటు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కరెంట్ అఫ్ఫైర్స్ చే రిజిస్టర్ కాబడిన బెంగళూరు ఇండియా ఆర్ట్ అండ్ లిటలేచర్ అసోసియేషన్, వెస్ట్ బెంగాల్ వెల్రెడ్ అసోసియేషన్ నుంచి హెబ్బా పటేల్ ఉత్తమ నటిగా, డెబ్యూ ప్రొడ్యూసర్ గా పప్పు బాలాజీ రెడ్డి, సహాయ నటీనటులుగా నాగ మహేష్ , రేఖ నిరోషా అవార్డ్స్ పొందారు. ఇటీవల విడుదలైన పాటకు, ట్రైలర్ కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో రవి ప్రకాశ్, నాగ మహేష్, వీర శంకర్, ఛత్రపతి శేఖర్, మీనాకుమారి, బేబీ ప్రభావతి, బలగం సుజాత, సంక్రాంతి శ్రీనివాస్ నాయుడు, వీనిషా, వర్ధిని, పప్పు చందు తదితరులు నటించగా పిఎల్కే రెడ్డి డీఓపీగా పని చేశారు. సుభాష్ ఆనంద్ సంగీతం అందించారు. విడుదల తేదీ దగ్గర పడిన సందర్భంగా ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ తోట మాట్లాడుతూ... ఈ సినిమాను ప్రపంచంలో జరిగే ఒక బర్నింగ్ పాయింట్ను తీసుకొని కమర్షియల్ ఎలిమెంట్స్ తో కలిపి ఫ్యామిలీ అంతా చూసే విధంగా చేసాము. నాకు సపోర్ట్ చేసిన నిర్మాత బాలాజీకి నా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే చిత్రంలో నటించిన నటీనటులు అందరికీ ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. సినిమాలో కథ ఎంత ముఖ్యమో స్క్రీన్ ప్లే కూడా అంతే ముఖ్యం. ఈ సినిమా అంతా కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే లో ఉండబోతుంది. ఒక మంచి సందేశం తో అందరూ కనెక్ట్ అయ్యే విధంగా ఈ సినిమాను ఉండబోతుంది. అలాగే చిత్రానికి ఇప్పటికే ఎన్నో అవార్డులు రావడం విశేషం. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. నిర్మాత బాలాజీ మాట్లాడుతూ... ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న మా చిత్రాన్ని ప్రేక్షకులు అందరిని ఆకట్టుకుంటుంది అని అనుకుంటున్నాను. చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక బృందం అంతా సినిమాకు బాగా సపోర్ట్ చేశారు" అన్నారు.



# 'కింగ్‌డమ్'లో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి- విజయ్ దేవరకొండ

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'కింగ్‌డమ్'. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్ ముఖ్య పాత్రలు పోషించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్ళింది. గురువారం 'కింగ్‌డమ్' ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం పాత్రికేయుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "సినిమా అవుట్ పుట్ పట్ల మేము చాలా సంతృప్తిగా ఉన్నాము. బుకింగ్స్ కి వస్తున్న అద్భుతమైన స్పందన చూసి మాకు సంతోషంగా ఉంది. తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న భరోసాతోనే.. మేము సినిమా విడుదల ముందు ఇంత ప్రశాంతంగా ఉండగలుగుతున్నాము. 'జెర్సీ' సినిమా తీసిన గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' ఇది. ఈ చిత్రంలో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా.. కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమ కోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ప్రేక్షకులు 'కింగ్‌డమ్' ప్రపంచంలోకి వెళ్తారు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి అనుభూతిని ఇస్తుంది" అన్నారు.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సార్ మేడమ్' – హీరో విజయ్ సేతుపతి

వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటించిన రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా 'సార్ మేడమ్'. 'A Rugged Love Story" అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఇటివలే తమిళ్ లో విడుదలైన ఈ చిత్రం బిగ్గెస్ట్ హిట్‌ని అందుకుంది. ఆగస్ట్ 1న తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ... ఈ సినిమా తమిళ్‌లో చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. నేనెప్పుడూ హైదరాబాద్ వచ్చిన తెలుగు ప్రజలు ఎంతగానో ప్రేమ అభిమానాన్ని చూపిస్తారు. ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమాకి తెలుగు పాటలు రాంబాబు చాలా చక్కగా రాశారు.




వినసొంపుగా వున్నాయి. అందరూ రిలేట్ చేసుకునే కథ ఇది. ఈ సినిమా కోసం పరాటా చేయడం నేర్చుకున్నాను. రెండు నెలల కోర్స్ కూడా చేశాను (నవ్వుతూ) డైరెక్టర్ సినిమాని చాలా అద్భుతంగా తీశారు. నేను ఏ క్యారెక్టర్ చేసిన ప్రతి సినిమాని ఎంజాయ్ చేస్తూనే చేశాను. ఈ సినిమా కూడా చాలా అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్. డైరెక్టర్ ఈ కథని చాలా అద్భుతంగా రాశారు. చాలా ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేశాము. నిత్యతో వర్క్ చేయడం ఎప్పుడూ హ్యాపీగా ఉంటుంది. మేము సినిమా గురించి, కథ గురించి. పాత్రల గురించి చాలా విషయాలు చర్చించుకుంటాము. ఈ సినిమా అంతా ఒక ఫ్యామిలీ ఎట్మాస్ఫియర్‌లో జరిగింది. అందరూ థియేటర్స్‌లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

# 'కూలీ' నుంచి పవర్‌హౌస్ సాంగ్

సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేరతో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు, సాంగ్స్ సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. 'చికిటు', మోనికా సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ కూలీ నుంచి పవర్‌హౌస్ సాంగ్ రిలీజ్ చేశారు. రాక్ స్టార్ ఆనిరుధ్ ఈ పాటని పవర్ ప్యాక్డ్ సెన్సేషనల్ నెంబర్ కంపోజ్ చేశారు. రాంబాబు గోసాల రాసిన లిరిక్స్ సూపర్ స్టార్ రజనీ ఇమేజ్ కి పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యాయి. అరివు కోరస్ వోకల్స్ మెస్మరైజింగ్ వున్నాయి. పవర్‌హౌస్ సాంగ్‌లో రజనీ పవర్ ఫుల్ ప్రజెన్స్ నెక్స్ట్ లెవల్‌లో వుంది. అందరినీ ఆకట్టుకున్న ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఈ చిత్రంలో సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. ఆనిరుధ్ సంగీతం, గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్.



# బర్త్‌డే వెకేషన్

దశాబ్ద కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది. కృతి సనన్ బర్త్‌డే గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త



సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది. ప్రైవేట్ బోట్‌లో బర్త్‌డే పార్టీ వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా అహ్లాదబరింతంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్‌లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మిమి సినిమాతో జాతీయ చలనచిత్ర అవార్డ్ జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు.

# బాక్సాఫీస్ స్పెషల్ వార్

ఈ ఏడాది ఆగస్ట్ 14 టాలీవుడ్ బాలీవుడ్ బాక్సాఫీస్‌కు పండగే. ఒకవైపు హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కలిసి నటించిన భారీ యాక్షన్ సినిమా 'వార్ 2' మరోవైపు రజనీకాంత్, నాగార్జున, అమిర్ ఖాన్, శృతి హాసన్ వంటి స్టార్ క్యాస్ట్‌తో సరికొత్త యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కూలి'. ఈ రెండు సినిమాల మధ్య పోటీపై ఇప్పటికే ఇండస్ట్రీలో హైప్ క్రియేట్ అయింది. కంటెంట్, స్కేల్, మార్కెట్ అన్ని విషయంలోనూ రెండు సినిమాలూ పక్కా బిగ్ స్క్రీన్ ఫైట్ కి సిద్ధంగా ఉన్నాయి. కానీ, ప్రేక్షకుల్లో ఇప్పుడు మ్యూజిక్ పై చర్చ మొదలైంది. అనిరుధ్ మ్యూజిక్ మ్యాజిక్ కూలికి సంగీతం అందిస్తున్న అనిరుధ్ తనదైన స్టైల్‌తో ఇప్పటికే పాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యేలా చేశాడు. మౌనికా మౌనికా, పవర్ హౌస్ వంటి పాటలు యూత్‌ని పిచ్చెక్కించాయి. ట్రెండ్ మేకర్‌గా పేరు సంపాదించుకున్న అనిరుధ్, మాస్ తో క్లాస్ కాంబినేషన్‌ని మళ్ళీ నిరూపించాడు. పాటలు మాత్రమే కాదు, బీజీఎమ్ లోనూ ఇంటెన్సిటీ పెంచుతూ ప్రేక్షకులను థియేటర్‌లో ఎమోషన్‌కు గురి చేసే స్కోర్ ఇచ్చాడు. అందుకే కూలికి మొదటి పాట నుంచి హైప్ పెరిగిపోతుంది. వార్ 2లో ప్రీతమ్ ఇదే సమయంలో, వార్ 2లో మ్యూజిక్ డైరెక్టర్‌గా ప్రీతమ్ రీ ఎంట్రీ ఇస్తున్నాడు. 'ధూమ్'తో నార్త్ ఇండియా మొత్తం ఊపేసిన ప్రీతమ్, ఈ సినిమా ఫస్ట్ సింగిల్ 'అవాన్ జవాన్'తో మళ్లీ ట్రెండ్ సెట్ చేయాలని చూస్తున్నాడు. నిజానికి, గత కొంతకాలంగా ప్రీతమ్ ఆల్బమ్‌లు అంతగా దుమ్ము లేపలేదు. కొన్ని పాటలు మాత్రమే పాపులర్ అయ్యాయి కానీ, ఓ చార్ట్ బస్టర్ ఆల్బమ్ ఇవ్వడం కొన్నేళ్లుగా జరగలేదు. ఇప్పుడు యశ్ రాజ్ ఫిలిమ్స్ వరల్డ్ క్లీన్ మార్కెట్ కోసం, తెలుగు, హిందీ రెండు సైడ్స్‌ని టార్గెట్ చేస్తూ పాటలు కంపోజ్ చేసినట్టు సమాచారం. ఫ్యాన్స్ అంచనాలు, మ్యూజిక్ ట్రెండ్ డిస్కషన్ ఇప్పుడు ఫ్యాన్స్, మ్యూజిక్ లవర్స్ అందరి మ్యూజికల్ క్లాష్‌పైనే ఉంది. అనిరుధ్ మ్యాజిక్, యువతలో ఎప్పుడూ ఫస్ట్ ప్లేస్‌లోనే ఉంటుంది. కానీ, ప్రీతమ్ దగ్గర 'ధూమ్' బీజీఎమ్, హై రేంజ్ ట్రాక్‌ల అనుభవం ఉంది. ఈసారి మళ్ళీ అలాంటి మ్యూజిక్ ఇవ్వగలడా? స్పీడ్, స్టైల్ విషయంలో ప్రీతమ్ తన మార్క్ చూపించాలి. ఇక జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రత్యేకంగా తెలుగు వెర్షన్‌పై దృష్టిపెట్టారు. వార్ 2 ఆల్బమ్ పూర్తి స్థాయిలో క్లిక్ అయితే, ప్రీతమ్‌కు టాలీవుడ్‌లో మళ్ళీ మంచి క్రేజ్ వస్తుంది. ఈసారి పాటల పోటీ వేరు. ఒకరికి యూత్ రెస్పాన్స్, మరొకరికి మాస్–క్లాస్ కలయిక. అనిరుధ్ వర్క్ అంతర్జాతీయ ప్రమాణాలు తాకితే, ప్రీతమ్ 'వార్' లెవెల్లో స్పై థ్రిల్, మాస్ మ్యూజిక్ మిక్స్ ఇవ్వాలని ట్రై చేస్తున్నాడు.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-